సంపుటి 6, సంచిక 18

మార్చి 16 - 31, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సదస్సు

AI IMPACT SUMMIT
भारत 2026 INDIA

## ప్రపంచ ఏఐలో ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకుంటున్న భారత్

ప్రపంచ ఆలోచనాపరుల సంగమంగా అభివర్ణించదగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026 కృత్రిమ మేధలో భారతదేశ ప్రపంచ నాయకత్వాన్ని సుస్థాపితం చేయడంతో పాటు ప్రపంచ మానవాళి సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్ ఏఐకి స్పష్టమైన మార్గదర్శకాన్ని నిర్దేశించగల వేదికగా నిలిచింది.

ఇ-కాపీ కోసం





# భారత మూలాలతో కర్మభూమికి సేవలు

***దేశం, పౌరులు సాధించిన విజయాలను చాటి చెప్పగల అద్భుతమైన వేదిక "మన్ కీ బాత్". ప్రతీ నెలా "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా భారీ సంఖ్యలో సలహాలు అందుతూ ఉంటాయి. ప్రజలు పంపే సందేశాలు దేశంలోని నలు మూలల్లో దాగి ఉన్న అద్భుత ప్రతిభపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చక్కని అవగాహన కల్పిస్తాయి. వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజానికి సేవలందిస్తున్న పలు స్ఫూర్తిదాయకమైన గాథలు "మన్ కీ బాత్ " ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలందరికీ చేరుతున్నాయి. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన "మన్ కీ బాత్" కార్యక్రమంలో ఏఐ సాధించిన విజయాల నుంచి టి 20 ప్రపంచ కప్ వరకు పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కార్యక్రమం ముఖ్యాంశాలు...***

- **చక్కని మలుపు:** భారత మండపంలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు అనేక దేశాలకు చెందిన నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఇన్నోవేటర్లు, స్టార్టప్ రంగంతో అనుబంధం కలిగి ఉన్న ప్రజలు హాజరయ్యారు. భవిష్యత్తులో ఏఐ శక్తిని ప్రపంచం ఏ విధంగా ఉపయోగించుకుంటుందన్న విషయంలో ఒక చక్కని మలుపుగా ఈ సదస్సు నిలిచింది.
- **అద్భుత సామర్థ్యాలు:** ఏఐ విషయంలో భారత్ సాధించిన అద్భుత సామర్థ్యాలను ఈ సదస్సు డిజిటల్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఇదే సమయంలో దేశంలోనే తయారైన మూడు ఏఐ నమూనాలను భారత్ ఆవిష్కరించింది. వాస్తవానికి ఇది ఇప్పటివరకు జరిగిన ఏఐ సదస్సుల్లోనే అతి పెద్దది. ఈ సదస్సు పట్ల యువత ప్రదర్శించిన ఆసక్తి, ఉత్సాహం చూసి తీరవలసిందే.
- **భారతీయతకు ప్రత్యేక గుర్తింపు:** భారతీయులు ఎక్కడికి వెళ్లినా వారు తమ మాతృభూమి మూలాలతో అనుసంధానమై తాము జీవిస్తున్న, పని చేస్తున్న కర్మభూమి అభివృద్ధికి తమ వంతు సేవలందిస్తారు.
- **అవయవ దానం:** దేశంలో అవయవ దానం పట్ల చైతన్యం క్రమక్రమంగా పెరుగుతోంది. ఇది అవసరంలో ఉన్న వారికి సహాయకారిగా ఉంటోంది. అలాగే దేశంలో వైద్య పరిశోధనలు సైతం బలోపేతం కావడానికి సహాయపడుతోంది. ఈ దిశగా అనేక సంస్థలు, వ్యక్తులు అసాధారణమైన కృషి చేస్తున్నారు.
- **అమృత్ మహోత్సవ్:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమయంలో నేను "పంచ-ప్రాణ్" గురించి ప్రస్తావించాను. బానిస మనస్తత్వం నుంచి బయటపడడం వాటిలో ఒకటి. నేడు భారతదేశం బానిసత్వ చిహ్నాలను ఒక్కొక్కటిగా విడనాడుతూ భారతీయ సంస్కృతికి ఆలవాలం అయిన చిహ్నాలను స్వీకరిస్తోంది. మన రాష్ట్రపతి భవన్ కూడా ఈ దిశగా ముందడుగేసింది. ఫిబ్రవరి 23వ తేదీన రాష్ట్రపతి భవన్ "రాజాజీ ఉత్సవ్" నిర్వహించింది.
- **అప్రమత్తంగా ఉండండి:** మనం నిరంతరం అప్రమత్తంగా ఉందాం. మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దు. కెవైసి లేదా రీ కెవైసి బ్యాంక్ బ్రాంచి, అధికారిక యాప్, అధీకృత మాధ్యమం ద్వారానే చేద్దాం.ఓటిపి, ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దు. నిర్దిష్ట విరామంలో మీ పాస్‌వర్డ్‌లు మార్చుకుంటూ ఉండడం అత్యంత ప్రధానం.
- **సాంప్రదాయం, సాంకేతిక పరిజ్ఞానం:** రైతన్నలు కేవలం ఆహారం సమకూర్చడానికే తమ పాత్ర పరిమితం చేసుకోరు. భూమి పట్ల వారికి అసమానమైన ఆరాధనా భావం ఉంది. మట్టిని బంగారం ఎలా చేయాలో ఎవరైనా రైతుల నుంచి నేర్చుకోవాలి. నేడు మన రైతులు సాంప్రదాయం, సాంకేతిక పరిజ్ఞానం రెండింటినీ కలిపి వినియోగిస్తున్నారు.
- **విశ్వాస ప్రవాహం:** మహాకుంభ్ కావచ్చు లేదా కేరళ కుంభ్ కావచ్చు ఏదైనా కేవలం పవిత్ర స్నానం ఆచరించే పండుగ కాదు. పాత జ్ఞాపకాల మేలుకొలుపు. మన సంస్కృతిని తిరిగి గుర్తు చేసుకునే ప్రక్రియ. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు నదులు విభిన్నం కావచ్చు, నదీ పరీవాహక ప్రాంతాలు భిన్నం కావచ్చు. గాని అది ఒకే విశ్వాస ప్రవాహం- అదే భారతీయత.
- **ప్రఖ్యాత నాయకులు:** మన దేశంలో సమాజ హితానికి పాటు పడిన వారు, తమ పవిత్ర కార్యాల్లో ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేసిన వారు జనం హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాంటి ప్రముఖ నాయకుల్లో అమ్మ జయలలితాజీ ఒకరు.

మన్ కీ బాత్ కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 18 | మార్చి 16-31, 2026



## సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

## సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

## అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

## లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

## సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

## డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్





13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...







**ముఖపత్ర కథనం**

ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భారత్ తన మానవ్ విజన్ ఆధారంగా కొత్త టెక్నాలజీలను మానవాళి ప్రయోజనానికి ఎలా ఉపయోగించుకోవచ్చునో ప్రదర్శించి చూపించింది. ప్రపంచ ఏఐ విప్లవానికి నాయకత్వం వహించగల సామర్థ్యం భారత్‌కు ఉన్నదని ఈ ప్రపంచ సదస్సు చాటి చెప్పింది. |10-27

**సెమీ కండక్టర్**

చిప్ తయారీలో స్వయం-సమృద్ధం కానున్న భారత్



గుజరాత్‌లోని సనంద్‌లో మైక్రాన్ టెక్నాలజీ కంపెనీకి చెందిన సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్, ప్యాకేజింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ | 30-31

నమో భారత్ విస్తరణ, ప్రయాణం సరళం, సౌకర్యవంతం

మీరట్‌లో ఒకే ప్లాట్‌ఫారం నుంచి నడిచే నమో భారత్ రాపిడ్ రైలు, మెట్రో సర్వీసులను ప్రారంభించిన ప్రధాని మోదీ |34-35





**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం : సూర్య సేన్**
చిట్టగాంగ్ తిరుగుబాటు యోధుడు |6

**సామర్థ్యాల బలోపేతానికి నిలకడగా కృషి**
న్యూస్ 18 రైజింగ్ భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం |7

**జాతీయ టీకా దినోత్సవం : ఆరోగ్యవంతమైన భారత్‌కు బలమైన పునాది**
దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభం |8-9

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు : "కేరళ" పేరు "కేరళం"గా మార్పు**
సేవా తీర్థ్‌లో జరిగిన తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్ |28-29

**బలమైన మౌలిక వసతులు : జీవితం మరింత మెరుగు**
తమిళనాడు, పుదుచ్చేరికి రూ.7,100 కోట్ల విలువైన కానుకలు |32-33

**బడ్జెట్ వెబినార్... మరింత భారీ లక్ష్యసాధనకు అడుగు**
బడ్జెట్ వెబినార్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం |36-37

**భారతదేశ శక్తిమంతమైన సాగర విప్లవం**
దేశంలో పోర్టుల అభివృద్ధి, కనెక్టివిటీని బలోపేతం చేసిన సాగరమాల కార్యక్రమం |38-39

**రాష్ట్రపతి భవన్‌లో రాజాజీ ఉత్సవ్**
చక్రవర్తి రాజగోపాలాచారి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి |40-41

**అభివృద్ధి పథంలో రాజస్థాన్**
రాజస్థాన్ అభివృద్ధికి 17000 కోట్లు కేటాయించిన ప్రధాని |42

**పెట్టుబడులు, సామర్థ్యాల సంగమం**
కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ నాలుగు రోజుల భారత పర్యటన |43

**వ్యూహాత్మక విశ్వాసం నుంచి ప్రపంచ నాయకత్వానికి**
భారత్-ఫ్రాన్స్ సహకారంలో నూతనాధ్యాయం |44-45

**వ్యూహాత్మకం నుంచి ఆవిష్కరణకు విస్తరించిన భారత-ఇజ్రాయెల్ బంధం**
ఇజ్రాయెల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన |46-48



**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELTEL/2020/78828

# సంపాదకీయం...

## మానవాళికి ఏఐ: ప్రపంచ సహకారంలో భారత్ కీలక పాత్ర

నమస్కారం.

న్యూ ఢిల్లీలోని భారత మండపంలో ఫిబ్రవరి 16-21 తేదీల మధ్య జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 ప్రపంచ కృత్రిమ మేధ యానంలోభారతదేశాన్ని కేంద్ర స్థానంలో నిలిపింది. "సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" స్ఫూర్తితో జరిగిన ఈ చారిత్రక కార్యక్రమానికి 118 దేశాల ప్రతినిధులు, 20కి పైగా దేశాల అధినేతలు హాజరయ్యారు. ఇది ఏఐ ప్రపంచానికే సంచలనంగా నిలిచింది. 550 ప్రీ-ఈవెంట్ కార్యక్రమాలతో, 5 లక్షల మందికి పైగా ప్రతినిధులు, ప్రపంచ ఏఐకే అగ్రగాములైన 100కి పైగా అగ్ర నాయకులు, 500 మందికి పైగా నిపుణులు, 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఇది ప్రపంచంలోనే అతి పెద్ద ఏఐ సదస్సుగా నిలిచింది. బాధ్యతాయుతమైన, నైతిక విలువలు గల ఏఐపై విద్యార్థుల గోష్ఠి గిన్నిస్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మానవాళి సంక్షేమానికి ఏఐని ఒక ఉపయోగకరమైన సాధనంగా చేయడంపై తన నిబద్ధతను ఈ సదస్సు సందర్భంగా భారత్ పునరుద్ఘాటించింది. అందరి క్షేమానికి ఏఐని అందుబాటులో ఉంచే బాధ్యత "ఇండియా ఏఐ మిషన్" స్వీకరిస్తుందని తెలిపింది.

ఏఐ మౌలిక వసతులపై 25 వేల కోట్ల డాలర్లకు పైగా పెట్టుబడి హామీలు ఈ సందర్భంగా వచ్చాయి. డీప్-టెక్ వెంచర్లపై 2 వేల కోట్ల డాలర్లకు పైగా వ్యయానికి నిర్ణయాలు ప్రకటించారు. భారతదేశ ఏఐ మౌలిక వసతుల రంగంపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి ఇది తార్కాణంగా నిలిచింది.

న్యూఢిల్లీ డిక్లరేషన్‌తో ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 ముగిసింది. 91 దేశాలు, సంస్థలు ఏడు మూల స్తంభాల ఆధారంగా ఉమ్మడి ప్రపంచ సంకల్పాన్ని ఆమోదించాయి. దీనికి తోడు ప్రధానమంత్రి ఏఐకి "మానవతా" కోణాన్ని, అభివృద్ధికి చోదకశక్తిగా టెక్నాలజీ పాత్రను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వికసిత్ భారత్ దిశగా మనం సాగిస్తున్న ప్రయాణంలో ఏఐ ప్రాధాన్యత, ఈ దిశగా భారతదేశ జాతీయ ప్రాధాన్యతలు ఈ సంచికలో కవర్ స్టోరీగా ప్రచురిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో చిట్టగాంగ్ తిరుగుబాటు యోధుడు సూర్యసేన్ గురించి చదవండి. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల విభాగంలో సాగర్ మాల కార్యక్రమం, జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, రాష్ట్రపతి భవన్‌లో చక్రవర్తి రాజగోపాలాచారి విగ్రహావిష్కరణ, ఇజ్రాయెల్ పర్యటన సహా గత 15 రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న వివిధ కార్యక్రమాలు ఈ సంచికలోని ఇతర ప్రధాన ఆకర్షణలు.

కవర్ పేజీ లోపలి భాగంలో "మన్ కీ బాత్", వెనుక కవర్ పేజీపై మార్చి 23న షాహీద్ దివస్ సందర్భంగా ప్రత్యేక కథనం ప్రచురించాం.

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### జాతీయాభివృద్ధిపై తాజా సమాచారం తెలుసుకునేందుకు కీలకం

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ఎంతో సమాచారయుతంగా ఉంటుంది. వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకునేందుకు ఇది చక్కని సాధనం. దేశంలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యకలాపాలు, పథకాల గురించి తెలుసుకునేందుకు నేను క్రమం తప్పకుండా పత్రిక అందుకోవాలనుకుంటున్నాను.

meghalayashikshasamiti02@gmail.com

### అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి తెలుసుకునేందుకు చక్కని వేదిక

కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, దేశంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకునేందుకు ఆధారపడగల చక్కని పత్రిక న్యూ ఇండియా సమాచార్. దేశంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నేను ఈ పత్రిక ద్వారా తెలుసుకోగలుగుతున్నాను. ఇది అద్భుతమైన పత్రిక.

mhqchoutuppal@gmail.com

### విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతోంది

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు న్యూ ఇండియా సమాచార్ పత్రిక చేస్తున్న సేవ అసాధారణం. ఈ అంశంలో ఈ పత్రికతో పోల్చదగినది ఏదీ లేదు. రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఆర్‌పిఎస్‌సి) పరీక్షలకు తయారయ్యే విద్యార్థులు ఇంతవరకు కరెంట్ అఫైర్స్ కోసం అనవసరమైన పుస్తకాలన్నీ చదివే వారు. కాని ఈ మధ్య కాలంలో ప్రశ్న పత్రాల్లో అనేక మార్పులు చేశారు. ఈ వాతావరణంలో "న్యూ ఇండియా సమాచార్" పత్రికలో ప్రచురిస్తున్న వార్తలు కరెంట్ అఫైర్స్ విభాగంలో అత్యంత ఉపయోగకరంగా ఉంటున్నాయి. కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు వీలుగా విభిన్న కథనాలు సంక్షిప్తంగా, అర్థవంతంగా అందించాలని సంపాదకుని కోరుతున్నాను. .

akshubishnoiraj@gmail.com

### పథకాల గురించిన సమాచారానికి ఎంతో ఉపయోగకరం

నా పేరు తథాగత భట్టాచార్య. నేను పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో నివసిస్తున్నాను. న్యూ ఇండియా సమాచార్ పత్రిక నాకెంతో ఇష్టం. అది చక్కని పత్రిక. దేశంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు, పథకాల గురించి తెలుసుకునేందుకు నాకు ఈ పత్రిక ఎంతో ఉపయోగకరంగా ఉంది.

bhattacharyyatathagata6@gmail.com

### పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ఎంతో ఉపయోగకరం

నా పేరు సౌరవ్ శర్మ. న్యూ ఇండియా సమాచార్ ప్రతీ సంచిక కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటాను. ప్రతీ కొత్త సంచిక కూడా మన దేశానికి, ప్రజల రోజువారీ జీవితానికి అవసరం అయిన విస్తారమైన అంశాలపై చక్కని సమాచారం అందిస్తుంది. పోటీ పరీక్షలకు తయారయ్యే వారికి విశ్వసనీయమైన సమాచారం అందించే చక్కని సాధనం ఇది.

**సౌరవ్ శర్మ**
sharmasourav1261@gmail.com

## సంక్షిప్త సమాచారం

## దేశీయంగా తయారైన ఎల్‌సిహెచ్ ప్రచండ్‌లో రాష్ట్రపతి గగనయానం



దేశీయంగా తయారైన తేలికరకం యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 27వ తేదీన గగనయానం చేశారు. గతంలో ఆమె 2023 సంవత్సరంలో సుఖోయి 30 ఎంకెఐ యుద్ధ విమానం; 2025 సంవత్సరంలో రఫేల్ యుద్ధ విమానాల్లో సైతం గగనయానం చేశారు. రాజస్తాన్‌లోని జైసల్మీర్ వైమానిక దళ స్థావరం నుంచి జిపి కెప్టెన్ నయన్ శాంతిలాల్ బహువాతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన హెలికాప్టర్‌లో గగనయానం చేయగా వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్, జిపి కెప్టెన్ ఎ మహేంద్ర రెండో హెలికాప్టర్‌లో నంబర్ 2గా ఆమెను అనుసరించారు. 23 నిముషాల పాటు సాగిన ఈ ప్రయాణంలో వారు గడిసార్ సరస్సు, జైసల్మీర్ కోటను చుట్టి రావడంతో పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్న ఒక టాంక్‌పై కూడా దాడి చేశారు. గగనయానం అనంతరం రాష్ట్రపతి తన అనుభవాన్ని పంచుకుంటూ “దేశీయంగా తయారైన తేలిక రకం యుద్ధ హెలికాప్టర్ ‘ప్రచండ్’లో గగనయానం నాకు అద్భుతమైన అనుభవాన్ని పంచింది. దేశ రక్షణ సామర్థ్యాల పట్ల మరోసారి గర్వపడేలా ఈ ప్రయాణం నాకు అనుభూతిని పంచింది. ఇంత చక్కని గగనయానం విజయవంతంగా నిర్వహించినందుకు భారత వైమానిక దళాన్ని, జైసల్మీర్ వైమానిక దళ స్థావరం సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను” అన్నారు.

## ప్రపంచ గుర్తింపు పొందిన తమిళనాడు రైతన్నలు



వ్యవసాయ ఎగుమతుల్లో భారతదేశం మరో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. జిఐ ట్యాగ్ చేసిన సేలం సగ్గుబియ్యం తొలి కన్‌సైన్‌మెంట్ తమిళనాడు నుంచి కెనడాకు రవాణా అయింది. ఇది రైతులు ప్రత్యేకించి కర్రపెండలం సాగు చేస్తున్న గిరిజన తెగల ఆదాయాన్ని పెంచుతుంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు భారత వ్యవసాయ ఎగుమతులను బలోపేతం చేస్తుంది. తమిళనాడు దేశం మొత్తంలోనే కర్రపెండలం అధికంగా పండిస్తుంది. కర్రపెండలం సాగుపై ఆధారపడిన వేలాది మంది రైతులు, గిరిజన తెగలకు సేలంలోని సగ్గుబియ్యం పరిశ్రమ ప్రధాన జీవనాధారంగా ఉంది. దేశంలో సగ్గుబియ్యం, గంజి పొడి ఉత్పత్తికి ప్రధాన కేంద్రం సేలం. ఈ నగరం వేలాది రైతు కుటుంబాల జీవనోపాధికి ప్రధాన కేంద్రం.

## అంజ్‌దీప్ కొత్త భారత యుద్ధ నౌక

దేశానికి లభించిన మరో కొత్త యుద్ధ నౌక “అంజ్‌దీప్” దేశ సాగరతీర భద్రతను, వ్యూహాత్మక సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠీ సమక్షంలో ఫిబ్రవరి 27వ తేదీన ఈ యుద్ధ నౌక జలప్రవేశం చేసింది. “డాల్ఫిన్ హంటర్”గా పని చేయడం లక్ష్యంగా నిర్మించిన ఈ యుద్ధ నౌక భారత నౌకాదళ జలాంతర్గాముల వ్యతిరేక పోరాట సామర్థ్యాలను, కోస్తా నిఘా సామర్థ్యాలను మరింతగా పెంచుతుంది. కోస్తా ప్రాంతాల్లో శత్రుదేశాల జలాంతర్గాముల కదలికలను గుర్తించి, వెంటాడి, నిర్వీర్యం చేయగల సామర్థ్యం దీనికి ఉంది. అత్యాధునిక యాంటి సబ్‌మెరైన్ ఆయుధాలు, సెన్సర్ ప్యాకేజి, ఓడ శిఖర భాగంలో అమర్చే సోనార్ అభయ్ వంటి పరికరాలతో పాటు తేలిక బరువు గల టార్పెడోలు, యాంటి సబ్‌మెరైన్ రాకెట్లు ఈ నౌకకు అమర్చారు.



## "పీఎం రాహత్"
## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స



రోడ్డు ప్రమాద బాధితులు తొలి గంటలో వైద్య చికిత్సల నిరాకరణకు గురి కాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన చొరవ తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం రాహత్ (రోడ్డు ప్రమాదాల హాస్పిటలైజేషన్, చికిత్స హామీ) పథకం ప్రారంభించేందుకు ఆమోదముద్ర వేశారు. ఈ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులందరూ ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల పాటు రూ.1,50,000 విలువ గల ఉచిత చికిత్సకు అర్హులవుతారు. చికిత్స అందించిన ఆస్పత్రులకు మోటారు వాహనాల ప్రమాద నిధి నుంచి ఆ సొమ్మును రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ పరిహారంగా చెల్లిస్తుంది. రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తొలి గంట లోపు చికిత్స అందించినట్లయితే 50 శాతం మరణాలను నివారించవచ్చునని పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి.

## జాతీయ రహదారుల వెంబడి "తేనెటీగల కారిడార్ల" అభివృద్ధి



దేశంలోని జాతీయ రహదారుల వెంబడి పోలినేటర్లు లేదా "తేనెటీగల కారిడార్లు" అభివృద్ధి చేయనున్నట్లు భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ప్రకటించింది. దేశంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఇదే ప్రథమం. అలంకారప్రియమైన మొక్కలు పెంచడానికి బదులు తేనెటీగలకు ఆలవాలమైన, పర్యావరణ హితమైన పూల మొక్కలు, చెట్లను పెంచడం వల్ల ఏడాది పొడవునా తేనె అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం జాతీయ రహదారుల వెంబడి వేప, కరంజ్, మారేడు, నేరేడు, మహువా, పలాష్, బాటిల్ బ్రష్ వంటి దేశీయ వృక్ష, మొక్కల జాతులను పెంచుతారు. 2026-27 సంవత్సరం నాటికి జాతీయ రహదారుల వెంబడి 40 లక్షల మొక్కలు నాటాలన్నది ఎన్‌హెచ్ఏఐ లక్ష్యం. వాటిలో 60 శాతం ఈ "తేనెటీగల కారిడార్ల"లోనే పెంచుతారు.

# ప్రధానమంత్రి యోగా అవార్డులు-2026కి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి ఫలితంగా ఐక్యరాజ్య సమితి రికార్డు సంఖ్యలో సభ్య దేశాల మద్దతుతో ప్రతీ ఏడాది జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అలాగే యోగాను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రధానమంత్రి యోగా అవార్డులు కూడా అందిస్తున్నారు. ఆ క్రమంలోనే 2026 ప్రధానమంత్రి యోగా అవార్డుల కోసం యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తేవడానికి కృషి చేసిన వ్యక్తులు, సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందుకోసం జాతీయ అవార్డుల పోర్టల్ www.awards.gov.in ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులకు తుది గడువు మార్చి 21, 2026. అవసరం అనిపిస్తే రిజిస్ట్రేషన్ తేదీని మరో 15 రోజులు పొడిగించే ఆస్కారం ఉందని ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రధానమంత్రి యోగా అవార్డుకు ఎంపికైన ప్రతీ ఒక్కరికీ ఒక ట్రోఫీ, సర్టిఫికెట్, రూ.25 లక్షల నగదు బహుమతి లభిస్తాయి. ప్రధానమంత్రి యోగా అవార్డులు 2026లో భాగంగా వ్యక్తులు, సంస్థలు విభాగాలు రెండింటిలోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రెండేసి అవార్డులు అందచేస్తారు.





జననం:మార్చి 22, 1894 | మరణం:జనవరి 12, 1934

# చిట్టగాంగ్ సాయుధ తిరుగుబాటు యోధుడు

***భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన సూర్య సేన్ నాటి బ్రిటిష్ రాజ్యానికి వ్యతిరేకంగా తుది శ్వాస వదిలే వరకు గళం విప్పడమే కాదు..బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పలుమార్లు ఎదురుదెబ్బ కొట్టారు. భరతమాత ముద్దుబిడ్డ, చిట్టగాంగ్ సాయుధ తిరుగుబాటు యోధుడు అయిన సూర్యసేన్‌ను "మాస్టర్ దా" అని వ్యవహరించే వారు. బ్రిటిషర్లపై పోరాటానికి ఆయన విభిన్నమైన వ్యూహం ఎంచుకున్నారు. ఆయనకు మరణ దండన అమలుపరిచే ముందుకు క్రూరులైన బ్రిటిష్ పాలకులు ఆయనను ఎన్నో చిత్రహింసలకు గురి చేశారు. అయినా ఆయనలోని స్ఫూర్తిని వారు చంపలేకపోయారు.***

వలస పాలన కాలంలో అవిభజిత బెంగాల్‌లో భాగం అయిన చిట్టగాంగ్ (ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉంది) ప్రాంతంలోని నోవాపరలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రామ్ నిరంజన్ సేన్‌కు 1894 మార్చి 22వ తేదీన సూర్యసేన్ జన్మించాడు. 1916 సంవత్సరంలో ప్రజ్వరిల్లుతున్న జాతీయతా స్ఫూర్తితో పాటు తన కళాశాల అధ్యాపకులు అందించిన స్ఫూర్తితో అనుశీలన్ సమితిలో సభ్యుడుగా ఆయన చేరాడు. దేశం నుంచి బ్రిటిషర్లను తరిమి కొట్టడమే లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థ అది. సహాయ నిరాకరణోద్యమంలో కూడా ఆయన చురుగ్గా పాల్గొన్నారు. బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నందుకు ఆయన అరెస్టు కూడా అయ్యారు. జైలు నుంచి వెలుపలికి రాగానే సూర్య సేన్ ఇండియన్ రివల్యూషనరీ ఆర్మీ పేరిట ఏర్పాటైన బృందం కార్యకలాపాలకు ఆయన నాయకత్వం వహించారు. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా జరిగే సంస్థాగత పోరాటానికి నాయకత్వం వహించడం, బ్రిటిషర్ల అధికారాలను సవాలు చేయడం ఈ బృందం లక్ష్యం.

తిరుగుబాటు దాడుల కోసం స్థానిక యువతను సమీకరించి, శిక్షణ ఇవ్వడం కూడా సూర్య సేన్ ప్రారంభించాడు. బాంబుల తయారీలో ఆయన నిపుణుడు. తిరుగుబాటుదారుల కోసం పేలుడు పదార్థాలు తయారుచేసే బాధ్యత ఆయన చేపట్టాడు. 1930 ఏప్రిల్ 18వ తేదీన 60 మంది పైగా విద్యార్థులు సూర్య సేన్, గణేష్ ఘోష్, ప్రీతిలత వడేదార్, ఇతరుల నాయకత్వంలో బృందాలుగా ఏర్పడి చిట్టగాంగ్‌లోని వలస పాలకుల పాలనా యంత్రాంగం, అధికార వ్యవస్థలపై పటిష్ఠమైన ప్రణాళికతో దాడి చేశారు. చిట్టగాంగ్‌లోని ప్రభుత్వ కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బ తీయడం; పోలీసులు, అనుబంధ దళాల ఆయుధాగారాలపై దాడులు చేయడం, ఆయుధాలు అపహరించడం ఈ దాడుల ప్రధాన లక్ష్యం. బ్రిటిషర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను అదే బ్రిటిషర్లపై సాయుధ పోరాటం సాగించేందుకు తిరుగుబాటుదారులకు పంపిణీ చేయాలన్నది కూడా వారి ధ్యేయం.

వలస పాలకుల టెలిగ్రాఫిక్, రైల్వే లైన్లను దెబ్బ తీయడం, ఆయుధాగారంపై దాడి చేయడంలో వారు విజయం సాధించినా బ్రిటిషర్ల ఆయుధ సంపదను కనుగొనడంలో మాత్రం విఫలమయ్యారు. అయినప్పటికీ వారు చిట్టగాంగ్‌ను స్వతంత్ర ప్రాంతంగా ప్రకటించి ప్రాంతీయ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. ఉద్యమంలో చేరాలని యువతకు పిలుపు ఇచ్చారు. ఈ పరిణామంతో ఆశ్చర్యపోయి, గడగడలాడిన బ్రిటిష్ పాలకులు కొంత వెనక్కి తగ్గారు. కొంత కాలానికే తిరిగి పుంజుకుని ముందు కన్నా బలోపేతమై తిరుగుబాటు కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణిచివేశారు. సూర్యసేన్, అనేక మంది ఆయన సహచరులు జలాలాబాద్ కొండల్లో దాక్కున్నారు. ఆ ప్రాంతంలోని గ్రామస్థుల నుంచి సేన్‌కు భారీ మద్దతు లభించింది. తమ రహస్య స్థావరాల నుంచే ఆయన వలస పాలకుల ఆస్తులు, అధికారులపై పలు గెరిల్లా దాడులు చేశాడు. 1933 ఫిబ్రవరి 16వ తేదీన పట్టుబడడానికి ముందు సుమారు మూడు సంవత్సరాల పాటు బ్రిటిష్ పాలకులకు చిక్కకుండా వారిని నానా అగచాట్లకు గురి చేశాడు.

బ్రిటిష్ పాలకులు 1934 జనవరి 12వ తేదీన సూర్య సేన్‌ను, ఆయన సహచరుడు తారకేశ్వర్ దస్తీదార్‌ను ఉరి తీశారు. సూర్యసేన్ తన సహచరులకు రాసిన చివరి లేఖలో "మరణం నా ముంగిటికి వచ్చింది. నా మనస్సు అలౌకిక ప్రపంచం వైపు పరుగులు తీస్తోంది. ఇలాంటి ఆహ్లాదకరమైన, గంభీరమైన, దారుణమైన సమయంలో నేను మీ అందరికీ ఏమివ్వగలను...? కేవలం నా కల, నా బంగారు కల స్వతంత్ర భారత్ కల మాత్రమే మీకు వదిలి వెళ్తున్నాను" అని పేర్కొన్నారు.

**1934 సంవత్సరంలో మాస్టర్ సూర్యసేన్‌ను ఉరి తీయడానికి ముందు ఆయన తన కామ్రేడ్లకు రాసిన లేఖలో ఒకే ఒక్క పదం ప్రతిధ్వనించింది. అదే "వందే మాతరం".** - *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*





# సామర్థ్యాలు బలోపేతం చేయడానికి నిలకడగా కృషి

**మన పురాతన గ్రంథాలు *"तत् त्वम असि!"* అని చెబుతున్నాయి. బ్రహ్మ నుంచి మనం ఏది కోరితే అది మనలోనే ఉన్నదని దాని అర్థం. అది ఎప్పుడూ మనదే అవుతుంది. మనకి ఉన్న బలాన్ని మనం గుర్తించాలి. గత 11 సంవత్సరాలుగా భారతదేశం ఆ బలాన్ని గుర్తించడంతో పాటు దాన్ని నిలకడగా పెంచుకుంటోంది. ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన న్యూస్ 18 రైజింగ్ భారత్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా జాతీయ చైతన్యంలోకి నూతన శక్తి ప్రసరించిందని చెప్పారు.**

ఏ దేశంలో అయినా బలాలు ఆకస్మికంగా ఏర్పడవు. కొన్ని తరాలుగా వాటి నిర్మాణం జరుగుతుంది. మేధస్సు, సాంప్రదాయం, కఠిన శ్రమ, అనుభవం ద్వారా అది అభివృద్ధి చెందుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూస్ 18 రైజింగ్ భారత్ సదస్సులో ప్రసంగిస్తూ దాగి ఉన్న జాతి బలం చైతన్యవంతం అయితే ఆ జాతి కొత్త విజయాలు సాధిస్తుందన్నారు. భారతదేశ ప్రభుత్వ డిజిటల్ మౌలిక వసతులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నాయి.

ఒకప్పుడు భారతదేశం సరికొత్త టెక్నాలజీల వినియోగదారుగా మాత్రమే ఉండేది. నేడు భారతదేశం సరికొత్త టెక్నాలజీల సృష్టికర్తగా ఉండడంతో పాటు వాటికి నూతన ప్రమాణాలు కూడా నిర్దేశించగలుగుతోంది. భారతదేశం తన సామర్థ్యాన్ని గుర్తించడమే ఇందుకు కారణం. మనం గర్వంతో ముందడుగు వేస్తున్న కొద్ది ప్రపంచం మనని చూసే ధోరణి కూడా మారుతుంది అని ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ పిఎం మోదీ అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం అయితే భారతదేశంలో ఏ కార్యక్రమం జరిగినా దాని గురించి అంతగా చర్చ జరిగేది కాదు, గుర్తింపు లభించేది కాదు. కాని నేడు భారత్‌లో ఏం చేసినా, ఇక్కడ ఏ కార్యక్రమం చోటు చేసుకున్నా దాన్ని ప్రపంచం యావత్తు విశ్లేషిస్తోంది. ఏఐ సదస్సు దీనికి చక్కని ఉదాహరణ.

### షిప్పింగ్, పోర్టు మౌలిక వసతులు పటిష్ఠం


విదేశీ నౌకల ద్వారా సరకు రవాణా కోసం భారతదేశం ప్రతీ ఏటా రూ.6 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. ఏటా ఎరువుల దిగుమతుల వ్యయం రూ.2.25 లక్షల కోట్లు, పెట్రోలియం దిగుమతుల వ్యయం రూ.11 లక్షల కోట్లు అవుతోంది. అంటే ప్రతీ ఏటా లక్షల కోట్ల రూపాయలు మనం పోగొట్టుకుంటున్నాం. విదేశీ నౌకల కోసం రూ.6 లక్షల కోట్లు ఖర్చు పెట్టడాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం భారతీయ షిప్పింగ్, పోర్టు మౌలిక వసతులను పటిష్ఠం చేస్తోంది. దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచేందుకు కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. నానో–యూరియాను ప్రోత్సహిస్తున్నారు. పెట్రోలియంపై ఆధారనీయతను తగ్గించుకునేందుకు ఇథనాల్ మిశ్రమం, హరిత హైడ్రోజెన్ మిషన్, సోలార్, విద్యుత్ వాహనాల వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

> **మేక్ ఇన్ ఇండియాకు ప్రాధాన్యం ఇస్తూ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు మేం కృషి చేశాం. మన బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్ఠం చేశాం. ద్రవ్యోల్బణం అదుపులోకి తెచ్చాం. భారత్‌ను ప్రపంచ వృద్ధికి చోదకశక్తిగా మార్చాం. భారతదేశంతో వాణిజ్య ఒప్పందాలు ముందుకు వస్తుండడమే భారతదేశ బలం.**
>
> – *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# ఆరోగ్యవంతమైన భారత్‌కు బలమైన పునాది

***మహిళలను సర్వికల్ కేన్సర్ నుంచి రక్షించాలన్న చారిత్రక నిర్ణయంలో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రాజస్తాన్‌లోని అజ్మీర్ నుంచి ప్రారంభించింది. నేటి వరకు ప్రభుత్వం 12 రకాల వ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్ కార్యక్రమాలు అమలుపరిచింది. సార్వత్రిక వ్యాక్సినేషన్ కవరేజ 99 శాతానికి చేరింది. జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం (మార్చి 16) సందర్భంగా వ్యాక్సినేషన్‌తో మహిళలు, బాలల భద్రతకు భరోసా లభించడంతో పాటు ప్రజారోగ్యం ఏ విధంగా పటిష్ఠం అయిందీ పరిశీలిద్దాం...***




కేంద్ర ప్రభుత్వం 2026 ఫిబ్రవరి 28వ తేదీన దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు సాగే హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించింది. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలనా యంత్రాంగాల మద్దతుతో 14 సంవత్సరాలు, ఆ పైబడిన వయసులోని బాలికలందరికీ అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా, సబ్ జిల్లా ఆస్పత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలు, దేశంలోని అన్ని ఆస్పత్రుల్లోనూ ఉచితంగా వ్యాక్సినేషన్ అందిస్తారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన తేదీ నాటికి 90 రోజుల వ్యవధిలో వయసు 15 దాటుతున్న బాలికలు కూడా ఈ వ్యాక్సినేషన్‌కు అర్హులే.

ప్రస్తుతం 1.15 కోట్ల మంది యుక్తవయసు వచ్చిన అర్హులైన బాలికలున్నారని అంచనా. 90 రోజుల పాటు సాగే ఈ వ్యాక్సినేషన్ ప్రచారోద్యమంలో గరిష్ఠ సంఖ్యలో కవరేజి కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ తర్వాత కూడా సాధారణంగా వ్యాక్సినేషన్లు ఇచ్చే రోజుల్లో ఇది అందుబాటులో ఉంటుంది. దేశంలో మహిళలను సాధికారం చేసి...మహిళలు, బాలికల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఒక కీలకమైన చర్య. ఈ

*యూఐపీ కింద ప్రతీ ఏడాది 2.6 కోట్ల మంది నవజాత శిశువులు, 2.9 కోట్ల మంది గర్భిణులు వ్యాక్సినేషన్ అందుకుంటున్నారు. జన్మించిన తొలి ఏడాదిలోనే ప్రతీ ఒక్క శిశువుకు సంపూర్ణ వ్యాక్సినేషన్ అందించాలన్నది లక్ష్యం.*

చారిత్రక ప్రచారోద్యమంతో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాలు అమలుపరుస్తున్న 160 దేశాల సరసన భారత్ కూడా చేరింది. జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమం మహిళలు, బాలికలను రక్షించేది మాత్రమే కాదు, ఆరోగ్యవంతమైన భారత్‌కు బలమైన పునాదిగా నిలుస్తుంది. సార్వత్రిక వ్యాక్సినేషన్ కవరేజి లక్ష్యంగా 2014 సంవత్సరంలో చేపట్టిన మిషన్ ఇంద్రధనుష్ ఈ పునాదిని పటిష్ఠం చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐ వంటి టెక్నాలజీలు 99 శాతం వ్యాక్సినేషన్ లక్ష్యం సాధించడానికి ఎంతో ఉపయోగపడ్డాయి. యు-విన్ పోర్టల్‌లో 2026 ఫిబ్రవరి 8వ తేదీ నాటికి 11.12 కోట్ల మంది బాలికలు, 3.78 కోట్ల మంది గర్భిణులు నమోదు కావడమే




*ప్రపంచంలో సర్వికల్ కేన్సర్ మరణాల్లో 25 శాతం భారతదేశంలోనే చోటు చేసుకుంటున్నాయి. భారతదేశంలో మహిళల్లో వస్తున్న కేన్సర్‌లో సర్వికల్ కేన్సర్ రెండో స్థానంలో ఉంది. ప్రతీ యేటా 80,000 కొత్త కేసులు, 42,000 మరణాలు సర్వికల్ కేన్సర్ ద్వారానే ఏర్పడుతున్నాయి.*

**నారీ శక్తి"ని సాధికారం చేసి..అటు తల్లులు, ఇటు కుమార్తెల ఆరోగ్యం మెరుగుపరిచే దిశగా ఇది కీలకమైన చర్య. తల్లి అనారోగ్యంతో మూలన పడితే కుటుంబం యావత్తు ఛిద్రమైపోతుందని మనందరికీ తెలిసిందే. అదే తల్లి ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఎలాంటి సంక్షోభాన్ని అయినా తట్టుకుని నిలవగలుగుతుంది. ఈ స్ఫూర్తితోనే మహిళలకు సహాయకారిగా ఉండేలా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది.**

*–నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

**వ్యాక్సినేషన్ ప్రచార కార్యక్రమాలు, ఆరోగ్య చైతన్య కార్యక్రమాల అమలు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు గత ఐదు సంవత్సరాల కాలంలో మరింత సమర్థవంతంగా సాగుతున్నాయి.**


- రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి వ్యాక్సినేషన్ టాస్క్‌ఫోర్స్‌లు క్రమం తప్పకుండా చేపట్టే వ్యాక్సినేషన్ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరిగేందుకు సహాయపడుతున్నాయి.
- వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేయడం, సామాజిక సమీకరణ, ఇళ్ల స్థాయిలో సంప్రదింపులు, మీడియా సహకారం తీసుకోవడం వంటి వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నారు.
- సార్వత్రిక ఇమ్యునైజేషన్ కార్యక్రమం కింద తక్కువ కవరేజి నమోదైన ప్రాంతాల్లో వ్యాక్సినేషన్‌కు హాజరు కాని బాలలు, గర్భిణులను గుర్తించి వారికి వ్యాక్సిన్లు వేయించేందుకు మరింత ఉత్తేజితమైన మిషన్ ఇంద్రధనుష్ ప్రారంభించారు.
- పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏటా నేషనల్ ఇమ్యునైజేషన్ దినోత్సవం (ఎన్ఐడి) వంటి ప్రత్యేక వ్యాక్సినేషన్ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు.
- వ్యాక్సినేషన్ కార్యకలాపాల కోసం నిర్దేశిత రోజుల్లో విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ దినాలు (విహెచ్ఎన్‌డి) కూడా నిర్వహిస్తున్నారు.
- బాలలు, గర్భిణుల డిజిటల్ రిజిస్ట్రేషన్‌కు, అన్ని రకాల వ్యాక్సినేషన్ కార్యక్రమాల వివరాల నమోదుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించింది.

టెక్నాలజీ శక్తికి ప్రబల నిదర్శనం. వ్యాక్సిన్ల ద్వారా నిరోధించగల 13 వ్యాధుల కోసం వ్యాక్సినేషన్ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. డిఫ్తీరియా, పెర్టుసిస్, టెటనస్, పోలియో, మీజిల్స్, రుబెల్లా, బాల్యంలో సంక్రమించే క్షయ వ్యాధి (టిబి), రోటావైరస్ డయేరియా, హెపటైటిస్–బి, మెనింజైటిస్, హెమోఫిలస్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ బి ద్వారా సంక్రమించే న్యుమోనియా, న్యూమోకోకల్ సహా 11 వ్యాధుల నివారణ కోసం దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. అలాగే జపనీస్ ఎన్‌సెఫలైటిస్ (జెఇ) వ్యాధి ప్రబలంగా ఉన్న జిల్లాల్లో ఆ వ్యాధికి సంబంధించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాలు కూడా అమలు జరుగుతున్నాయి. ●




# కృత్రిమ మేధ

## పరిజ్ఞాన ప్రపంచ కేంద్రంగా రూపొందుతున్న భారత్



ముఖపత్ర కథనం

*భారత్ ప్రగతి ప్రస్థానంతోనే ప్రపంచ పురోగమనం ముడిపడి ఉంది. ఈ దృక్పథంతో కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో "सर्वजन हिताय, सर्वजन सुखाय." మంత్రాన్ని అనుసరిస్తూ మానవీయ, సార్వజనీన సారథ్య బాధ్యతను భారత్ చాటుకుంటోంది. నవ్య సాంకేతిక పరిజ్ఞానాన్ని 'మానవీయ' దృక్కోణంతో యావత్ మానవాళి సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో ప్రత్యక్షంగా ప్రదర్శించింది. ఏఐ విప్లవానికి సారథ్యం వహించే శక్తి, సామర్థ్యం భారత్‌కు ఉన్నాయని ఈ అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు రుజువు చేసింది...*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తుండగా- కృత్రిమ మేధ ఆధారిత ఉపకరణం ప్రతి మాటనూ బధిరులు, వినికిడి లోపంగల వారి కోసం సంకేత భాషలోకి మార్చి వీడియో రూపంలో ప్రసారం చేసింది.

---

న్యాయవ్యవస్థ కోసం ఒక జనరేటివ్ ఏఐ ఆధారిత చట్టపరమైన పరిశోధన-విశ్లేషణ ఉపకరణాన్ని రూపొందించారు. ఇందులోని 'బాట్' ప్రయోగాత్మక పద్ధతిలో 1950 నుంచి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు సహా వాటిపై సందర్శకులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలిచ్చింది.

---

పట్టణ-గ్రామీణ ప్రణాళికల సంబంధిత ఉపగ్రహ-వైమానిక చిత్రాలను 'ఏఐ విహంగం దృష్టి' అనువర్తనం విశ్లేషిస్తుంది. దేశంలోని 30,000 గ్రామాల్లో నివాసాల కాంక్రీట్ పైకప్పు మీద సౌర ఫలకాల ఏర్పాటుకు అనువైన విస్తీర్ణాన్ని అంచనా వేయడం కోసం దీన్ని వినియోగించారు.

---

సభాసార్... సమావేశాల సారాంశాన్ని మాటల నుంచి పదాల్లోకి మార్చే (వాయిస్-టు-టెక్స్ట్) ఏఐ ఉపకరణం. గ్రామసభలు, పంచాయతీ పాలక మండళ్ల సమావేశాల నుంచి లేదా ఆడియో- వీడియో సమాచారం నుంచి నిర్మాణాత్మక, నిష్పాక్షిక, నిర్దిష్ట సారాంశాన్ని 14 భాషలలో ఇది అందిస్తుంది.

---

తుఫాను లేదా ప్రకృతి వైపరీత్యాల సమయంలో గగనతలం నుంచి తీసిన చిత్రాలను బట్టి నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయగల ఏఐ ఉపకరణం "స్పేషియల్లీ అవేర్ డొమైన్ అడాప్టేషన్ నెట్‌వర్క్"ను ఐఐటీ-బాంబే రూపొందించింది. ఇది పరిమిత సమాచారంతోనే కచ్చితమైన అంచనాలను అందిస్తుంది. తద్వారా విపత్తుల వేళ విశ్వసనీయ ఉపశమన చర్యలను వేగంగా చేపట్టే వెసులుబాటు ఉంటుంది.

ముఖపత్ర కథనం

కృత్రిమ మేధ ప్రయోజనాలు దేశంలో ప్రతి రంగానికీ విస్తరించడాన్ని ఈ ఏఐ ఉపకరణాలు స్పష్టం చేస్తున్నాయి. న్యాయవ్యవస్థ నుంచి భాషా సౌలభ్యం దాకా, విపత్తు నిర్వహణ నుంచి అక్షరాస్యత వరకూ, రైతుల నుంచి వైద్యుల దాకా, విద్యార్థుల నుంచి అంకుర సంస్థల వరకూ... మహిళల నుంచి యువతరం దాకా అన్ని రంగాల్లోనికీ ఈ పరిజ్ఞానం చొచ్చుకెళ్తోంది. ఏఐ రంగంలో అగ్రస్థానం వైపు భారత్ వేగంగా దూసుకెళ్లడాన్ని ఈ పరిణామాలు రుజువు చేస్తున్నాయి. క్లుప్తంగా- భారత్ నేడు ప్రపంచ ఏఐ కూడలిగా, ఆవిష్కరణలు-అంకుర సంస్థలు సహా డిజిటల్ వృద్ధికి నవ్య శక్తిగా రూపొందుతోంది. అతిపెద్ద అంతర్జాతీయ సాంకేతిక విప్లవమైన కృత్రిమ మేధ (ఏఐ)కు భారత్ మార్గనిర్దేశం చేస్తోంది. సాంకేతికతకు మాత్రమేగాక భారత్ ఆర్థిక సామర్థ్యానికి నవ్య చోదకంగానూ ఏఐ మారుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఏఐ వినియోగం పూర్తి భిన్నం. ఇతర దేశాలు స్వీయ సామర్థ్య విస్తరణ కోసం ఈ సాంకేతిక పరిజ్ఞాన విస్తరణకు పెట్టుబడులు పెడుతున్నాయి. అయితే, "సమష్టి కృషితో.. సర్వజన ప్రగతి" (సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్) దార్శనికతతో సమాజంలోని అట్టడుగు ప్రజలు సహా యావత్ మానవాళికీ ప్రయోజనం చేకూర్చేలా ఈ సాంకేతికతను భారత్ అభివృద్ధి చేస్తోంది. ఇది ఏ కొద్దిమందికో పరిమితం కారాదు... యువత, రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరికీ ఇది చేరువ కావాలన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విస్పష్ట దృక్కోణం. ఒక్కమాటలో- భారత ఏఐ అంటే- "అందరికీ ఏఐ, ప్రతి ఒక్కరికీ ఏఐ" అని అర్థం.

భారత్ తన ప్రగతి ప్రస్థానంలో ఇప్పుడు కీలక మలుపును అధిగమిస్తోంది. ఈ పురోగమనానికి ఏఐ కీలక దోహదకారిగా మారుతోంది. భారత్‌లో ఇప్పుడు 60 లక్షల మందికిపైగా సాంకేతిక, ఏఐ పరిజ్ఞాన నిపుణులు పనిచేస్తున్నారు. అలాగే, 1,800కు పైగా 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల'లో 500కు పైగా కేంద్రాలు కేవలం ఏఐ మీదనే దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ ప్రతిభా కూడలి (టాలెంట్ హబ్)గా రూపొందుతోంది. దేశంలోని దాదాపు 2 లక్షల అంకుర సంస్థలలో 89 శాతం తమ ఉత్పత్తుల కోసం కృత్రిమ మేధ (ఏఐ)ను వాడుతూండటమే ఇందుకు నిదర్శనం. 'నాస్‌కామ్' అధ్యయనం ప్రకారం- భారీ పరిశ్రమలలో 87 శాతం ఇప్పటికే 'ఏఐ'ని ఉపయోగిస్తున్నాయి. మన జాతీయ ఏఐ విలువలో ప్రధానంగా "ఆటోమొబైల్, రిటైల్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్".. రంగాల వాటా 60 శాతంగా ఉంది. వాస్తవానికి ఏఐ మౌలిక సదుపాయాల రంగం నేడు అత్యంత పరిణామశీలం. కాబట్టే, ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు




ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

> **మానవాళి చరిత్రలో కృత్రిమ మేధ ఒక పరిణామశీల పరిజ్ఞానం. నేడు మనం చూస్తున్నది.. అంచనా వేస్తున్నది.. దాని ప్రభావాన్ని వెల్లడించే తొలి సంకేతాలను మాత్రమే. ఏఐ పరిజ్ఞానం యంత్రాలకు వివేచన నేర్పుతోంది... ముఖ్యంగా మానవ సామర్థ్యాన్ని అనేక రెట్లు పెంచుతోంది. ఇప్పుడిక తేడా ఏమిటంటే- వేగంతోపాటు దాని స్థాయి కూడా అనూహ్యంగా ఇనుమడిస్తోంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

సుమారు $70 బిలియన్ల మేర పెట్టుబడులు వస్తుండగా, మరో $90 బిలియన్ల పెట్టుబడులకు హామీ లభించింది. ఇదంతా ఆరంభం మాత్రమే... ఇక 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ఏఐ, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఇందులో క్లౌడ్ కంపెనీలకు 2047 దాకా పన్ను మినహాయింపును ప్రతిపాదించింది. ఈ వ్యవధిలో మన




### కృత్రిమ మేధ (ఏఐ) అంటే ఏమిటి?

కృత్రిమ మేధ (ఏఐ) అంటే- మానవ అవగాహన, ఆలోచనతో ముడిపడిన పనులను యంత్రాలు లేదా ఉపకరణాలతో చేయించే అత్యాధునిక పరిజ్ఞానం. ఈ సాంకేతికత ఆధారంగా యంత్రాలు, ఉపకరణాలు మానవుల తరహాలో తమ అనుభవం నుంచి నేర్చుకుంటూ, పరిస్థితులకు తగిన మార్పులతో సమస్యలను పరిష్కరించగలవు. సమాచార నిధి (డేటా)తోపాటు ప్రత్యేక కంప్యూటర్ ప్రోగ్రామ్‌ల సాయంతో ఇది సమాచారాన్ని విశ్లేషిస్తుంది. నమూనాలను గుర్తించి, వాటి ఆధారంగా ప్రతిస్పందనలు లేదా నిర్ణయాలను ప్రతిపాదిస్తుంది. కాలక్రమంలో యంత్ర పరికరం పనితీరును మెరుగుపరచి, మానవుల మాదిరి తార్కిక దృక్కోణంతో నిర్ణయాలు తీసుకోవడం సహా సమాచార సంబంధాల సామర్థ్యాన్ని పెంచుతుంది.

### ఏఐ సమ్మిట్ లక్ష్యం.. ఇతివృత్తం

“सर्वजन हिताय, सर्वजन सुखाय,” అంటే- “అందరికీ సంక్షేమం.. అందరికీ సౌభాగ్యం” అని అర్థం. ఏఐ రంగంలో భారత్‌ను ప్రపంచంలో అగ్రగామిగా చాటడం, మానవాళి ప్రగతిని, సార్వజనీన వృద్ధిని ప్రోత్సహించడం సహా మనదైన భూగోళాన్ని రక్షించగల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే ఈ సదస్సు లక్ష్యం.



> **ఈ శిఖరాగ్ర సదస్సులో భాగంగా నిర్వహించిన ‘సీఈవో’ల రౌండ్ టేబుల్ సమావేశం ఏఐ, సాంకేతికతలు, ఆవిష్కరణ రంగాల్లోని వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తెచ్చింది. బాధ్యతాయుత ఏఐ విస్తరణ, ప్రపంచ సహకార బలోపేతం, వృద్ధి అవకాశాల సద్వినియోగం తదితరాలపై వారు ప్రధానంగా దృష్టి సారించారు. మానవ పురోగమనం, సుస్థిర ప్రగతి కోసం ఏఐ వినియోగంపై ఈ సమష్టి నిబద్ధత ఎనలేని ఉత్సాహాన్నిస్తోంది**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

దేశం వికసిత భారత్‌గా మారుతుంది. ఈ ప్రోత్సాహకాల కింద డేటా సెంటర్ సేవా ప్రదానంపై పెట్టుబడులలో 15 శాతానికి చట్టబద్ధ రక్షణ (సేఫ్ హార్బర్) కల్పిస్తూ, ఆ పరిమితిని ₹300 కోట్ల నుంచి ₹2,000 కోట్లకు పెంచింది. అంటే– దేశంలో కృత్రిమ మేధ రంగం కోసం సంపూర్ణ మౌలిక సదుపాయాల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ దిశగా ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్

ముఖపత్ర కథనం

## న్యూఢిల్లీ ఏఐ డిక్లరేషన్‌కు ప్రపంచ ఆమోదం

**న్యూఢిల్లీలో నిర్వహించిన ఏఐ ఇంపాక్ట్ శిఖరాగ్ర సదస్సు ప్రకటన (డిక్లరేషన్)ను ప్రపంచం ఆమోదించింది. సమానత్వం, సౌలభ్యం, అంతర్జాతీయ సహకారం ప్రాతిపదికగా "అందరికీ ఏఐ" నినాదాన్ని ఈ ప్రకటన ద్వారా భారత్ ప్రపంచం ముందుంచింది. మొత్తం 91 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి ఆమోదముద్ర వేసిన నేపథ్యంలో సహకారాత్మక, విశ్వసనీయ, శక్తియుత, ప్రభావశీల ఏఐ దిశగా ప్రపంచ సంయుక్త కృషిని ఇది ప్రస్ఫుటం చేసింది. కృత్రిమ మేధపై ప్రపంచ సహకారంలో ఓ చారిత్రక మలుపును ఈ ప్రకటన సూచిస్తుంది.**

## ఏఐ కోసం ప్రపంచ సంయుక్త దృక్కోణం

**"सर्वजन हिताय, सर्वजन सुखाय"... అంటే- "అందరికీ సంక్షేమం.. అందరికీ సౌభాగ్యం" స్ఫూర్తితో రూపొందిన ఈ ప్రకటన- కృత్రిమ మేధ (ఏఐ) ప్రయోజనాలను సర్వ మానవాళి సమానంగా పంచుకోవాలని ఉద్బోధిస్తూ కింది అంశాలను స్పష్టం చేస్తుంది:**

- **బహుపాక్షిక భాగస్వాములతో అంతర్జాతీయ సహకారం, సంప్రదింపుల బలోపేతం.**
- **జాతీయ సార్వభౌమత్వానికి గౌరవం.**
- **సౌలభ్య, విశ్వసనీయ చట్రాల ద్వారా కృత్రిమ మేధ పరిజ్ఞాన అభివృద్ధి.**

## బాధ్యతాయుత ఏఐపై ప్రతిన: గిన్నిస్ ప్రపంచ రికార్డు

**కృత్రిమ మేధ అనువర్తన ఆవిష్కరణలతోపాటు బాధ్యతాయుత ఏఐ అనుసరణపై భారత్ నిబద్ధత ప్రకటించింది. తదనుగుణంగా 24 గంటల్లో 2,50946 మంది దీనిపై ప్రతినబూనడం ద్వారా సరికొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డు నమోదైంది. 'నైతిక, పారదర్శక, బాధ్యతాయుత ఏఐ' వినియోగంపై దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పౌరులందరికీ ఎనలేని స్ఫూర్తినిచ్చింది.**

## అంకుర పుస్తకం

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ 'ఏఐ ఇంపాక్ట్ స్టార్టప్ బుక్'(అంకుర పుస్తకం)ను ఆవిష్కరించింది. భారత ఏఐ, డీప్-టెక్ అంకుర వ్యవస్థ ప్రభావం ప్రపంచమంతటా విస్తరించడంపై చేపట్టిన అధ్యయనం ప్రాతిపదికగా ఈ పుస్తకం రూపొందింది.**

## భవిష్యత్ పెట్టుబడులు

ఏఐ మౌలిక సదుపాయాలు, ప్రాథమిక నమూనాలు, హార్డ్‌వేర్, అప్లికేషన్ల రంగాల్లో వందల బిలియన్ డాలర్ల మేర భవిష్యత్ పెట్టుబడులపై కీలక హామీలు ఇలా ఉన్నాయి...

**110**

**బిలియన్ డాలర్ల మేర ఏడేళ్ల వ్యవధిలో పెట్టుబడులకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ హామీ ఇచ్చింది.**

**100**

**బిలియన్ డాలర్ల మేర 2035నాటికి పెట్టుబడులు పెడతామని అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రకటించింది.**

**15**

**బిలియన్ డాలర్ల మేర విశాఖపట్నంలో పెట్టుబడులకు గూగుల్ సంస్థ వాగ్దానం చేసింది.**

- $5 బిలియన్ల మేర రాబోయే ఐదేళ్లలో 'జనరల్ కేటలిస్ట్' పెట్టుబడులు.
- $10 బిలియన్ల మేర 'లైట్‌స్పీడ్ వెంచర్ పార్టనర్స్' పెట్టుబడులు.
- $11 బిలియన్ల మేర మహారాష్ట్రలో 'టాటా గ్రూప్' పెట్టుబడులు



సమ్మిట్' అత్యంత కీలక కార్యక్రమం. ప్రపంచంలోనే అత్యంత భారీ స్థాయిలో ఈ సదస్సును ఫిబ్రవరి 16 నుంచి 20 వరకూ భారత్ విజయవంతంగా నిర్వహించింది. తద్వారా ఈ రంగంలో తన సిసలైన నాయకత్వ పటిమను అంతర్జాతీయ సమాజానికి చాటిచెప్పింది.

**ప్రపంచ ఏఐ రంగంలో భారత్‌కు సరికొత్త గుర్తింపు**

शुश्रूषा श्रवणं चैव ग्रहणं धारणं तथा।
ऊहापोहोऽर्थविज्ञानं तत्त्वज्ञानं च धीगुणाः॥

అంటే- జ్ఞానం, హేతుబద్ధత, నిర్ణయాత్మకత వంటి లక్షణాలు శాస్త్ర-సాంకేతికతలను ప్రతి ఒక్కరికీ ఉపయుక్తమయ్యేలా చేస్తాయని అర్థం. ఏఐ పరిజ్ఞానాన్ని అందరి ప్రయోజనార్థం ఎలా ఉపయోగించవచ్చో ప్రత్యక్షంగా ప్రదర్శించడమే 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' లక్ష్యం. కాబట్టే, ఈ శిఖరాగ్ర సదస్సుకు " सर्वजन हिताय, सर्वजन सुखाय " (అందరికీ సంక్షేమం.. అందరికీ సౌభాగ్యం) నినాదాన్ని ఇతివృత్తంగా నిర్ణయించారు. ఈ సదస్సు సాక్షిగా అంతర్జాతీయ ఏఐ

## భారత్ ఏఐ మార్కెట్ 2032 నాటికి $131 బిలియన్లకు చేరిక

కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రచురించిన ఓ నివేదిక ప్రకారం- ప్రపంచ ఏఐ మార్కెట్ పరిమాణం 2020లో $103.6 బిలియన్ల నుంచి 2024లో $288.8 బిలియన్లకు చేరితే, భారత మార్కెట్ $2.97 బిలియన్ల నుంచి $7.63 బిలియన్లకు పెరిగింది. ఈ గణాంకాల ప్రాతిపదికన భారత ఏఐ మార్కెట్ 2032కల్లా 42.2 శాతం వార్షిక వృద్ధి (సీఏజీఆర్)తో $131.31 బిలియన్లకు పెరుగుతుందని అంచనా.

## ఆరోగ్య సంరక్షణ రంగంలో పెరుగుతున్న ఏఐ వినియోగం

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 రెండు కొత్త డిజిటల్ ఆరోగ్య కార్యక్రమాలకు నాంది పలికింది. ఈ మేరకు 'సాహి' (స్ట్రేటజీ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ ఫర్ ఇండియా), 'బోధ్' (బెంచ్‌మార్కింగ్ ఓపెన్ డేటా ప్లాట్‌ఫామ్ ఫర్ హెల్త్ ఏఐ)లకు శ్రీకారం చుట్టింది. భారత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో సురక్షిత, నైతిక, నిదర్శనాధారిత ఏఐ వినియోగాన్ని ఇవి ప్రోత్సహిస్తాయి.



వైద్య చిత్రాల(ఎక్స్-రేలు లేదా స్కాన్‌లు వంటివి) ఏఐ విశ్లేషణ క్షయవ్యాధి, క్యాన్సర్, ఇతర జబ్బులను కచ్చితత్వంతో గుర్తించగలదు.



- దేశంలోని గ్రామీణ... ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సేవలు ఏఐ వినియోగంతో మెరుగుపడటమే కాకుండా అందరికీ అందుబాటులోకి వస్తాయి.
- ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్ ఉపకరణాలు వ్యాధుల నిర్ధారణలో ఇతోధికంగా తోడ్పడతాయి.
- ఏఐ ఆధారిత దూరవైద్య (టెలిమెడిసిన్) సౌకర్యం గ్రామీణ రోగులను వైద్యులతో అనుసంధానిస్తూ ప్రయాణ, వేచి ఉండాల్సిన సమయాన్ని ఆదా చేస్తుంది.
- వ్యాధుల వ్యాప్తిపై ముందస్తు హెచ్చరికల జారీకి ఏఐ తోడ్పడుతుంది.
- ఔషధ ఆవిష్కరణలు సహా రోగికి తగిన చికిత్స నిర్ణయంలోనూ ఏఐ మద్దతిస్తుంది.

## ఏఐ సమ్మిట్‌కు 118కి పైగా దేశాలు హాజరు

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో 118కిపైగా దేశాల నుంచి 5 లక్షల మందికి మించి ప్రతినిధులు భాగస్వాములయ్యారు. అంతేగాక 20కిపైగా దేశాల ప్రభుత్వాధినేతలు పాల్గొనగా, 100 మందికి పైగా ఏఐ ప్రపంచ అగ్రగాములు, 'సీఈవో'లు, 'సీఎక్స్‌వో'లు సహా 500 మందికి పైగా ప్రసిద్ధ ఏఐ నిపుణులు కూడా హాజరయ్యారు.

## ఇండియా-ఫ్రాన్స్ ఏఐ ఆరోగ్య కేంద్రం


ఏఐ సమ్మిట్‌లో భాగంగా న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ఫ్రాన్స్ అధ్యక్షుడి సమక్షాన 'ఇండో-ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ఏఐ ఇన్ హెల్త్' (ఐఎఫ్-సీఏఐహెచ్)ను ప్రారంభించారు. ఏఐ ఆధారిత వైద్యవిద్య, పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ సంక్లిష్ట ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం ఈ కేంద్రం ఏర్పాటు లక్ష్యం. ఈ సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మాట్లాడుతూ- అధునాతన కంప్యూటింగ్ సామర్థ్యాలు సహా ప్రతిభకు చేయూత ద్వారా సొంత విశ్వసనీయ కృత్రిమ మేధ వ్యవస్థల రూపకల్పనకు భారత్, ఫ్రాన్స్ కట్టుబడి ఉన్నాయని ప్రకటించారు. ఇతర దేశాలు ఆవిష్కరించే, నిర్వహించే సాంకేతికతలపై మాత్రమే మనం ఆధారపడరాదని ఆయన స్పష్టం చేశారు.

రంగంలో భారత్ ప్రభావం నిస్సందేహంగా ఇనుమడిస్తూనే ఉంటుంది. ఈ శిఖరాగ్ర సదస్సుతో ప్రపంచ ఏఐ రంగంలో భారత్‌కు కొత్త గుర్తింపు లభించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి కల్పనలో కృత్రిమ మేధ నేడొక కీలక మలుపు. ఏఐ అంటే ప్రపంచం దృష్టిలో కృత్రిమ మేధ మాత్రమే కానీ, మన దేశం విషయంలో- కృత్రిమ మేధ పరిజ్ఞానం సహా ఆకాంక్షాత్మక భారత్‌కు ప్రతీక. ఈ దార్శనికత సాకారంలో ఏఐ అత్యంత కీలక అవకాశం. ఈ రంగంలోని ప్రపంచ అగ్రగాములలో భారత్ కూడా ఒకటనే వాస్తవాన్ని శిఖరాగ్ర సదస్సు ప్రస్ఫుటం చేసింది. ఇది వర్ధమాన దేశాల స్థాయిలో తొలిసారి భారత్ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డ సిల్వా వంటి అనేక మంది ప్రపంచ నేతలు, 15 నుంచి 20 మంది ప్రభుత్వాధినేతలు, 50 మందికి పైగా అంతర్జాతీయ మంత్రులు, 100కు పైగా దేశాలు ఇందులో పాలు పంచుకోవడం విశేషం. దీన్నిబట్టి, ఈ సదస్సు ప్రాధాన్యం ఎంతటిదో అంచనా వేయవచ్చు. ప్రపంచ ప్రసిద్ధ 'గూగుల్, ఓపెన్‌ఏఐ' సంస్థల 'సీఈవో'లు సుందర్ పిచాయ్, శామ్ ఆల్ట్‌మన్ వంటి ప్రముఖులు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ శిఖరాగ్ర



## మహిళల సారథ్యంలో ఏఐ

ప్రజా సంక్షేమం, సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం మహిళల సారథ్యంలో ఏఐ వినియోగాన్ని ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 స్పష్టం చేసింది. సమ్మిళిత, ఆచరణాత్మక, ప్రభావశీల తొలి ఏఐ పరిష్కారాలకు సారథ్యం వహించిన మహిళల నేతృత్వంలోని 10 అంకుర సంస్థలను ఈ సదస్సులో సత్కరించారు.



## వ్యవసాయంలో ఏఐ వినియోగం

**ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ సూచనలు, భూసార సమాచారం, పంట నమూనాల విశ్లేషణ తదితరాల ద్వారా ఏ పంట సాగు ఉత్తమం.. ఎప్పుడు విత్తాలి.. ఎరువుల మోతాదు.. పంట కోతకు సరైన సమయం ఏమిటి? వంటి అంశాల్లో కృత్రిమ మేధ రైతులకు తోడ్పడుతుంది. చీడపీడలపై సకాలంలో హెచ్చరికల నుంచి నీటిపారుదల, ఎరువుల వాడకంపై సముచిత ప్రణాళిక దాకా అన్నివిధాలా అండదండగా నిలుస్తుంది. వ్యవసాయాన్ని మరింత సమర్థం, నిర్దిష్టం చేయడంతోపాటు రైతుకు నష్ట భయాన్ని తగ్గిస్తుంది.**

- **"భారత్-విస్తార్" పేరిట రూపొందించిన కొత్త డిజిటల్ రైతుమిత్ర ఉపకరణాన్ని ఈ సదస్సులో ఆవిష్కరించారు. ఈ ఏఐ ఆధారిత వేదిక ద్వారా వాతావరణం, నేల సమాచారం, పంటల సాగు, చీడపీడలు, మార్కెట్ ధరలపై రైతులకు సలహాలు లభిస్తాయి. అలాగే, ప్రభుత్వ పథకాలపై ఫోన్ కాల్స్, 'చాట్‌బాట్'లు సహా భవిష్యత్తులో ఒక అనువర్తనం ద్వారా సకల సమాచారం ఒకేచోట లభిస్తుంది. ఇప్పుడు 155261 నంబరుకు కాల్ చేయడం ద్వారా రైతుల సందేహాలకు తక్షణ సమాధానం లభిస్తుంది.**



## జాతీయ ఏఐ మౌలిక సదుపాయాల బలోపేతం అవశ్యం

దేశంలో ప్రస్తుతం అందుబాటులోగల 38,000 'గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు' (జీపీయూ) ఉన్నాయి. జాతీయ ఏఐ మౌలిక సదుపాయాల బలోపేతం లక్ష్యంగా వీటికి 20 వేల 'జీపీయూ'లను అదనంగా జోడించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్ ప్రకటించారు. 'జీపీయూ' అంటే- ఒక శక్తిమంతమైన కంప్యూటర్ చిప్... యంత్ర పరికరాలు సమాచారాన్ని త్వరగా అర్థం చేసుకుంటూ, చిత్రాలను పరిశీలించి, ఏఐ ప్రోగ్రామ్‌లను అమలు చేస్తాయి. ఈ కార్యాచరణలో సంప్రదాయ ప్రాసెసర్లతో పోలిస్తే అత్యంత సంక్లిష్ట కార్యకలాపాలను వేగంగా, మరింత సమర్థంగా నిర్వహించడంలో ఇవి తోడ్పడతాయి.

సదస్సు నిర్వహణ భారత్‌కు ఒక చారిత్రక అవకాశంగా కలిసి రావడంతో ఏఐ రంగం పురోగమనానికి, రూపాంతరీకరణకు నవ్యోత్తేజం లభించింది. దీనివల్ల విద్యా రంగంలోగల అంకుర సంస్థలు, ప్రభుత్వాల మధ్య బలమైన భాగస్వామ్యాలు ఏర్పడతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం మెరుగవుతుంది. ప్రభుత్వ సేవల ప్రదానంలో రూపాంతరీకరణ దిశగా ఏఐ వినియోగం పెరుగుతుంది. కృత్రిమ మేధ బాధ్యతాయుత, నైతిక వినియోగం లక్ష్యంగా విధాన చట్రం రూపొందుతుంది.

## 'ఏఐ'కి స్ఫూర్తిగా భారత్ రూపొందించిన 'మానవ్'

కొత్త సాంకేతికతల ప్రజాస్వామ్యీకరణ, మానవ సంక్షేమం కోసం వాటి వినియోగం, సుపరిపాలన-భద్రతల దిశగా జవాబుదారీతనం వగైరాలకు ఫిబ్రవరిలో నిర్వహించిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి మోదీ ప్రపంచానికి 'మానవ్' (MANAV) పేరిట ఒక ప్రణాళికను పరిచయం చేశారు. కృత్రిమ మేధ ఉపాధికి ఒక శత్రువులా కాకుండా మిత్రుడుగా


## ...అవకాశాల సద్వినియోగం దిశగా

### పాఠశాలల్లో ప్రాథమిక ఏఐ అవగాహన

- డిజిటల్, ఏఐ అవగాహనలను జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ) కీలక సామర్థ్యాలుగా పరిగణిస్తోంది.
- ఈ మేరకు ఏఐ, కంప్యూటేషనల్ థింకింగ్ పాఠ్యాంశం 3వ తరగతిలో ప్రారంభమవుతుంది.
- 'ఏఐ'తో పురోగమనం దిశగా 8-12 తరగతుల విద్యార్థులకు 8 నేపథ్య రంగాలలో ఆచరణాత్మక ఏఐ పరిష్కారాల రూపకల్పనకు 'యంగ్ ఏఐ' తోడ్పడుతుంది.
- 'యంగ్ ఏఐ ఫర్ ఆల్' అనేది 11 భాషలలో ఉచిత జాతీయ ఏఐ అవగాహన పాఠ్యాంశం. ఇది కోటి మంది పౌరులకు ప్రాథమిక ఏఐ జ్ఞానకల్పనపై లక్ష్యనిర్దేశం చేసుకుంది.

### విద్యా రంగంలో ఏఐ వినియోగం

వ్యక్తిగతీకృత, సార్వజనీన, సౌలభ్య విద్యాభ్యాసానికి ఏఐ బాటలు వేస్తోంది. ఈ మేరకు ప్రతి విద్యార్థి అవసరాలకు, అభ్యసన వేగానికి తగినట్లు ఏఐ ఆధారిత వేదికలు పాఠ్యాంశాలను రూపొందిస్తున్నాయి. అంటే- నెమ్మదిగా లేదా వేగంగా నేర్చుకునేవారికి కూడా ఇవి తోడ్పడతాయి. భాషల అనువాదాన్ని కూడా సులభతరం చేసిన ఏఐ, ప్రాంతీయ భాషా అభ్యసన అంశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచింది. ఏఐ ఆధారిత శిక్షణ వ్యవస్థలు తక్షణ అభిప్రాయ సేకరణకు తోడ్పడటమే కాకుండా 24 గంటల అభ్యసనానికీ మద్దతిస్తాయి. ఇందులో భాగంగా 'దీక్ష' వంటి ప్రస్తుత వేదికలు విభిన్న విద్యార్థి సమూహాలకు ఉపయుక్త, సరళ విద్యాభ్యాస అంశాలను అందించేందుకు ఏఐ పరిజ్ఞానాన్ని వాడుకుంటున్నాయి. విద్యారంగంలో ఏఐ వినియోగం లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికే ఐఐటీ-మద్రాస్ ప్రాంగణంలో ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.



## వృత్తిపరమైన.. పరిశ్రమ సంధానిత శిక్షణ

- ఏఐ సంసిద్ధత దిశగా కౌశల్ భారత్ మిషన్, 'సోర్' (ఎస్ఓఏఆర్) కార్యక్రమాల ద్వారా 2025 డిసెంబరు నాటికి ప్రైవేట్ భాగస్వామ్యం కింద 1.34 లక్షల మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.
- భారత్‌ను అత్యాధునిక డిజిటల్ ప్రతిభగల దేశంగా మార్చే లక్ష్యంతో 'ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించారు. ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, క్లౌడ్ కంప్యూటింగ్ సహా ఇతరత్రా ఆధునిక సాంకేతికతలలో నైపుణ్యాభివృద్ధి, నైపుణ్య పునశ్చరణ, నైపుణ్య ఉన్నతీకరణ సంబంధిత కోర్సుల ద్వారా ఇందులో శిక్షణ పొందవచ్చు.
- ఆకాంక్షలు-అర్హతలకు అనుగుణంగా నైపుణ్య ధ్రువీకరణ పత్రాలను http://futureskillsprime.in/ ద్వారా పొందవచ్చు. దీనికింద నేటిదాకా 26.2 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 16.6 లక్షల మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు.
- ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక స్థాయి దాకా ఏఐ, మెషీన్ లెర్నింగ్ కోర్సులలో స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ శిక్షణనిస్తుంది. తద్వారా ప్రతి ఆశావహ వృత్తి నిపుణుడు ఏఐ-ఆధారిత వృత్తిని కొనసాగించవచ్చు.




మారాలన్నది 'మానవ్' ధ్యేయం. అలాగే, గ్రామీణ-పేద వర్గాలకు చేరువ కావడం.. విద్య, ప్రజారోగ్య రంగాలను మెరుగుపరచడం, చిన్న వ్యాపారాలకు సాధికారతనివ్వడం కూడా దీని లక్ష్యాలు. భారత ఏఐ నమూనా పాశ్చాత్య దేశాలకు భిన్నం.. ఎలాగంటే- మనం దీన్ని వాణిజ్య ప్రయోజనకారిగా మాత్రమేగాక సామాజిక మార్పును సాధించే ఒక ఉపకరణంగా పరిగణిస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'భారత్ ఏఐ' కోసం 'మానవ్' దృక్కోణాన్ని ప్రతిపాదించారు. దీనిపై ఆయన కింది విధంగా అర్థ వివరణనిచ్చారు:

**ఎం- మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్ (సంప్రదాయ-నైతిక వ్యవస్థ):** కృత్రిమ మేధ వ్యవస్థ నైతిక మార్గదర్శకాధారితమై ఉండాలి.

**ఎ- అకౌంటబుల్ గవర్నెన్స్ (జవాబుదారీ పాలన):** పారదర్శక నిబంధనలు.. పటిష్ఠ పర్యవేక్షణ.

**ఎన్- నేషనల్ సావెరానిటీ (జాతీయ సార్వభౌమత్వం):** సమాచార నిధి వాస్తవ యజమానికే సొంతం.

**ఎ- యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్ (సౌలభ్యం.. సార్వజనీనం):** ఏఐ బహుళ శ్రేణీయంగా ఉండాలి తప్ప గుత్తాధిపత్యం కింద కాదు.

## అత్యాధునిక ఏఐ ప్రతిభ-పరిశోధనావరణ వ్యవస్థ

- ఇండియా ఏఐ మిషన్ కింద 'ఇండియాఏఐ ఫ్యూచర్ స్కిల్స్' కార్యక్రమంలో భాగంగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్డీ విద్యార్థుల కోసం ఫెలోషిప్, ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా ఏఐ వ్యవస్థను రూపొందిస్తున్నారు.
- ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా 2025 డిసెంబరు నాటికి 500 మంది పీహెచ్డీ స్కాలర్లు, 5,000 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 8,000 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఇండియాఏఐ ఫ్యూచర్ స్కిల్స్ మద్దతిచ్చింది.
- దేశంలోని 2, 3 అంచెల నగరాల్లోగల విద్యార్థులకు ఏఐ, డేటా, డేటా యానొటేషన్, డేటా క్యురేషన్, డేటా క్లీనింగ్, డేటా సైన్స్ సంబంధిత రంగాల్లో కోర్సులను అందుబాటులో ఉంచుతూ 27 ఇండియా ఏఐ డేటా, ఏఐ ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు.
- దేశంలోని 'ఐటీఐ'లు, పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్లలో 543 అదనపు ఇండియా 2ఏఐ డేటా, ఏఐ ప్రయోగశాలల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మెట్రో నగరాలకు వెలుపల ఏఐ సామర్థ్య సమాన పంపిణీకి ఇది భరోసానిస్తుంది.




## ఆర్థిక... వాణిజ్య రంగాల్లో ఏఐ

*బ్యాంకింగ్ చాట్బాట్స్ నగదు నిల్వల తనిఖీ, నిధుల బదిలీ వంటి సాధారణ సేవల ప్రదానానికి ఇవి 24 గంటలూ తోడ్పడుతూ సమయం వృథాను నివారిస్తాయి.*




- ఆర్థిక భద్రత, సార్వజనీనత, సేవా సామర్థ్యాలను ఏఐ బలోపేతం చేస్తుంది.
- ఏఐ ఆధారిత వ్యవస్థలు మోసాలను తక్షణం గుర్తించి, డిజిటల్ లావాదేవీలకు భద్రతనిస్తాయి.
- బ్యాంకులు లేని, స్వల్ప బ్యాంకింగ్ సేవలందే ప్రాంతాల ప్రజలకు ఏఐ ఆధారిత రుణార్హత (క్రెడిట్ స్కోర్) ద్వారా రుణ లభ్యత ఇనుమడిస్తుంది.
- ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరణ ద్వారా సానుకూల ఆర్థిక ఉత్పత్తులు, సలహాలు లభిస్తాయి.

## పాలన.. ప్రభుత్వ సేవలలో ఏఐ

- ప్రభుత్వ సేవల సామర్థ్యం, సౌలభ్యం, పారదర్శకతలను ఏఐ ఇనుమడింపజేస్తుంది.
- ఏఐ తోడ్పాటుతో స్థానిక భాషల్లోకి కోర్టు తీర్పుల అనువాదం ద్వారా న్యాయ లభ్యత మెరుగవుతుంది.
- పథకాలు-దరఖాస్తుల సంబంధిత పరిశీలన సమయాన్ని ఏఐ తగ్గిస్తుంది. న్యాయ వ్యవస్థలో ఏఐ ద్వారా కేసుల నిర్వహణ, చట్టపరమైన సౌలభ్యం కూడా మెరుగవుతాయి.

*వాహన రాకపోకలు, వ్యర్థాల నిర్వహణ, శాంతిభద్రతల వ్యవస్థ తదితరాలనూ ఏఐ మెరుగుపరుస్తుంది.*



**వి- వాలిడ్ అండ్ లెజిటిమేట్ (ప్రామాణికం.. చట్టబద్ధం): కృత్రిమ మేధ ప్రామాణికం, చట్టబద్ధంగా మాత్రమేగాక ధ్రువీకరణార్హమైనదిగానూ ఉండాలి.**

ప్రస్తుత 21వ శతాబ్దపు ఏఐ చోదిత ప్రపంచంలో భారత్ అనుసరిస్తున్న మానవీయ కోణం మానవాళి శ్రేయస్సుకు కీలక సంధానకర్త కాగలదని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారు. దశాబ్దాల కిందట ఇంటర్నెట్ తొలిసారి అందుబాటులోకి వచ్చినపుడు అదెన్ని ఉద్యోగాలను సృష్టించగలదో ఎవరూ ఊహించలేదని ఆయన గుర్తుచేశారు. ఇంటర్నెట్ తరహాలోనే ఏఐ ద్వారా భవిష్యత్తులో ఎన్ని ఉద్యోగాల సృష్టికి అవకాశం ఉంటుందో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. ఎందుకంటే- ఏఐ వినియోగమే దాని భవిష్యత్తు దిశను నిర్దేశిస్తుంది. ఏఐ పరిజ్ఞానంతో భవిష్యత్ పనితీరు ఎలా ఉంటుందో తెలియనప్పటికీ, సమష్టి నిర్ణయాలు-చర్యలపై అది ఆధారపడి ఉంటుందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. సరైన సమయంలో, సముచిత సంకల్పంతో ఈ వేదిక ద్వారా సహేతుక నిర్ణయాలు తీసుకోగలిగితేనే ఏఐ వాస్తవ ప్రభావం కనిపిస్తుందనే సందేశాన్ని భారత్ ఈ సదస్సు ద్వారా స్పష్టం చేసింది.

## తుఫానులపై పర్యవేక్షణ

- తుఫానులు, గాలివానల పర్యవేక్షణ కోసం భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఉపగ్రహ ఆధారిత కృత్రిమ మేధ ఉపకరణాలను ఉపయోగిస్తోంది. ఇందులో భాగమైన అత్యాధునిక 'డ్వోరాక్' సాంకేతిక పరిజ్ఞానం తుఫానుల ప్రభావ నిర్ధారణలో తోడ్పడుతుంది. దీంతోపాటు "యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్టింగ్" ద్వారా ఏఐ ఆధారిత సూచనలను కూడా 'ఐఎండీ' వినియోగిస్తూంటుంది.

*భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ 22 'పెటాఫ్లాప్'ల భారీ సామర్థ్యంగల అధిక శక్తి కంప్యూటింగ్ వ్యవస్థలను (సూపర్ కంప్యూటర్లు) ఏర్పాటు చేసింది. వీటిలో దాదాపు 10 శాతాన్ని ఏఐ సంబంధిత కార్యకలాపాలకు మాత్రమే వినియోగిస్తారు.*




- ఈ వ్యవస్థలతోపాటు వాతావరణ అంచనాలో ఏఐ, మెషిన్లెర్నింగ్ పరిశోధనల కోసం ప్రత్యేక గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటయ్యాయి.
- వాతావరణ అంచనాలో మరింత కచ్చితమైన నమూనాల రూపకల్పనకు ఈ శక్తిమంతమైన వ్యవస్థలు తోడ్పడతాయి.





## కొండచరియల పతనం.. వరదలు.. హిమానీనద పర్యవేక్షణ

- దేశీయంగా రూపొందించిన ఏఐ ఆధారిత కొండచరియల పతన హెచ్చరికల వ్యవస్థ ఇప్పుడు అలాంటి ముప్పును 90 శాతం కచ్చితత్వంతో పసిగట్టి, 3 గంటలు ముందుగానే అప్రమత్తం చేస్తుంది. దీన్ని హిమాచల్ ప్రదేశ్లోని 60కి పైగా ప్రదేశాలలో వినియోగిస్తున్నారు.
- ఇస్రో (2021-24) ఆర్థిక తోడ్పాటుతో పనిచేసే 'ఇండియన్ ల్యాండ్ డేటా అస్సిమిలేషన్ సిస్టమ్' (ఇల్డాస్) రిమోట్ సెన్సింగ్, ప్రత్యేక కంప్యూటర్ మోడళ్ల వినియోగం ద్వారా ప్రాదేశిక పరిస్థితులను, వరద ముంపు ప్రాంతాలను కచ్చితంగా అంచనా వేస్తుంది.
- బ్రహ్మపుత్ర నది పరీవాహక ప్రాంతంలో వరద ముప్పుపై 'బ్రహ్మసతార్క్' వ్యవస్థ సూచనలు జారీ చేస్తుంది. అలాగే గంగ, బ్రహ్మపుత్ర, మేఘన నదుల పరీవాహకాల్లో వాతావరణ మార్పు ప్రభావాలను, జలరంగ నిర్వహణ సంసిద్ధతను 'జీబీఎం క్లింపాక్ట్' (GBM CLIMPACT) ఉపకరణం అంచనా వేస్తుంది.
- ఈ విధంగా ఏఐ ఆధారిత వ్యవస్థలన్నీ సకాలంలో ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, సహాయ-పునరావాస ప్రణాళికల రూపకల్పన సౌలభ్యం కల్పిస్తాయి.
- విద్యుత్తు, నీటి సరఫరా, భవనాలు తదితర మౌలిక సదుపాయాలకు వాటిల్లే నష్టం తగ్గింపులోనూ ఏఐ తోడ్పడుతుంది. దీని సాయంతో వాతావరణ మార్పు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రక్షణ కల్పించవచ్చు.

### 'అందరికీ ఏఐ'తో వికసిత భారత్ సాకారం

కృత్రిమ మేధ సామర్థ్య సంపూర్ణ సద్వినియోగం దిశగా 'అందరికీ ఏఐ' స్ఫూర్తితో ప్రభుత్వ స్థాయిలో వివిధ కార్యక్రమాలను భారత్ రూపొందించింది. 'అందరికీ ఏఐ' ప్రయోజనాలు దక్కాలి తప్ప, అది భారీ కంపెనీలకు మాత్రమే పరిమితం కారాదన్న ప్రధానమంత్రి మోదీ దృక్కోణాన్ని ఇది స్పష్టం చేస్తోంది. తదనుగుణంగా భారత్లో సార్వజనీన ప్రగతికి ఏఐ ప్రజాస్వామ్యీకరణ కొత్త పునాదులు వేస్తోంది. వికసిత భారత్ దిశగా మన ప్రస్థానంలో 'అందరికీ ఏఐ' ఓ మూలస్తంభం. భారత్ ఇప్పుడు కృత్రిమ మేధను ప్రజాస్వామ్యీకరిస్తోంది... అంటే– అందుబాటు ధరతో కంప్యూటింగ్ సామర్థ్యం, సార్వత్రిక సమాచార నిధి సౌలభ్యాన్ని అందరికీ చేరుస్తోంది. ప్రజాస్వామ్యీకరణను మరింత లోతుగా చెప్పాలంటే– అది ఏఐ సామర్థ్యాలు, ఉపకరణాలు, ప్రయోజనాల సమాన భాగస్వామ్యానికి ప్రతీక. ఇది కొందరు సాంకేతిక నిపుణులకు లేదా కంపెనీలకు పరిమితం కారాదన్నది దీని ధ్యేయం. ఇలాంటి విశిష్ట పరిజ్ఞాన ప్రయోజనాలు ప్రతి అంకుర సంస్థకు, ప్రతి పరిశోధకుడికి, ప్రతి విద్యార్థికి, ప్రతి రాష్ట్రానికీ చేరేలా చూడాలి. ఈ దృక్కోణంతోనే ఇండియా ఏఐ మిషన్ ద్వారా దేశం

ముఖపత్ర కథనం



## శీతోష్ణస్థితి.. వాతావరణ అంచనాల కోసం కొత్త ఏఐ ఉపకరణాలు

- రైతులతోపాటు ప్రజలందరికీ శీతోష్ణస్థితి, వాతావరణంపై సలహాలు, సూచనలిచ్చేందుకు 'మౌసమ్ జీపీటీ' పేరిట ఒక ఏఐ 'చాట్బాట్' సిద్ధమవుతోంది.
- ఏఐ ద్వారా వర్షపాతంపై ముందస్తు అంచనాలు, సూచనల కోసం పరిశోధన కొనసాగుతోంది.
- మంటలు, పొగమంచు, ఉరుములు-మెరుపులతో కూడిన తుఫానులపై అంచనాల నిమిత్తం ప్రస్తుతం ఏఐ వినియోగంలో ఉంది.
- వాతావరణం, వర్షపాతంపై అంచనాల్లో కచ్చితత్వం మెరుగు దిశగా 'డీప్ లెర్నింగ్' పద్ధతులు తోడ్పడతాయి.

### 'ఏఐ'తో భారత్ రూపాంతరీకరణ

ఇండియా ఏఐ మిషన్ కోసం ఐదేళ్లకుగాను ₹10,300 కోట్లకు పైగా నిధులు కేటాయింపు.... అలాగే 38,000 గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ) ద్వారా సమగ్ర ఆవిష్కరణలకు తోడ్పాటు.

**60** లక్షల మంది సాంకేతిక, ఏఐ వ్యవస్థలలో నేడు కృషి చేస్తున్నారు.

ఈ ఏడాది భారత సాంకేతిక రంగ రాబడి $280 బిలియన్ల స్థాయిని దాటగలదని అంచనా.

**$1.7** ట్రిలియన్ డాలర్ల మేర 2035కల్లా భారత ఆర్థిక వ్యవస్థ విలువ ఇనుమడిస్తుందని అంచనా.



## దైనందిన జీవనం.. కార్యకలాపాల్లో ఏఐ

- ఆరోగ్య సంరక్షణ-వ్యవసాయం నుంచి విద్య, పరిపాలన, వాతావరణ అంచనాల దాకా దైనందిన జీవనంలోని ప్రతి అంశాన్నీ ప్రభావితం చేయగల సరికొత్త ఏఐ ఆవిష్కరణకు కృషి కొనసాగుతోంది.
- వ్యాధుల సత్వర నిర్ధారణలో ఇది వైద్యులకు తోడ్పడుతుంది. సమాచార ఆధారిత నిర్ణయంలో రైతుకు మద్దతిస్తుంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచుతుంది. పరిపాలనను మరింత సమర్థంగా, పారదర్శకంగా రూపొందిస్తుంది.
- ఈ రూపాంతరీకరణలో 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్' (ఎల్ఎల్ఎం) కీలక పాత్ర పోషిస్తోంది. మానవుల తరహాలో వచనాన్ని అర్థం చేసుకుని, రూపమివ్వగలిగేలా విస్తృత సమాచార నిధి నుంచి ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ నేర్చుకుంటుంది.
- ఇండియా ఏఐ విధానం సాంకేతికతకు మాత్రమే పరిమితం కాదు... సార్వజనీనత, సాధికారతపైనా ఇది దృష్టి సారిస్తుంది. జాతీయ కార్యక్రమాలు, ప్రపంచ సహకారంతో వాస్తవిక ప్రపంచ సమస్యల పరిష్కారం సహా ప్రభుత్వ సేవా ప్రదానం మెరుగుదలకు, ప్రతి పౌరుడికీ అవకాశాలను మరింత చేరువ చేయడానికి కూడా ఏఐ ఉపయోగపడుతుంది.

నలుమూలలకూ ఏఐపై పరిశోధన, నైపుణ్యం, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను భారత్ విస్తరిస్తోంది. ఈ మేరకు డేటా సెంటర్ల నుంచి సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాల దాకా బలమైన ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఈ విస్తరణ ప్రభావం నేడు క్షేత్రస్థాయిలో ప్రస్ఫుటమవుతోంది. ఏఐ ద్వారా ఇప్పుడు రైతులకు వాతావరణంపై కచ్చితమైన సమాచారం లభిస్తోంది. విద్యార్థులకు వ్యక్తిగతీకృత అభ్యసన సౌలభ్యం కలిగింది. నిర్దిష్ట రోగనిర్ధారణ ద్వారా చికిత్సపై నిర్ణయంలో వైద్యులకు తోడ్పడుతోంది. అలాగే,అంకుర సంస్థల్లో ప్రపంచ పోటీతత్వాన్ని పెంచుతోంది. 'అందరికీ ఏఐ' అన్నది భారత్ సంకల్పం... భారత్ ద్వారా ఏఐ- ప్రపంచం కోసం ఏఐ.. ఇది కృత్రిమ మేధ మౌలిక సదుపాయాల వాస్తవ ప్రజాస్వామ్యీకరణ. ఇది నవ భారత్కు కొత్త గుర్తింపు. మానవాళి సంక్షేమం దిశగా సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో ప్రగతికి ప్రాధాన్యం ఉంటుంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ఏఐ విప్లవం ఎంతో ప్రత్యేకం... ఎందుకంటే- ఆర్థిక ప్రయోజనం కోసమే కాకుండా సామాజిక రూపాంతరీకరణలో శక్తిమంతమైన ఉపకరణంగానూ ఏఐ ఇక్కడ వినియోగంలో ఉంది.

కృత్రిమ మేధ - సాధికార భారత్

# ఏఐ ముప్పులను నివారించే చట్టాలు

*స్వయంచలిత నిర్ణయాల్లో ఏఐ విస్తృత వినియోగం నేపథ్యంలో కొంత గందరగోళం, పాక్షిక దృష్టి, తప్పుదోవ పట్టించే సమాచారం, 'డీప్‌ఫేక్' వంటి ప్రమాదాలు ముంచుకొస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారంతో సరిపెట్టకుండా సమర్థ, సురక్షిత వ్యవస్థకు భరోసానిచ్చే చట్టాల రూపకల్పన అవసరమని భారత్ విశ్వసిస్తోంది. అంతేగాక నవ్య, అత్యాధునిక సాంకేతికతలతో ఏఐ పరిపాలనకు సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను కూడా గుర్తించింది...*

### సమాచార సాంకేతిక చట్టం-2000

- డీప్‌ఫేక్ సాంకేతికత ద్వారా తప్పుడు సమాచారం, మోసం లేదా గుర్తింపు అపహరణ, కంప్యూటర్ల వినియోగం ద్వారా మోసం, వ్యక్తుల అనుమతి లేకుండా వారి ప్రైవేట్ దృశ్యాలు, చిత్రాల సంగ్రహణ, ప్రచురణ లేదా ప్రసారం వంటి నేరాల విచారణకు తగిన నిబంధనలు రూపొందాయి.
- డీప్‌ఫేక్ టెక్నాలజీతో సృష్టించే అశ్లీల చిత్రాలు, వీడియోలు తదితరాల ప్రచురణ లేదా ప్రసారం శిక్షార్హ నేరమని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.



### భారతీయ న్యాయ సంహిత-2023 (బీఎన్ఎస్)

- వ్యవస్థీకృత నేర ముఠాల్లో సభ్యుడిగా లేదా అటువంటి ముఠా తరఫున ఆర్థిక, సైబర్ నేరాలు సహా ఏదైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తి లేదా వ్యక్తుల సమూహానికి విధించాల్సిన శిక్షను 'బీఎన్ఎస్'లోని సెక్షన్ 111 నిర్దేశిస్తుంది.
- అలాగే పరువు నష్టం, మోసం, సైబర్ నేరాలపై విచారణ, శిక్ష విధివిధానాలను 'బీఎన్ఎస్'లోని ప్రత్యేక సెక్షన్లు నిర్దేశిస్తున్నాయి.



### వ్యక్తిగత డిజిటల్ సమాచార రక్షణ చట్టం-2023



- వ్యక్తిగత డిజిటల్ సమాచార రక్షణ దిశగా 2025 నవంబరు 13న 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్-2023'తోపాటు 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్-2025'ను ప్రభుత్వం ప్రకటించింది.
- వ్యక్తిగత డిజిటల్ సమాచార రక్షణ బాధ్యతను ఈ చట్టం 'సమాచార భద్రత సంస్థల (డేటా ఫిడ్యూషియరీ)కు అప్పగించి, వాటిని జవాబుదారీ చేస్తుంది.
- ఈ చట్టం ద్వారా పౌరులకు తమ వ్యక్తిగత సమాచారంపై నియంత్రణ లభిస్తుంది. సదరు సమాచారాన్ని వారి సమ్మతి లేకుండా ఉపయోగించే అధికారం ఏ సంస్థకూ ఉండదు.
- నిర్దిష్ట ఉద్దేశం కోసం మాత్రమే సదరు సమాచార వినియోగాన్ని 'ఎస్పీడీఐ' నిబంధనలు అనుమతిస్తాయి. మూడో పక్షానికి సమాచార బదిలీ చేయాలంటే ముందస్తు అనుమతి అవశ్యం.

### మానవాళి కేంద్రక సాంకేతికత దిశగా భారత్ ప్రస్థానం

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 కేవలం ఒక కార్యక్రమానికి పరిమితం కాదు... ఇది సాంకేతికతను మానవీయత, సామాజిక శ్రేయస్సుతో అనుసంధానించే నవ భారత్ నవ్య దార్శనికత. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన మొదలైన భారత డిజిటల్ రూపాంతరీకరణ ప్రస్థానం నేడు కృత్రిమ మేధకు విస్తృత దృక్కోణంగా రూపొందింది. ఒక్క వాక్యంలో చెబితే- ఆలోచించడం, నేర్చుకోవడంలో యంత్ర పరికరాలకు సాధికారతనిచ్చే సాంకేతిక పరిజ్ఞానమే కృత్రిమ మేధ (ఏఐ). మానవుల తరహాలోనే ఏఐ వ్యవస్థలు కూడా అనుభవం నుంచి, నమూనాలను గుర్తించి నేర్చుకుంటూ సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకుంటాయి. మీ మొబైల్ ఫోన్ 'ఫేస్ అన్లాక్', గూగుల్ మ్యాప్స్‌లో 'ట్రాఫిక్' సమాచారం, ఆన్లైన్ షాపింగ్ సూచనలు, చాట్బాట్ల సమాధానాలు వంటివి ఏఐ రూపాలకు ప్రత్యక్ష ఉదాహరణలు. అలాగే, కంప్యూటర్లు భాషను అర్థం చేసుకోవడంతోపాటు చిత్రాల గుర్తింపు, అంచనాలను రూపొందించేలా "మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్" వ్యవస్థలు

ముఖపత్ర కథనం

## సమాచార సాంకేతిక (ఐటీ) నిబంధనలు-2021

- సురక్షిత, విశ్వసనీయ ఇంటర్నెట్ సౌలభ్యం దిశగా సామాజిక మాధ్యమ వేదికల జవాబుదారీతనానికి భరోసా ఇస్తూ వాటికి నిర్దిష్ట చట్టపరమైన బాధ్యతలను 'ఐటీ' నిబంధనలు నిర్దేశిస్తాయి. వీటి ప్రకారం బూటకపు-తప్పుదోవ పట్టించే సమాచారం సహా డీప్‌ఫేక్ల తొలగింపు దిశగా సత్వర చర్యలుంటాయి.
- సమన్వయ వ్యవస్థలు తమ చట్టబద్ధ బాధ్యతల నిర్వహణలో విఫలమైతే, వాటిపై ఇప్పటికేగల చట్టాల ప్రకారం చర్యలకు లేదా విచారణకు వీలుంటుంది.
- సమన్వయ వ్యవస్థల కోసం ఒక ఫిర్యాదు పరిష్కార యంత్రాంగం కూడా ఏర్పాటైంది. దీనికింద ఇతరత్రా అంశాలతోపాటు వక్రీకరించిన లేదా కృత్రిమంగా రూపొందించిన చిత్రాలు బాధితులను ప్రభావితం చేసేవిగా ఉంటే, వాటిపై ఫిర్యాదును 24 గంటల్లోగా పరిష్కరించాల్సి ఉంటుంది.

సైబర్ నేరాల నివేదన కోసం కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ (cybercrime.gov.in)ను ఏర్పాటు చేసింది. దీనికి ఉచిత ఫోన్ నంబరు (1930) కూడా ఉంది. భారత్లో చట్టపరమైన రక్షణలను ఇది సాంకేతిక పరిష్కారాలతో జోడిస్తుంది. 'డీప్‌ఫేక్'ల గుర్తింపు, వ్యక్తిగత గోప్యత-సైబర్ భద్రత మెరుగుదల కోసం ఏఐ సాధనాల రూపకల్పనకు 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' (ఐఐటీ) వంటి ప్రసిద్ధ సంస్థలలో పరిశోధన-అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తోంది.



## సురక్షిత.. విశ్వసనీయ ఏఐ దిశగా తదుపరి చర్యలు

- **విభిన్న భాగస్వాముల మధ్య ఏఐ భద్రత, రక్షణ, విశ్వసనీయత పెంపు దిశగా 'ఇండియా ఏఐ సేఫ్టీ ఇనిస్టిట్యూట్' కృషి చేస్తోంది.**
- **విద్యా-అంకుర-ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు వంటి భాగస్వాములు 'కూడలి-శాఖ'ల (హబ్ అండ్ స్పోక్స్) విధానంలో సంధానితమవుతాయి.**
- **మొత్తం 10 ఇతివృత్తాలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ బాధ్యతాయుత ఏఐ ఆధారిత ఉపకరణాలు, చట్రాలు రూపొందుతున్నాయి.**
- **బాధ్యతాయుత ఏఐ కింద "మెషిన్ అన్లెర్నింగ్, ఏఐ బయాస్ మిటిగేషన్, వ్యక్తిగత గోప్యత రక్షణ పెంపు ఉపకరణాలు, ఏఐ గవర్నెన్స్ టెస్టింగ్" సహా మరికొన్నింటితో ప్రాజెక్టులు పురోగమనంలో ఉన్నాయి.**
- **"వాటర్మార్కింగ్, ప్రిన్సిపుల్డ్ ఏఐ, రిస్క్ అసెస్మెంట్, స్ట్రెస్ టెస్టింగ్, డీప్‌ఫేక్ డిటెక్షన్ టూల్స్" వంటి కీలకాంశాలపై అదనపు ప్రాజెక్టులపైనా అంచనాలు వేస్తున్నారు.**

## నాలుగు 'ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'

**దేశంలో కృత్రిమ మేధ విస్తృతితోపాటు ఏఐ ద్వారా జాతీయ ప్రయోజనాల సాధన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో ఒక ప్రకటన చేసింది. దీనికి అనుగుణంగా బెంగళూరులోని ఐఐఎస్సీ, ఐఐటీ-కాన్పూర్, ఐఐటీ-రోపార్లలో ₹990 కోట్ల కేటాయింపుతో 3 'ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేసింది. అటుపైన 2025-26 బడ్జెట్ ప్రకటన కింద ₹500 కోట్లతో 'ఐఐటీ-మద్రాస్'లో మరో కేంద్రాన్ని ప్రారంభించింది.**



వీలు కల్పిస్తాయి. కృత్రిమ మేధ ఇవాళ సౌలభ్యానికి పరిమితం కాదు... ఇదొక ప్రగతి చోదకం. సమీప భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విలువ ట్రిలియన్ డాలర్లకు పెరగగడంలో ఏఐ ఎంతగానో దోహదం చేస్తుందని అంచనాలు పేర్కొంటున్నాయి. పారిశ్రామిక యాంత్రీకరణ, సత్వర ఉత్పాదన, వ్యయం తగ్గింపు లేదా మెరుగైన సేవలు తదితరాలన్నిటా సెకన్ల వ్యవధిలో లక్షలాది సమాచార అంశాలను ఏఐ విశ్లేషించగలదు. తద్వారా జనజీవన సౌలభ్యం మెరుగవుతుంది. ఆస్పత్రులలో వ్యాధుల నిర్ధారణ, రైతులకు నిర్దిష్ట వాతావరణసమాచార ప్రదానం, విద్యార్థులకు అభ్యసన సదుపాయం సహా ప్రతి అంశాన్నీ ఏఐ సులువు చేస్తుంది. ప్రపంచంలోని ప్రధాన దేశాలు ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. సాంకేతిక కంపెనీలు కూడా భారీ ఏఐ నమూనాలను రూపొందిస్తున్నాయి. రోబోటిక్స్, ఆటోమేషన్, డేటా విశ్లేషణ, రక్షణ, సైబర్ భద్రత రంగాల్లో ఏఐ వినియోగం పెరుగుతోంది. ఏఐ రంగంలో రాణించే దేశాలు భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తాయన్నది దీన్నిబట్టి స్పష్టమవుతోంది. జి20 వంటి

## ఏఐ ఆధారిత అంకుర సంస్థలకు మద్దతు

- దేశవ్యాప్తంగా 100కు పైగా కృత్రిమ మేధ సంబంధిత అంకుర సంస్థలకు గుర్తింపు లభించింది.
- ఐరోపాలో 10 భారత ఏఐ అంకుర సంస్థల విస్తరణకు సాయం దిశగా 'స్టేషన్ ఎఫ్', 'హెచ్ఈసీ పారిస్'తో సంయుక్తంగా ఇండియా ఏఐ అంతర్జాతీయ అంకుర కార్యక్రమానికి భారత్ శ్రీకారం చుట్టింది.
- సైబర్ భద్రతలో ఏఐ, బాధ్యతాయుత ఏఐ వంటి రంగాల్లోగల ఈ అంకుర సంస్థలకు ప్రస్తుతం 'స్టేషన్ ఎఫ్' నుంచి శిక్షణ లభిస్తోంది.
- ఈ శిక్షణలోగల కొన్ని సంస్థలు "ప్రైవసీ ఎన్హాన్సింగ్ ఏఐ, సెక్యూర్ ఫ్లింక్, ఏఐ-ఆధారిత సైబర్ భద్రత-నిఘా, ఏఐ ద్వారా భూ పరిశీలన, పారిశ్రామిక తనిఖీ దిశగా ఏఐ మీద దృష్టి పెట్టాయి.

## యువశక్తి.. ఏఐ...విద్య...శిక్షణావరణ వ్యవస్థ

**దేశ జనాభాలో 65 శాతానికి పైగా 35 ఏళ్ల లోపు యువతరమే. భారత్ డిజిటల్, ఆవిష్కరణ వ్యూహానికి ఈ యువశక్తే కీలకం. ఈ నేపథ్యంలో యువతరానికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి దిశగా ఏఐ పరిజ్ఞానాన్ని భారత్ ఓ ప్రధాన ఉపకరణంగా పరిగణిస్తోంది. తదనుగుణంగా పాఠశాల విద్య, వృత్తి శిక్షణ, ఉన్నత విద్య, పరిశోధన సహకారం, పారిశ్రామిక సంస్థలతో సంయుక్తంగా ఏఐ విద్య, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఒక భారీ ఏఐ ప్రతిభా కార్యక్రమాన్ని రూపొందించేందుకు సమష్టి కృషి కొనసాగుతోంది...**

### ఏఐ నైపుణ్యం... కొత్త అవకాశాలు

- దక్షిణాసియా అభివృద్ధిపై ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం- భారత్లో అత్యధికంగా ఏఐ సంబంధిత ఉద్యోగావకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2025 నాటికి వైట్ కాలర్ ఉద్యోగాల జాబితాలో 5.8 శాతానికి ఏఐ నైపుణ్యం అవసరం. నగరాల వారీగా... బెంగళూరు (ఏఐ ఉద్యోగాలలో 11 శాతం), హైదరాబాద్ (9.57 శాతం) తొలి రెండు స్థానాల్లో నిలవగా- మహారాష్ట్రలోని పుణె (6.95 శాతం), చెన్నై (6.62 శాతం) తదుపరి రెండు స్థానాల్లో ఉన్నాయి.
- ఏఐ సంబంధిత ఉద్యోగాలలో జీతాల అధిక పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం- డిజిటల్ నైపుణ్యం అవసరమైన ఉద్యోగాలకు ఈ పెరుగుదల సగటున 12 శాతం కాగా, ఏఐ ఆధారిత ఉద్యోగాల్లో 28 శాతం దాకా ఉంది
- దక్షిణాసియాలో 2023 జనవరి-2025 మార్చి మధ్య అన్ని స్థాయిలలో ఏఐ సంబంధిత ఉద్యోగ నియామకాలు 2.9 శాతం నుంచి 6.5 శాతానికి పెరిగాయి. ఇతర నైపుణ్యాలతో పోలిస్తే ఏఐ నైపుణ్య ప్రాధాన్యంగల ఉద్యోగాలకు డిమాండ్ 75 శాతం పెరిగింది.
- స్టాన్ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ నివేదిక-2025 ప్రకారం... ఏఐ ప్రతిభా సముపార్జనలో 33 శాతం వార్షిక నియామకంతో భారత్ ప్రపంచంలోనే ముందంజలో ఉంది. అలాగే, ఇదే తరహా వృత్తులలో ఏఐ నైపుణ్య విస్తరణ ప్రపంచ సగటుకన్నా భారత్లో 2.5 రెట్లు అధికం.



> మానవ చరిత్ర ఏదో ఒక స్థానం వద్ద కీలక మలుపు తిరుగుతుంది. అది ఏకంగా మానవ నాగరికత దిశనే మార్చేస్తుంది. ఆ మలుపు నుంచి ప్రగతి వేగం పరిణామశీలమై ఆలోచన, అవగాహన, పనితీరు నమూనాలు వినూత్న రూపం సంతరించుకుంటాయి.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

అంతర్జాతీయ వేదికలపై సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలను, ఏఐ సంబంధిత అంశాలను భారత్ ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. ఈ పరిజ్ఞానం కొన్ని దేశాలకు పరిమితం కారాదన్న విషయంలో భారత్ దృక్కోణం విస్పష్టం. ఇందులో వర్ధమాన దేశాలకూ అవకాశాలు అందిరావాలన్నది భారత్ ఆకాంక్ష. ప్రస్తుత దశాబ్దాన్ని 'టెకేడ్'గా పరిగణిస్తున్న భారత్, సాంకేతిక పురోగమనం దిశగా 21 శతాబ్దపు సాధికారతకు పునాది వేస్తోంది. ఆ మేరకు కాలుష్య రహిత ఇంధనం సహా




ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

అంతరిక్ష, డిజిటల్, తయారీ సాంకేతికతలు లేదా కృత్రిమ మేధ వంటివి ఏదైనప్పటికీ మానవాళి భవితను నిర్దేశించే ప్రతి సాంకేతిక పరిజ్ఞానంలో భారత్ మునుపెన్నడూ లేని స్థాయిలో పెట్టుబడులు పెడుతోంది. ఈ దృక్కోణం ఫలితంగా భారత ప్రగతి ప్రస్థానంలో కృత్రిమ మేధ మూలస్తంభంగా మారింది. ఇది సుపరిపాలనను బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సేవల ప్రదానంలో నాణ్యతను నిరూపిస్తోంది. అలాగే, విస్తృత ప్రజానీకానికి చేరువ కాగల పరిష్కారాలను సుసాధ్యం చేస్తోంది. మానవప్రగతిని సాంకేతికత సదా రూపుదిద్దుతోంది. మన దైనందిన జీవన శైలిని, పనితీరును విద్యుత్తు ఎంతో మార్చేసింది. కంప్యూటర్ల రాకతో సమాచార విశ్లేషణ, సంశ్లేషణ రూపాంతరీకరణ చోటు చేసుకుంది. ఆకాశమే హద్దుగా ప్రపంచ ప్రజానీకాన్ని, వ్యవస్థలను ఇంటర్నెట్ అనుసంధానించింది. మొబైల్ ఫోన్లు నవ్య సాంకేతికతను నేరుగా పౌరుల అరచేతిలోకి తెచ్చాయి. ఈ పునాదులన్నిటి ఆధారంగానే ఏఐ రూపు దిద్దుకుంటోంది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, తయారీ, వాతావరణ రక్షణ, పరిపాలన వంటి రంగాలను పరిణామశీలం చేస్తూ ఇప్పుడది మానవులతో సంయుక్తంగా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో 'ఏఐ'ని అందరికీ అందుబాటులో ఉంచుతూ, దాని ప్రయోజనాలను విస్తృతంగా పంచుకోవడంపై భారత్ లక్ష్యనిర్దేశం చేసుకుంది. అంటే– 2047 నాటికి వికసిత భారత్ స్వప్న సాకారం దిశగా దేశం ఇప్పుడు పురోగమిస్తోంది.

### ఏఐ శకంలో భారత యువ శక్తి

ఏ దేశ భవిష్యత్తయినా దాని యువతరంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల యువతరాన్ని భవిష్యత్ సంసిద్ధం చేయడం అవశ్యం. ఈ కృషిలో దేశ విద్యా వ్యవస్థ కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందువల్ల,

### భారత్ సూపర్ కంప్యూటర్ సమర్థం... కాబట్టి ఏఐ సత్వర పరిష్కారాలు చూపగలదు

- 'నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్' కింద భారత్ ఇప్పటిదాకా 39 పెటాఫ్లాప్ల సామర్థ్యంతో 37 సూపర్ కంప్యూటర్లను రూపొందించి వినియోగంలోకి తెచ్చింది.
- దేశంలోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధన-అభివృద్ధి ప్రయోగశాలల్లో ఈ సూపర్ కంప్యూటర్లను ఏర్పాటు చేశారు.
- దేశంలో మొత్తం 20 పెటాఫ్లాప్ల సామర్థ్యంతో అతిపెద్ద హెచ్పీసీ, ఏఐ వ్యవస్థలుగల నేషనల్ ఫెసిలిటీ సెంటర్ సహా మరో 10 సూపర్ కంప్యూటర్ల ప్రారంభానికి కృషి కొనసాగుతోంది.
- స్వావలంబన సాధనలో భాగంగా సర్వర్లు, హై-స్పీడ్ ఇంటర్కనెక్ట్లు, సిస్టమ్ సాఫ్ట్వేర్ స్టాక్లు, డైరెక్ట్-టు-చిప్ లిక్విడ్ కూలింగ్ టెక్నాలజీ సహా వివిధ స్వదేశీ ఉప-భాగాలను రూపొందించారు.
- స్వదేశీ పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్ల తయారీలో స్వదేశీ సాఫ్ట్వేర్ స్టాక్ సహా దేశీయ రూపకల్పన-తయారీ ద్వారా రూపుదిద్దిన 'రుద్ర సిరీస్' సర్వర్లను ఉపయోగించారు.

**6,000**

రుద్ర సర్వర్లతో పరం రుద్ర సూపర్ కంప్యూటర్లను ఏర్పాటు చేయగా, మరో 1,500 సర్వర్లను కూడా వినియోగంలోకి తెచ్చారు.











ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

21వ శతాబ్దపు అవసరాలను తీర్చగలిగేలా భారత విద్యా వ్యవస్థ ఆధునికీకరణకు కృషి కొనసాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందించిన కొత్త జాతీయ విద్యా విధానాన్ని ప్రభుత్వం 2020లో అమలులోకి తెచ్చింది. దీనికోసం రూపొందించిన మౌలిక సదుపాయాలన్నీ ఏఐ ఆధారితమే. కాబట్టే– ఏఐ అభివృద్ధి, వినియోగం రీత్యా ముందంజ వేసిన ప్రపంచ దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది. దీన్ని మరింత విస్తరించే లక్ష్యంతో ఇండియా ఏఐ మిషన్ను ప్రభుత్వం ప్రారంభించింది. ఇది ప్రస్తుతం దేశవ్యాప్తంగా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, అధిక నాణ్యతగల డేటా సెట్లు, పరిశోధన సౌకర్యాలను సృష్టిస్తోంది. అంతేకాకుండా దేశంలో 'ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రముఖ సంస్థలు, పరిశ్రమలు, అంకుర సంస్థలు ఈ కేంద్రాలను మరింతగా ప్రోత్సహిస్తున్నాయి. 'మేక్ ఏఐ వర్క్ ఫర్ ఇండియా'పై దృష్టి సారిస్తూ 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికత దిశగా భారత్ కృషి చేస్తోంది. భవిష్యత్ సాంకేతికతలలో భారత్ను "ప్రపంచంలోనే అత్యుత్తమ" స్థానంలో ఉంచడం సహా ఈ సాంకేతిక ప్రస్థానం సకాలంలో పూర్తయ్యేలా ముందడుగు వేస్తోంది. అలాగే, ప్రజా ప్రయోజనం లక్ష్యంగా కృత్రిమ మేధ అనువర్తనాలను భారత్ రూపొందిస్తోంది. దేశంలోని భాషా వైవిధ్యానికి అనుగుణంగా తనదైన 'లార్జ్ లాంగ్వేజ్మోడల్' (ఎల్ఎల్ఎం)ను కూడా తయారు చేస్తోంది. సర్వజన శ్రేయస్సు దిశగా కృత్రిమ మేధ భవితకు బాటలు వేయడంలో భారత్ తన అనుభవాన్ని, నైపుణ్యాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉంది.

**బలమైన డిజిటల్ పునాదితో భారత్ సంసిద్ధత**

కృత్రిమ మేధ వైపు భారత్ పయనం ఆకస్మికంగా మొదలైనదేమీ కాదు. ఇందుకోసం దశాబ్దం నుంచీ బలమైన డిజిటల్ పునాది వేసుకుంటూ వచ్చింది. డిజిటల్






ఇండియా కార్యక్రమం ప్రభుత్వ సేవలను ఆన్లైన్ మాధ్యమంలోకి ప్రవేశపెట్టింది. ఇంటర్నెట్ను అందరికీ అందుబాటులోకి తెచ్చి, డిజిటల్ సాధికారతకు బాటలు పరచింది. ఆధార్, డిజిటల్ గుర్తింపు వ్యవస్థతో ప్రతి పౌరుడికీ స్పష్టమైన డిజిటల్ గుర్తింపు లభించింది. తద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రజలకు నేరుగా చేరుతోంది. ఇక ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ) డిజిటల్ చెల్లింపుల సౌలభ్యం కల్పించింది. వీధి వర్తకుల నుంచి పెద్ద వ్యాపారాల దాకా నేడు ప్రతి ఒక్కరూ 'యూపీఐ'ని వాడుతున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో 'కోవిన్' వేదిక లక్షలాదిగా టీకాలిచ్చే ప్రక్రియను డిజిటల్ మాధ్యమం ద్వారా విజయవంతం చేసింది. దీంతో భారత్ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి వెల్లడైంది. ఈ కార్యక్రమాలన్నిటి ద్వారా 'ఏఐ'కి అవసరమైన డేటా, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సాంకేతికత పరంగా విశ్వాసం సమకూరాయి. ఈ నేపథ్యంలో "ఇండియా ఏఐ మిషన్" ద్వారా కృత్రిమ మేధ పరిజ్ఞానంలో పరిశోధనతోపాటు అంకుర సంస్థలను, మౌలిక సదుపాయాల కల్పనను ప్రోత్సహిస్తూ భారీ పెట్టుబడులను ప్రభుత్వం ప్రకటించింది. ఇది 'ఏఐ'ని నైపుణ్యాభివృద్ధితో అనుసంధానించి అంకురావరణ వ్యవస్థను ప్రోత్సహించింది. భారత్లోని విభిన్న భాషలను పరిగణనలోకి తీసుకోగల ఏఐ నమూనాల రూపకల్పన ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తూ ఈ సాంకేతికత ఆంగ్ల భాషకు పరిమితం కాకుండా జాగ్రత్త వహించింది. బాధ్యతాయుత-నైతిక ఏఐ ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇందులో డేటా భద్రత, పారదర్శకత, జవాబుదారీతనం, పౌరుల గోప్యత రక్షణకు ప్రాధాన్యం ఉంటుంది. శాస్త్ర-సాంకేతిక రూపాంతరీకరణ శక్తిమంతమైనది కావడం వల్ల అది నైతికంగానూ, సమగ్రంగానూ ఉండటం అవశ్యం. చిల్లర లావాదేవీల నుంచి రవాణా

> **కృత్రిమ మేధ రంగంలో భారత్ అద్భుత సామర్థ్యాలను 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్- 2026' ప్రపంచానికి ప్రత్యక్షంగా ప్రదర్శించింది. ఈ సందర్భంగా మూడు 'మేడ్ ఇన్ ఇండియా ఏఐ' నమూనాలను కూడా భారత్ ప్రారంభించింది. ప్రపంచంలో ఇప్పటిదాకా ఇంత భారీస్థాయిలో నిర్వహించిన ఏఐ శిఖరాగ్ర సదస్సు ఇదే.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

సదుపాయాల దాకా, వినియోగదారుల సేవ నుంచి బాలల హోంవర్క్ వరకూ అన్నింటా ఏఐ విస్తృత వినియోగంలో ఉంది. దేశవ్యాప్తంగా ఏఐ సామర్థ్యాన్ని ప్రతి సామాజిక విభాగంలోనూ ఉపయోగిస్తున్నారు.

విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి రంగాల్లో కొత్త అవకాశాలకు కృత్రిమ మేధ బాటలు వేయగలదు. అంతేగాక నిర్ణయాత్మకతలో అందరినీ సమాన భాగస్వాములను చేయగల సామర్థ్యం దీనికుంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమాజంలోని చివరి అంచెదాకా చేరేందుకు డేటా విశ్లేషణ



భరోసా ఇస్తుంది. ఏఐ ఆధారిత డేటా ధ్రువీకరణతో నకిలీ లబ్ధిదారుల ఏరివేత సులభమవుతుంది. ఆపన్నులందరికీ సౌకర్యాలు అందేవిధంగా చూడగలదు. ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా 2018లో "నేషనల్ స్ట్రేటజీ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"కు భారత్ శ్రీకారం చుట్టింది. నిర్దిష్ట రంగాల్లో ఏఐ అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ వ్యూహం లక్ష్యం. అటుపైన నైతికత, పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యంతో "బాధ్యతాయుత ఏఐ"పై ఒక ముసాయిదాను 2021లో భారత్ ప్రపంచం ముందుంచింది. "అందరికీ AI" ఇతివృత్తంగా ఈ జాతీయ వ్యూహాన్ని రూపొందించారు. ఈ నేపథ్యంలో నిరుడు ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ₹10,000 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయింపుతో జాతీయ స్థాయి 'ఇండియా ఏఐ మిషన్'కు ఆమోదముద్ర వేసింది. "భారత్లో ఏఐ రూపకల్పన", "భారత్ కోసం ఏఐ వినియోగం" దృక్కోణానికి అనుగుణంగా ఇది పనిచేస్తుంది. ఈ మేరకు ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల్లో వ్యూహాత్మక కార్యక్రమాలు-భాగస్వామ్యాలతో ఏఐ ఆవిష్కరణలను పెంచే విస్తృతావరణాన్ని ఇది ఏర్పరుస్తుంది. ఈ క్రమంలో భారత్, ఫ్రాన్స్ 2025లో సంయుక్తంగా అధ్యక్షత వహించిన పారిస్ ఏఐ సమ్మిట్లో ప్రధానమంత్రి మోదీ ప్రసంగిస్తూ- 'ఏఐ'ని మరింత ప్రభావశీలం, సార్వజనీనం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. తద్వారా అన్ని రంగాలకూ ప్రయోజనం చేకూరుతుంది. మరోవైపు మహిళల భద్రత, లింగ ప్రాతిపదికన హింస నివారణలోనూ ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఆ మేరకు ఏఐ ఆధారిత అత్యవసర హెచ్చరిక వ్యవస్థ మహిళలకు తక్షణ మద్దతునివ్వగలదు. భారత్ను బలమైన, స్వావలంబనగల దేశంగా రూపొందించాలని భారత్ సంకల్పించింది. ఇందులో భాగమైన వికసిత భారత్-2047 దార్శనిక లక్ష్య సాధనలో ఏఐ సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించగలదు. అలాగే, సమ్మిళిత-ప్రగతిశీల సమాజ వికాసంలోనూ తన వంతుగా విస్తృత ప్రభావం చూపగలదు.

భారత ఏఐ ప్రస్థానం 'కోడ్-అల్గరిథం'లకు పరిమితమైనది కాదు... ఇది సాంకేతికతను మానవాళికి తోడుగా నిలిపే దార్శనికతకు ప్రతీక. నేటి ఈ కృత్రిమ మేధ శకంలో మానవాళికి ఉజ్వల భవితను నిర్దేశించే దార్శనికతతో భారత్ ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో యంత్రాలు మేధాశక్తిలో మానవులను మించిపోగలవని కొందరు ఆందోళన చెందుతున్నారు. కానీ, సమష్టి భవితకు, ఉమ్మడి గమ్యం వైపు పయనానికి మానవత మినహా మరేదీ కేంద్రకం కాబోదు. అందువల్ల, ఏఐ అంటే మాయాజాలం కాదు... అదొక శక్తిమంతమైన ఉపకరణం... దాన్ని ఎలా వినియోగిస్తామనే అంశంపై దాని ప్రభావం ఆధారపడి ఉంటుంది. ఈ దిశగా భారత్ ప్రపంచానికి ఇస్తున్న విస్పష్ట సందేశమిదే: "మానవాళితో సంయుక్తంగా సాగడంలోనే ఏఐ భవిష్యత్తు ఉజ్వలం కాగలదు."

కృత్రిమ మేధతో మనం నిస్సందేహంగా నవ శకంలో ప్రవేశిస్తున్నాం. ఏఐ ఇప్పుడు సాంకేతిక ఉపకరణం స్థాయిని మించి విస్తరిస్తూ, నవ్య భవిష్యత్తు రూపకల్పనకు పునాదిగా మారుతోంది. ప్రజానీకాన్ని అనుసంధానించే బలమైన శక్తి ఈ పరిజ్ఞానానికి ఉంది. 'ఏఐ'ని సవ్యంగా వినియోగిస్తే దేశ ఆర్థిక ప్రగతికే కాకుండా సమానత్వం, సామాజిక న్యాయ ప్రదానానికీ అది భరోసానిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన భారత్ డిజిటల్ పునాదిని బలోపేతం చేసుకుని, ఏఐ మిషన్ను ప్రారంభించింది. మొత్తం మీద ఏఐ భవిష్యత్తు మానవాళితో ముడిపడి ఉంది తప్ప తద్భిన్నం కాదని ప్రపంచానికి స్పష్టమైన సందేశమిచ్చింది. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' ఈ విశ్వాసాన్ని ప్రస్ఫుటం చేసింది.

సేవాతీర్థ్‌లో తొలి కేబినెట్ సమావేశం

# "కేరళ" కాదు...ఇక నుంచి "కేరళం"

## శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రమం పునర్నిర్మాణం

***నూతనంగా నిర్మించిన సేవాతీర్థ్‌లో యుగాబ్ది 5127, విక్రమ సంవత్సరం 2082, శక సంవత్సరం 1947 పవిత్ర దినమైన ఫాల్గుణ శుక్ల పక్ష అష్టమి అంటే ఫిబ్రవరి 24వ తేదీన తొలి కేబినెట్ సమావేశం జరిగింది. దేశం కోసం ఈ సమావేశంలో ఎన్నో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. స్వదేశీ ఆలోచనా ధోరణులు, ఆధునిక డిజైన్, 140 కోట్ల మంది దేశవాసుల అసాధారణ శక్తి సామర్థ్యాలే పునాదిగా నిర్మించిన సేవా తీర్థ్ జాతికి సేవ చేసే కర్తవ్యాన్ని కొనసాగిస్తుందని కేబినెట్ తీర్మానించింది.***



*కేబినెట్ నిర్ణయాల పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

**నిర్ణయం: కేరళ రాష్ట్రం పేరును "కేరళం"గా మార్చాలన్న ప్రతిపాదనకు ఆమోదం**

**ప్రభావం:** కేంద్ర కేబినెట్ ఆమోదించిన కేరళ (రాష్ట్రం పేరు మార్పు) బిల్లు-2026ను భారత రాజ్యాంగంలోని 3వ అధికరణం కింద రాష్ట్రపతి కేరళ శాసన సభకు నివేదిస్తారు. కేరళ శాసనసభ అభిప్రాయం తెలియచేయగానే కేంద్ర ప్రభుత్వం దానికి సంబంధించిన తదుపరి చర్యలు తీసుకుంటుంది.

**నిర్ణయం: శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.1,677 కోట్ల వ్యయంతో సివిల్ ఎంక్లేవ్ అభివృద్ధికి ఆమోదం**

**ప్రభావం:** కశ్మీర్ లోయలో విమానయాన మౌలిక వసతులు, కనెక్టివిటీ పటిష్ఠత దిశగా ఇది కీలకమైన చర్య. 73.18 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న సరికొత్త సివిల్ ఎంక్లేవ్ ప్రాజెక్టులో భాగంగా 71,500 చదరపు మీటర్ల విస్తీర్ణం గల అత్యాధునిక టెర్మినల్ భవనాన్ని నిర్మిస్తారు. తీవ్ర రద్దీ సమయాల్లో గంటకు 2,900 మంది ప్రయాణికుల రాకపోకలకు వీలు కలిగించేలా దీన్ని డిజైన్ చేశారు. ఏడాదికి కోటి మంది ప్రయాణికులు రాకపోకలు సాగించగల సామర్థ్యం ఈ విమానాశ్రయ టెర్మినల్‌కు ఉంటుంది. ఇందులో భద్రతా సిబ్బందికి బరాక్‌లు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు దాల్ సరస్సు, శంకరాచార్య దేవాలయం, మొఘల్ గార్డెన్స్ వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించడం ద్వారా ఆ ప్రాంతంలో పర్యాటక, ఆర్థికాభివృద్ధికి అద్భుతమైన ఉత్తేజం కల్పిస్తుంది. ఇది పెట్టుబడులను ప్రోత్సహించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెంచుతుంది. ప్రధాన పర్యాటక, ఆర్థిక కేంద్రంగా శ్రీ నగర్ మరింత పటిష్ఠం అవుతుంది.

**నిర్ణయం: ముడి జనపనారకు 2026-27 సీజన్‌లో కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పి) ఆమోదం**

**ప్రభావం:** ముడి జనపనార (టిడి-3) క్వింటాలుకు కనీస మద్దతు ధరను రూ.5,925గా కేబినెట్ నిర్ణయించింది. అఖిల భారత స్థాయిలో జనపనార ఉత్పత్తిపై అవుతున్న సగటు వ్యయంపై 61.8% లాభానికి ఈ నిర్ణయం భరోసా కల్పిస్తుంది. 2026-27 సీజన్‌కు క్వింటాలు ముడి జనపనారకు ప్రకటించిన మద్దతు ధర రూ.275 మార్కెటింగ్ సీజన్ 2025-26లో అందించిన దర కన్నా అధికం. కనీస మద్దతు

ధరల అమలుకు కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీగా జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనసాగుతుంది. ఈ క్రమంలో సంస్థకు ఏవైనా నష్టాలు ఏర్పడినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

**నిర్ణయం: డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రస్తుత మార్గదర్శకాలు ఫిబ్రవరి 4, 2010కి అనుగుణంగా పవర్ గ్రిడ్‌కు అదనపు అధికారాలు అందించే నిర్ణయానికి ఆమోదం. మహారత్న సిపిఎస్ఇలకు గల అధికారాల కల్పన.**


**ప్రభావం:** పవర్‌గ్రిడ్ ప్రస్తుత అనుబంధ సంస్థల్లో ఈక్విటీ పెట్టుబడి పరిమితిని కంపెనీ మొత్తం ఆస్తుల విలువలో 15 శాతం మించని విధంగా ప్రస్తుతం ఉన్న రూ.5,000 కోట్ల నుంచి రూ.7,500 కోట్లకు పెంచేందుకు ఈ అనుమతి వర్తిస్తుంది. ట్రాన్స్‌మిషన్ సేవల్లో దేశంలోని అత్యంత అనుభవశీలమైన సంస్థ పవర్‌గ్రిడ్ కీలక వ్యాపారాల్లో పెట్టుబడులు పెంచుకునేందుకు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఉత్తేజితం చేసేందుకు తద్వారా శిలాజేతర వనరుల ద్వారా ఇంధన ఉత్పత్తి సామర్థ్యాన్ని 500 గిగావాట్లకు పెంచాలన్న లక్ష్యం చేరడంలో సహాయకారి అయ్యేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది.

**నిర్ణయం: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్, జార్ఖండ్‌లలోని ఎనిమిది జిల్లాల్లో రైల్వే లైన్ల సంఖ్యను పెంచేందుకు దోహదపడే మూడు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం.**

**ప్రభావం:** భారతీయ రైల్వే ప్రస్తుత నెట్‌వర్క్ నిడివిని సుమారుగా మరో 307 కిలోమీటర్ల మేరకు పెంచనున్నారు. సుమారు 98 లక్షల మంది జనాభా నివశిస్తున్న 5,407 గ్రామాలకు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు ప్రతిపాదించారు. రూ.9,072 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులు 2030-31 నాటికి పూర్తవుతాయి. ఇది ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రాకపోకలను గణనీయంగా పెంచడంతో పాటు రైల్వేల నిర్వహణాపరమైన సామర్థ్యం, సేవల విశ్వసనీయత గణనీయంగా పెరుగుతాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైల్వేల సమర్థత గణనీయంగా మెరుగుపడడంతో పాటు సరకు, ప్రయాణికుల రవాణాలో రద్దీ తగ్గుతుంది.



## "సేవా తీర్థ్"లో కేంద్ర కేబినెట్ తొలి చారిత్రక సమావేశం



ప్రధానమంత్రి నూతన కార్యాలయం "సేవా తీర్థ్"లో కేంద్ర కేబినెట్ తొలి చారిత్రక సమావేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగింది. ఇక్కడ తీసుకునే ప్రతీ నిర్ణయం 140 కోట్ల మంది దేశవాసులకు సేవ చేసే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని, జాతీయ నిర్మాణం అనే స్థూల లక్ష్యానికి అనుసంధానం అయి ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ పునరుద్ఘాటించింది. ఈ భవన సముదాయంలో తీసుకునే ప్రతీ నిర్ణయానికి "నాగరిక్ దేవో భవ" స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇది అధికార దర్పాన్ని ప్రకటించే స్థానం కాదు.. ప్రతీ ఒక్క భారతీయునికి సాధికారత కల్పించే ప్రదేశం. "సేవా తీర్థ్"లో పాలనాపరంగా తీసుకునే ప్రతీ ఒక్క నిర్ణయం దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజల జీవితాలను సరళం చేయాలన్న స్ఫూర్తికి దర్పణంగా ఉంటుంది.

**నిర్ణయం: గుజరాత్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కింద గిఫ్ట్ సిటీ నుంచి షాహపూర్ వరకు ప్రస్తుతం ఉన్న నార్త్-సౌత్ కారిడార్ పొడిగింపునకు ఆమోదం**

**ప్రభావం:** ఈ కారిడార్ 3.33 కిలోమీటర్ల నిడివి కలిగి ఉండి మూడు ఎలివేటెడ్ స్టేషన్లుంటాయి. సుమారు 4 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి కావలసి ఉంది. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.1,067.35 కోట్లు. విస్తరించిన ఈ కారిడార్ 2029 నాటికి సుమారు 23,072 మంది ప్రయాణికులకు, 2041 నాటికి సుమారు 58,059 మంది ప్రయాణికులకు సేవలందిస్తుందని అంచనా. అహ్మదాబాద్ నుంచి గిఫ్ట్ సిటీకి కనెక్టివిటీని ఈ కారిడార్ శక్తివంతం చేస్తుంది. ఈ ప్రతిపాదిత రూట్‌లోని పలు ప్రధాన బహుళ జాతి కంపెనీలు, విద్యా సంస్థలు, వాణిజ్య కేంద్రాలకు దీని ద్వారా ప్రయోజనం కలుగుతుంది.●

# చిప్‌ల తయారీలో ఆత్మనిర్భరం కానున్న భారత్

***భారతదేశం స్వయం-సమృద్ధం అయినప్పుడే అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణం సాధ్యం అవుతుంది. అందుకు మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు అత్యంత కీలకం. చిప్‌లు భారతదేశంలో తయారుచేసినట్టయితే ఆధునిక పరికరాల తయారీకి మనం ఇక ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం ఏ మాత్రం ఉండదు. భారతదేశం చిప్‌ల తయారీలో స్వయం-సమృద్ధం కావాలని ఫిబ్రవరి 21వ తేదీన ఉత్తర్ ప్రదేశ్‌లో హెచ్‌సిఎల్-ఫాక్స్‌కాన్ సెమీ కండక్టర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు ఇచ్చారు. ఫిబ్రవరి 28వ తేదీన సనంద్‌లో (గుజరాత్) మైక్రాన్ టెక్నాలజీ సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.***




నేడు భారతదేశం వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా వేగంగా పురోగమిస్తోంది. నేడు సాంకేతికంగా భారతదేశం వేస్తున్న అడుగులు 21వ శతాబ్దిలోకి భారతదేశ పురోగతికి, బలానికి అవసరమైన పునాది వేస్తాయి.

హరిత ఇంధనాలు, అంతరిక్ష టెక్నాలజీ, డిజిటల్, తయారీ సాంకేతిక పరిజ్ఞానాలు, కృత్రిమ మేధపై అసాధారణ రీతిలో పెట్టుబడులు పెడుతోంది. ఈ టెక్నాలజీలన్నీ మానవాళి భవిష్యత్తును నిర్దేశించేవే. దేశంలో అభివృద్ధి చేస్తున్న బలమైన సెమీ కండక్టర్ వ్యవస్థ ఇందుకు ప్రధానమైన ఉదాహరణ అని ఉత్తర్ ప్రదేశ్‌లో హెచ్‌సిఎల్-ఫాక్స్‌కాన్ సెమీ కండక్టర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీ కండక్టర్ విభాగంలో భారతదేశం ఆలస్యంగా ప్రవేశించి ఉండవచ్చు గాని ఇప్పుడు వేగంగా పురోగమిస్తోంది. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ కింద ఇప్పటివరకు 10 సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్, ప్యాకేజింగ్ ప్రాజెక్టులను భారత్ ఆమోదించింది.

సెమీ కండక్టర్ వ్యవస్థ అంటే కేవలం ఒక ఫ్యాక్టరీ నిర్మాణం కాదు. యంత్ర నిర్మాణ వ్యవస్థలు, డిజైన్ ఇంజనీర్లు, పరిశోధనా సంస్థలు, లాజిస్టిక్ నెట్‌వర్క్, నిపుణులైన టెక్నీషియన్ల వంటి బహుళ అంచెల వ్యవస్థ అది. అన్నింటి శక్తితోనే చిప్ తయారవుతుంది. భారతదేశం కూడా సెమీ కండక్టర్ వ్యవస్థలో మొత్తం విలువ జోడింపు విభాగాలన్నింటి పైనా దృష్టి కేంద్రీకరిస్తోంది. గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటైన మైక్రాన్ సెమీ

ఇప్పటివరకు సెమీకాన్ ఇండియా కార్యక్రమం కింద మొత్తం 10 ప్రాజెక్టులను ఆమోదించడం జరిగింది. మైక్రాన్‌తో పాటు మరో మూడు ప్రాజెక్టులు అతి త్వరలోనే ప్రారంభం కానున్నాయి. దేశంలో మనం నిర్మిస్తున్న సెమీ కండక్టర్ వ్యవస్థ ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. దేశవ్యాప్తంగా విస్తరిస్తుంది. అంటే వికసిత్ భారత్ కొత్త టెక్ హబ్‌లు దేశంలోని ప్రతీ ప్రాంతంలోనూ అభివృద్ధి చెందుతాయి.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*





## హెచ్‌సిఎల్-ఫాక్స్‌కాన్ జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ - ఇండియా చిప్ ప్రైవేట్ లిమిటెడ్‌కు శంకు స్థాపన

- ఉత్తర్ ప్రదేశ్‌లోని యమునా ఎక్స్‌ప్రెస్ వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాంతంలో హెచ్‌సిఎల్-ఫాక్స్‌కాన్ జాయింట్ వెంచర్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్ట్ - ఇండియా చిప్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు.
- సాంకేతిక పరిజ్ఞానంలో స్వయం-సమృద్ధికి భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో హెచ్‌సిఎల్-ఫాక్స్‌కాన్ సెమీ కండక్టర్ తయారీ కేంద్రం ఏర్పాటు ఒక కీలక ఘట్టం.
- ఈ ప్రాజెక్టు అత్యాధునిక ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ తయారీలో ప్రపంచంలోనే విశ్వసనీయ గమ్యంగా భారత్‌ను నిలుపుతుంది.

*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

## ప్రాజెక్టుపై రూ.3,700 కోట్లకు పైగా పెట్టుబడి

- రూ.3,700 కోట్ల పైబడిన పెట్టుబడి వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు దేశీయ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు దిగుమతి ఆధారనీయత తగ్గిస్తుంది. ప్రపంచ సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేస్తుంది.
- మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, లాప్‌టాప్‌లు, ఆటోమోటివ్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇతర డివైస్‌ల తయారీ వంటి కీలక రంగాలకు మద్దతు ఇవ్వడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుంది.
- ఇది భారత సెమీ కండక్టర్ వ్యవస్థను ఉత్తేజితం చేయడంతో పాటు ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ వంటి రంగాలకు ప్రోత్సాహకంగా ఉంటుంది.
- ఇంజనీర్లు, టెక్నీషియన్లు, వృత్తి నిపుణులకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ వ్యవస్థకు మద్దతుగా నిలిచే రంగాల్లో కూడా వృద్ధిని ఇది ఉత్తేజితం చేస్తుంది.
- దేశంలో శక్తిమంతమైన, స్వయం-సమృద్ధ ఎలక్ట్రానిక్ వ్యవస్థ నిర్మాణంలో ఈ ప్రాజెక్టు పెద్ద అడుగు అవుతుంది.

## ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌కు చెందిన తొలి ఎటిఎంపి గుజరాత్‌లో ప్రారంభం

- గుజరాత్‌లోని సనంద్ ఎటిఎంపి (అసెంబ్లీ, టెస్టింగ్, తయారీ, ప్యాకేజింగ్) ప్లాంట్ నుంచి పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో తయారైన తొలి సెమీ కండక్టర్ మెమరీ మాడ్యూల్ వాణిజ్యపరమైన ఉత్పత్తి, రవాణా ప్రారంభమయింది. ప్రపంచ సెమీ కండక్టర్ విలువ ఆధారిత వ్యవస్థలో భారతదేశం స్థానం మరింత బలోపేతం అయ్యే దిశగా ఇది ఒక పెద్ద విజయం.
- ఇండియా సెమీ కండక్టర్ మిషన్ కింద ఆమోదించిన తొలి ప్రతిపాదన ఇది. సనంద్ ప్రాజెక్టుకు 2023 సెప్టెంబరులో శంకుస్థాపన చేశారు.
- ప్రాజెక్టుకు ఆమోదం లభించగానే రూ.22,500 కోట్ల పెట్టుబడితో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయింది. దేశంలో వ్యూహాత్మకమైన సెమీ కండక్టర్ పెట్టుబడులు ప్రోత్సహించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.
- సనంద్ ప్లాంట్ గనుక పూర్తి స్థాయిలో పని ప్రారంభించినట్టయితే సుమారు 5,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన క్లీన్‌రూమ్ ప్రదేశం అందుబాటులోకి వస్తుంది. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటైన అతి పెద్ద క్లీన్‌రూమ్‌లలో ఇది ఒకటిగా నిలుస్తుంది.

కండక్టర్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సందర్భంగా పిఎం మోదీ మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్లో ఇండియా సెమీ కండక్టర్ 2.0ను ప్రకటించిన విషయం గుర్తు చేశారు. ఉత్పత్తి పెరిగిన కొద్ది దేశంలో తయారయ్యే విడి భాగాలు, వస్తువులకు డిమాండు పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యం.

**తమిళనాడు, పుదుచ్చేరిలకు రూ.7,100 కోట్ల ప్రాజెక్టులు**

# దృఢమైన మౌలిక వసతులతో... జీవన ప్రమాణాల మెరుగుదల




***సాధికారత కలిగిన యువత, బలీయమైన శ్రామిక శక్తి, అద్భుతమైన రవాణా సదుపాయాలు.. వంటి మౌలిక వసతులపై పెట్టుబడులు ఒక దేశ అభివృద్ధికి అత్యంత ప్రధానమైన ప్రేరక శక్తులు అని చెప్పవచ్చు. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరంతరం అత్యాధునిక మౌలిక వసతులను నిర్మిస్తూ వస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మౌలిక వసతులపై 12 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. మౌలిక వసతులపై అధిక పెట్టుబడులు పెట్టడం అంటే రహదారులు, నీటి సరఫరా వ్యవస్థలు, తీర ప్రాంత మౌలిక వసతులు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణం... ఇవి ప్రజల జీవితాలను మరింత సులభతరం చేస్తాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చి 1న మదురైలో 4,400 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. పుదుచ్చేరిలో రూ.2,700 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు.***

2047 నాటికి వికసిత్ భారత్ సాధించేందుకు దేశాన్ని సిద్ధం చేయడంలో నిబద్ధత కలిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మార్చి 1వ తేదీన తమిళనాడులోని మదురైలో 4,400 కోట్ల రూపాయలకుపైగా విలువైన వివిధ మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పుదుచ్చేరిలో మౌలిక వసతులను బలోపేతం, పౌర మౌలిక సౌకర్యాల విస్తరణ, పారిశ్రామిక పురోగతిని వేగవంతం చేయడం, విద్య, ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలు, సుస్థిరాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా అనేక ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేసి, మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. మదురై, పుదుచ్చేరిలో జరిగిన సమావేశాల్లో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మదురైలో జరుగుతున్న మౌలిక వసతుల పనులపై మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టులు అనుసంధానాన్ని మెరుగుపరచి తమిళనాడు ప్రజలకు గణనీయమైన లబ్ధిని చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మదురైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ, నాణ్యతతో కూడిన మౌలిక వసతుల నిర్మాణం చేపట్టడం అంటే ప్రజలకు సాధికారత కలిగించడంగా పేర్కొన్నారు. గత దశాబ్దంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడులో రహదారులపై భారీగా పెట్టుబడులు పెట్టి, ప్రయాణికుల, రవాణా సౌకర్యాలను సులభతరం చేయడంతో పాటు, వ్యవసాయ, సముద్ర ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసింది. గత పది

*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## ప్రధాని పుదుచ్చేరిలో ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు

- పీఎం ఈ-బస్ సేవ కింద ఈ-బస్ కార్యకలాపాల ప్రారంభం.
- కాలువలు, నీటి సరఫరా రంగాల్లో పుదుచ్చేరి ప్రభుత్వ పథకాల ప్రారంభం.
- కరైకాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డా. ఏపీజే అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ బ్లాక్, గంగా హాస్టల్ ప్రారంభం, జిప్మర్‌లోని ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం ఆధునీకరణ, అలాగే పుదుచ్చేరి విశ్వవిద్యాలయంలో కొత్త భవనాలు, హాస్టళ్ల ప్రారంభం.
- 750 ఎకరాల కరాసూర్-సేదరాపేట పారిశ్రామిక వాడను జాతికి అంకితం చేయడం.
- ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద 41 గ్రామీణ రహదారుల నిర్మాణానికి, పుదుచ్చేరిలో వారసత్వ పట్టణ అభివృద్ధికి, మిష్టి పథకం కింద మడ అడవుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయడం.

## ఎస్ఏఎస్‌సీఐ(సాస్కి) పథకంలో చేరిన పుదుచ్చేరి

స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి) కింద పట్టణ రహదారులు, మురుగు నీటి వ్యవస్థ, ప్రజా భవనాలు, విద్యార్థి వసతి గృహాలు, క్రీడా సదుపాయాలు వంటి కీలక రంగాల్లో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. మొదట రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన సాస్కి పథకంలో కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిని చేర్చేందుకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

## తమిళనాడులో వేగవంతమైన అభివృద్ధి

- 2014 నుండి తమిళనాడులో 4వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరిగింది.
- ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే బడ్జెట్ దాదాపు తొమ్మిది రెట్లు పెరిగింది.
- 2009 నుండి 2014 మధ్య సగటు వార్షిక బడ్జెట్ కేటాయింపు కేవలం 880 కోట్లు మాత్రమే కాగా, 2026-27లో అది 7,600 కోట్లకు పెంచారు.
- రాష్ట్రంలో 1,300 కిలోమీటర్లకు పైగా కొత్త రైల్వే పట్టాలు వేశారు. అలాగే విద్యుదీకరణ లక్ష్యం 97 శాతం వరకు సాధించింది.
- భారతదేశపు మొదటి వర్టికల్ బ్రిడ్జ్ అయిన కొత్త పాంబన్ వంతెనను గతేడాది ప్రారంభించారు.
- ప్రస్తుతం తమిళనాడు ప్రజలకు తొమ్మిది వందే భారత్, తొమ్మిది అమృత్ భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయి. వీటి బోగీలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో తయారవుతున్నాయి.
- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రాష్ట్రంలోని 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.
- గత దశాబ్దంలో తమిళనాడుకు మౌలిక వసతుల నిధులు మూడు రెట్లు పెరిగాయి.

## తమిళనాడులో ప్రధాన ప్రాజెక్టులు

- ఎన్‌హెచ్-332ఏ లోని మరక్కానం-పుదుచ్చేరి భాగం ఎన్‌హెచ్-87లోని పరమకుడి-రామనాథపురం భాగాన్ని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేశారు.
- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 8 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసి ప్రారంభించారు. అవి, మోరప్పూర్, బొమ్మిడి, శ్రీవిల్లిపుత్తూర్, షోలవందన్, మనప్పరై, పోలాచ్చి జంక్షన్, కారైకుడి జంక్షన్, తిరువారూర్ జంక్షన్
- చెన్నై బీచ్-చెన్నై ఎగ్మోర్ నాల్గవ రైల్వే లైన్ జాతికి అంకితం చేశారు.
- కుంభకోణం, యేర్కాడ్, వెల్లూరులో 3 కొత్త ఆల్ ఇండియా రేడియో ఎఫ్ఎం రిలే ట్రాన్స్‌మిటర్లు ప్రారంభించారు.

2026-27 ఆర్థిక సంవత్సరంలో బెంగళూరు-చెన్నై, చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ప్రతిపాదించారు. తమిళనాడును రేర్ ఎర్త్ కారిడార్‌లో చేర్చారు, ఇది ఆధునిక తయారీ, పరిశోధన, సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

సంవత్సరాల్లో భారతీయ రైల్వేలు ఆధునిక, సమర్థవంతమైన, ప్రజా కేంద్రీకృత రవాణా వ్యవస్థగా రూపాంతరం చెందాయి. కేంద్ర బడ్జెట్ తమిళనాడును అరుదైన ఖనిజాల కారిడార్‌లో భాగంగా చేర్చింది. ఇది అధునాతన తయారీ, పరిశోధన, సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించడం ద్వారా తమిళనాడును అభివృద్ధి చేయడమే ప్రభుత్వ సంపూర్ణ లక్ష్యం.

# నమో భారత్ విస్తరణ

## సౌకర్యవంతమైన, సులభతరమైన ప్రయాణం

***కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు హై-స్పీడ్ రవాణా సౌకర్యాన్ని అందించడానికి, ట్రాఫిక్ రద్దీ తగ్గించి, కాలుష్యం నుంచి విముక్తి కల్పించడానికి, సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాలను అందించడానికి కట్టుబడి ఉంది. అందువల్లే ఈరోజు దేశంలో నమో భారత్, వందే భారత్ వంటి ఆధునిక సెమీ-హై-స్పీడ్ రైళ్లు నడుస్తున్నాయి. గత 11 సంవత్సరాల్లో మెట్రో దేశవ్యాప్తంగా అనేక నగరాలకు విస్తరించింది. ఈ లక్ష్యంతోనే ఫిబ్రవరి 22న మీరట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా నమో భారత్ రాపిడ్ రైల్‌తో పాటు మెట్రో సేవలను ప్రారంభించారు.***

2014కి ముందు భారతదేశంలో మెట్రో విస్తరణ చాలా మందగమనంగా ఉండేది. ఆ సమయంలో మెట్రో కేవలం ఐదు నగరాల్లో మాత్రమే నడుస్తుండేది. ఈరోజు దేశవ్యాప్తంగా 25కి పైగా నగరాల్లో మెట్రో నెట్‌వర్క్ పనిచేస్తోంది. ఇది ప్రపంచంలో మూడవ అతిపెద్ద నెట్‌వర్క్‌గా మారింది. మీరట్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని మరెన్నో నగరాల్లో మెట్రో పనులు కొనసాగుతున్నాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగిస్తూ,, దేశంలో తొలిసారిగా నమో భారత్ ఎక్స్‌ప్రెస్, మెట్రో రైలు ఒకే స్టేషన్‌లో, ఒకే ట్రాక్‌పై నడుస్తాయని తెలిపారు. అంటే అదే ప్లాట్‌ఫారమ్ నుండి నగరంలో ప్రయాణించవచ్చు, అదే స్టేషన్ నుండి నేరుగా ఢిల్లీకి కూడా ప్రయాణించవచ్చు.

ఆధునిక మౌలిక వసతులపై ఖర్చు చేస్తున్న డబ్బు ప్రజల ఖర్చులను తగ్గించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ దీనికి ఒక ప్రధాన ఉదాహరణగా చెప్పవచ్చు. ఇక్కడ కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రత్యేకమైన రవాణా కారిడార్లు నిర్మిస్తున్నారు. జేవర్‌లో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యినప్పుడు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తరువాత కొత్త పరిశ్రమలు ఏర్పాటయి మరింత ఉపాధిని సృష్టిస్తాయి. ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ శ్రమకు, సృజనాత్మకతకు నిలయమని చెప్పారు.




ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## మీరట్ మెట్రో, నమో భారత్ రైలు ప్రారంభం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌లో మీరట్ మెట్రో, నమో భారత్ రైళ్లను ప్రారంభించారు. అక్కడి నుంచి ఆయన మెట్రో ద్వారా మీరట్ సౌత్ స్టేషన్ వరకు ప్రయాణించారు. ఈ సమయంలో ఆయన వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థులు, ఇతర ప్రయాణికులతో సంభాషించారు. ప్రధాన మంత్రి మోదీ మీరట్‌లో సుమారు 12,930 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులు పట్టణ రవాణా వ్యవస్థను అభివృద్ధిపర్చి పౌరుల జీవితాన్ని సులభతరం చేయనున్నాయి.



> ఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తామో దానిని పూర్తి చేయడానికి రేయింబవళ్లు పనిచేయడం మా పని సంస్కృతి. అందుకే గతంలో మాదిరిగా ప్రాజెక్టులు ఇక ఆలస్యం అవ్వడం.. లేదంటే నిలిచిపోవడం జరగదు.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

## ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్ జాతికి అంకితం

**82** కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు.

- భారతదేశ మొదటి నమో భారత్ ప్రాంతీయ వేగవంతమైన రవాణా వ్యవస్థ (ఆర్ఆర్‌టీఎస్)లో మిగిలిన భాగాలు కూడా ప్రారంభించారు. ఇందులో ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్, న్యూ అశోక్ నగర్ మధ్య 5 కిలోమీటర్ల విభాగం, అలాగే ఉత్తరప్రదేశ్‌లోని దక్షిణ మీరట్, మోదిపురం మధ్య 21 కిలోమీటర్ల విభాగం ఉన్నాయి.
- గంటకు 180 కిలోమీటర్ల వేగంతో నడిచే నమో భారత్ దేశంలోని తొలి ప్రాంతీయ వేగవంతమైన రవాణా వ్యవస్థ.
- నమో భారత్ సహిబాబాద్, ఘాజియాబాద్, మోదీనగర్, మీరట్ వంటి ప్రధాన పట్టణాలను ఢిల్లీతో మరింత వేగంగా అనుసంధానిస్తుంది.
- ఈ కారిడార్ ప్రారంభ స్టేషన్ అయిన ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్ నమో భారత్ ప్రారంభించిన నాలుగు స్టేషన్లలో ఒకటి.
- ఇది ఒక ముఖ్యమైన బహుళ రవాణా కేంద్రంగా వ్యూహాత్మకంగా ఏర్పాటు చేశారు. దీని ద్వారా హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్, ఢిల్లీ మెట్రో పింక్ లైన్, వీర్ హకీకత్ రాయ్ ఐఎస్‌బీటీ, రింగ్ రోడ్‌కు సులభంగా చేరుకోవచ్చు.
- ప్రారంభించాల్సిన ఇతర మూడు నమో భారత్ స్టేషన్లు మీరట్‌లోని శతాబ్ది నగర్, బేగంపుల్, మోదిపురం.

## దక్షిణ మీరట్-మోదిపురం మధ్య మీరట్ మెట్రో సేవ ప్రారంభం

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దక్షిణ మీరట్, మోదిపురం మధ్య మీరట్ మెట్రో సేవను కూడా ప్రారంభించారు. ఇది నమో భారత్‌తో అదే మౌలిక వసతులపై నడుస్తుంది.
- దేశంలో ఈ రకమైన తొలి ప్రయత్నం ఇదే. మీరట్ మెట్రో భారతదేశంలోని అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా ఉంటుంది. దీని గరిష్ట వేగం సుమారు గంటకు 120 కిలోమీటర్లు.
- అన్ని స్టేషన్లను కలుపుకొని మొత్తం దూరాన్ని మెట్రో కేవలం 30 నిమిషాల్లో పూర్తిచేస్తుంది.
- ఒకే మౌలిక వసతులపై నడిచే నమో భారత్, మీరట్ మెట్రో వేగవంతమైన అంతర్-పట్టణ ప్రయాణాన్ని, సులభమైన అంతర్-నగర రవాణాను సులభతరం చేస్తాయి. ఇది పట్టణ, ప్రాంతీయ రవాణాకు ఒక కొత్త ఉదాహరణగా నిలుస్తుంది.
- రహదారి ట్రాఫిక్ రద్దీ తగ్గి, వాహనాల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు కూడా తగ్గుతాయి.

అక్కడి అన్నదాతలు, పాడి రైతులు, చిన్న, సూక్ష్మ వ్యాపారులు, నేత కార్మికులు, కళాకారులు అందరూ వారసత్వం, అభివృద్ధి అనే మంత్రాన్ని ఆచరిస్తున్నారు. భారతదేశం బలపడుతున్న కొద్దీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ శ్రామికులు, కళాకారులు దాని ప్రయోజనాలను పొందుతున్నారు.

# బడ్జెట్ వెబినార్

## పెద్ద లక్ష్యాల సాధన దిశగా ఒక ముందడుగు

***బడ్జెట్ తదనంతరం ప్రతి సంవత్సరం నిర్వహించే వెబినార్లు కేవలం ఆలోచనలు పంచుకోవడం వరకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక సమర్థవంతమైన మేధోమథన వేదికగా కూడా మారాయి. ప్రజల అనుభవాలు, వాస్తవిక సవాళ్ల ఆధారంగా సూచనలు అందించి, ఆర్థిక వ్యూహాలను మెరుగుపరచడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఇవి సహాయపడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 27, మార్చి 3 తేదీల్లో వరుసగా "వికసిత భారత్ దిశగా సాంకేతిక సంస్కరణలు,ఆర్థిక సహకారం", "ఆర్థిక వృద్ధిని నిలబెట్టుకోవడం, బలోపేతం చేయడం" అనే అంశాలపై నిర్వహించిన బడ్జెట్ వెబినార్లలో ప్రసంగించారు.***



గత దశాబ్దంలో భారత్ అసాధారణమైన స్థిరమైన శక్తిని చూపింది. ఇది యాదృచ్ఛికంగా జరిగిందేమీ కాదు. ఇది నమ్మకంతో నడిపించిన సంస్కరణల ఫలితం. కేంద్రం ప్రభుత్వ ప్రక్రియలను సులభతరం చేసి, వ్యాపారం చేయడానికి అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేసింది. సాంకేతికత ఆధారిత పరిపాలనను విస్తరించింది. సంస్థలను బలోపేతం చేసింది. నేడు దేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై శరవేగంగా ముందుకు సాగుతోంది. "వికసిత భారత్ దిశగా సాంకేతిక సంస్కరణలు,ఆర్థిక సహకారం" అనే వెబినార్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈ వేగాన్ని కొనసాగించాలంటే విధాన ఉద్దేశాలపై మాత్రమే కాకుండా అమలు నాణ్యతపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంస్కరణలను ప్రకటనల ఆధారంగా కాకుండా, భూమిపై వాటి ప్రభావం ఆధారంగా అంచనా వేయాలన్నారు. కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చైన్, డేటా అనలైటిక్స్ విస్తృత వినియోగం ద్వారా పారదర్శకత, వేగం, బాధ్యతను పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే ఫిర్యాదు పరిష్కార వ్యవస్థల ద్వారా దాని ప్రభావాన్ని నిరంతరం పర్యవేక్షించాలి.

గత దశాబ్దంలో మౌలిక వసతులపై బలమైన దృష్టి పెట్టడం జరిగింది. రహదారుల నిర్మాణం, రైల్వేలు, పోర్టులు, డిజిటల్ నెట్‌వర్క్‌లు, విద్యుత్ వ్యవస్థలు వంటి స్పష్టమైన ఆస్తులను నిర్మించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. వెబినార్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "ఈ బడ్జెట్ కల్పించిన కొత్త అవకాశాలను అందరూ ఉపయోగించుకోవాలని భాగస్వాములను, ఆర్థిక సంస్థలు, మార్కెట్లు, పరిశ్రమలు, నిపుణులు, ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తున్నాను. మీ భాగస్వామ్యం అమలును మెరుగుపరుస్తుంది, అలాగే మీ అభిప్రాయాలు, మద్దతు మంచి ఫలితాలకు దారి తీస్తాయి" అని



## బడ్జెట్ అనంతర వెబినార్లు ముఖ్యమైనవి

**తరచుగా బడ్జెట్‌ను వివిధ ప్రమాణాల ఆధారంగా విశ్లేషిస్తారు. కొన్ని సందర్భాల్లో చర్చ స్టాక్ మార్కెట్ హెచ్చు తగ్గులపై కేంద్రీకృతమవుతుంది. మరికొన్ని సందర్భాల్లో ఆదాయపు పన్ను ప్రతిపాదనలపై దృష్టి సారిస్తుంది. నిజానికి జాతీయ బడ్జెట్ స్వల్పకాలిక వ్యాపార పత్రం కాదు. ఇది విధానాల రోడ్‌మ్యాప్. అందువల్ల బడ్జెట్ ప్రభావాన్ని స్పష్టమైన ప్రమాణాలపై అంచనా వేయాలి. మౌలిక సదుపాయాలను విస్తరించే విధానాలు, రుణాల ప్రవాహాన్ని సులభతరం చేసే చర్యలు, వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని మెరుగుపరచడం. బడ్జెట్ నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక బలాన్ని అందిస్తాయి. ముఖ్యంగా, ఏ బడ్జెట్‌నైనా వేరుగా చూడకూడదు. ప్రతి బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యం వైపు అడుగు, దేశ లక్ష్యం 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మించడం. ప్రతి సంస్కరణ, ప్రతి కేటాయింపు, ప్రతి మార్పును ఈ దీర్ఘ ప్రయాణంలో భాగంగా చూడాలి.**


## బడ్జెట్ అనంతర వెబినార్‌లోని కొన్ని ముఖ్యాంశాలు...

- వెబినార్‌లో ప్రజా మూలధన వ్యయ పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బ్యాంకింగ్ రంగ సంస్కరణలు, ఆర్థిక రంగ నిర్మాణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది.
- పన్ను సంస్కరణల ద్వారా పౌరుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడం, మూలధన మార్కెట్లను బలోపేతం చేయడంపై విస్తృత చర్చ జరిగింది.
- గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం, పాల్గొనేవారి అభిప్రాయాలను సేకరించడం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రకటనలను బలంగా అమలు చేయడం ఈ వెబినార్ లక్ష్యం.
- ఈ వెబినార్‌లో పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, మార్కెట్ నిపుణలు, ప్రభుత్వం, పరిశ్రమ నియంత్రణ సంస్థలు, విద్యారంగ ప్రతినిధులు పాల్గొని బడ్జెట్ కీలక ప్రకటనలను సమర్థవంతంగా అమలు చేసే మార్గాలపై చర్చించారు.

**విదేశీ పెట్టుబడి విధాన వ్యవస్థను మేము మరింత సులభతరం చేస్తున్నాం. వ్యవస్థను మరింత అంచనా వేయదగినదిగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం మా ప్రయత్నం. దీర్ఘకాలిక ఆర్థిక వనరులను మెరుగుపరచడం, బాండ్ మార్కెట్‌ను మరింత చురుకుగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నాం.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*(ఫిబ్రవరి 28న జరిగిన బడ్జెట్ వెబినార్‌లో)*



**భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. మనకు విస్తృత అవకాశాల ద్వారాలు తెరుచుకున్నాయి. అందువల్ల నాణ్యత విషయంలో ఎప్పటికీ రాజీ పడకపోవడం మన బాధ్యత.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*(మార్చి 3న జరిగిన బడ్జెట్ వెబినార్‌లో)*

ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

అన్నారు. మనమందరం సంస్కరణలు ఆహ్వానిద్దాం, అభివృద్ధి చెందుదాం, వికసిత భారత్ అనే స్వప్నాన్ని త్వరగా సాకారం చేసే భవిష్యత్తును నిర్మిద్దాం."

మార్చి 3న జరిగిన " ఆర్థిక వృద్ధిని నిలబెట్టుకోవడం, బలోపేతం చేయడం" అంశంపై నిర్వహించిన బడ్జెట్ వెబినార్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, నేడు ప్రపంచమంతా విశ్వసనీయమైన, స్థిరమైన తయారీ భాగస్వామి కోసం చూస్తోందని అన్నారు. ఈ పాత్రను బలంగా పోషించే అవకాశం భారత్‌కు ఉందన్నారు.

# భారత సముద్ర రంగ విప్లవానికి నూతన శక్తి

*భారత దేశ మొత్తం వాణిజ్యంలో పరిమాణం పరంగా చూస్తే.. దాదాపు 95 శాతం, విలువ పరంగా సుమారు 70% ఇప్పటికీ సముద్ర మార్గాల ద్వారానే సాగుతోంది. సముద్రం భారత వాణిజ్యానికి జీవనాడిగా ఉన్నదని సూచిస్తుంది. ఈ వ్యాపారాన్ని బలోపేతం చేయడానికి ప్రారంభించిన సాగర్‌మాల కార్యక్రమం... మారిటైం అమృత్ కాల్ విజన్ 2047, మారిటైం ఇండియా విజన్ 2030లో కీలక స్థంభంగా ఉంది. ఈ మార్చి 25వ తేదీ నాటికి సాగర్‌మాల కార్యక్రమానికి పదకొండేళ్లు పూర్తికానున్నాయి. ఇప్పటివరకు ఈ కార్యక్రమం కింద 280 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పోర్ట్ అభివృద్ధి, అనుసంధానం బలోపేతం అయ్యాయి...*

2047 నాటికి ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యాలను సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చొరవలు తీసుకోవడంతో పాటు, వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది. భవిష్యత్తు అభివృద్ధిలో భాగంగా భారత్ 7,500 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతాన్ని, 14,500 కిలోమీటర్ల యానానుకూల జలమార్గాలను అవకాశాల వేదికగా మారుస్తోంది. అంతర్జాతీయ సముద్ర శక్తిగా ఎదగడానికి భారత్ బలమైన సముద్ర వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేస్తోంది. ఈ లక్ష్యంతో భారత రవాణా వ్యయాలను తగ్గించడం, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం, ఉపాధి సృష్టి ద్వారా తీరప్రాంత ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం కోసం మారిటైం అమృత్ కాల్ విజన్ 2047, మారిటైం ఇండియా విజన్ 2030 లను ప్రవేశపెట్టారు. ఈ ప్రధాన లక్ష్యాలకు కేంద్ర మంత్రివర్గం మార్చి 25, 2015న ఆమోదించిన సాగరమాల దార్శనికత, సంస్థాగత వ్యవస్థ అమలు చేస్తున్నాయి. 2016 ఏప్రిల్ 14న జరిగిన మారిటైం ఇండియా సమ్మిట్ 2016లో ఈ రంగంలో అంతర్జాతీయ పెట్టుబడులపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "ఇది భారత్‌కు వచ్చేందుకు సరైన సమయం. సముద్ర మార్గం ద్వారా రావడం ఇంకా మంచిది. భారత నౌకలు దీర్ఘ ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ అవకాశాన్ని కోల్పోవద్దు" అని అన్నారు. మారిటైం విజన్ 2030 ఆధారంగా మారిటైం అమృత్ కాల్ విజన్ 2047 సంవత్సరానికి 4 మిలియన్ జీఆర్‌టీ నౌకా నిర్మాణ సామర్థ్యం, పోర్ట్ నిర్వహణలో సంవత్సరానికి 10 బిలియన్ మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించింది.2047 నాటికి



## ఐదు స్తంభాలు

**ఓడరేవు ఆధునీకరణ**

రూ.2.91 లక్షల కోట్ల విలువైన 234 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి, 103 పూర్తయ్యాయి. 230 ఎంటీపీఏ సామర్థ్యం జోడించారు

**ఓడరేవు అనుసంధానత**

రూ.2.79 లక్షల కోట్ల విలువైన 279 ప్రాజెక్టులపై పనులు జరుగుతున్నాయి. 92 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పోర్టు కనెక్టివిటీని 1,500 కిలోమీటర్లు పెంచారు.

**ఓడరేవు ఆధారిత పారిశ్రామికీకరణ**

రూ.55,000 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులపై పనులు జరుగుతున్నాయి. 9 పూర్తయ్యాయి

**కోస్టల్ కమ్యూనిటీ అభివృద్ధి**

రూ.26,000 కోట్ల విలువైన 310 ప్రాజెక్టుల నిర్మాణం. 30,000 మందికి పైగా మత్స్యకారులు ప్రయోజనం పొందారు. తీరప్రాంత మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి.

**కోస్టల్ షిప్పింగ్, దేశీయ జలమార్గాలు**

119 ప్రాజెక్టుల కోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రూ.10,000 కోట్లు కేటాయించారు.

### రోడ్డు, రైలు ప్రాజెక్టులు

సాగర్‌మాల కార్యక్రమం పేరుతో ఉన్నప్పటికీ, ఇందులో 272 రహదారి, రైల్వే అనుసంధానత ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. వీటిలో 74 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 67 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. 131 వివిధ దశల్లో ఉన్నాయి.

### 128 ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం

ఫిబ్రవరి 2026 వరకు సాగర్‌మాల కార్యక్రమం కింద మొత్తం రూ.8,936 కోట్ల వ్యయంతో 128 ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం ఆమోదించబడింది. వీటిలో 78 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రూ.3,581 కోట్ల విలువైన 50 ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయి.

భారత్‌ను ప్రపంచంలో ఉత్తమ ఐదు నౌకా నిర్మాణ దేశాలలో ఒకటిగా నిలపడం లక్ష్యం. ఈ లక్ష్యాలను సాధించడంలో సాగర్‌మాల కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది.

సాగర్‌మాల కార్యక్రమం కింద సుమారు రూ.5.79 లక్షల కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 839 ప్రాజెక్టులను గుర్తించారు. వీటిలో మొత్తం రూ.2.42 లక్షల కోట్ల వ్యయంతో 119 ప్రాజెక్టులు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అమలు చేస్తున్నారు. సుమారు రూ.1.42 లక్షల కోట్ల పెట్టుబడితో 280 సాగర్‌మాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రూ.1.62 లక్షల కోట్ల విలువైన 209 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. రూ.2.75 లక్షల కోట్ల విలువైన 350 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. సాగర్‌మాల ద్వారా భారత నౌకాశ్రయాల కార్యకలాపాల వేగం పెరిగింది. తీర ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించింది. అంతర్గత జలమార్గాలను పునరుద్ధరించారు. గ్లోబల్ లాజిస్టిక్స్ ర్యాంకింగ్స్ మెరుగుపడ్డాయి. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం తీర రవాణా ఒక దశాబ్దంలో 118 శాతం పెరిగింది. రో-పాక్స్ ఫెర్రీలు 40 లక్షలకుపైగా ప్రయాణికులను తరలించాయి. అంతర్గత జలమార్గాల ద్వారా సరుకు రవాణా 700 శాతం పెరిగింది. ప్రపంచంలోని ఉత్తమ 100 పోర్టులలో తొమ్మిది భారత పోర్టులు ఉన్నాయి. విశాఖపట్నం నౌకాశ్రయం ఉత్తమ 20 కంటైనర్ పోర్టులలో ఒకటిగా నిలిచింది. కీలక ప్రమాణాలలో భారత పోర్టులు ఇప్పుడు అభివృద్ధి చెందిన సముద్ర దేశాలను మించిపోతున్నాయి.

**మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, ఉద్యోగ సృష్టిలో... సాగరమాల**

సాగర్‌మాల అన్ని విభాగాలు కలిసి తీర ప్రాంత సముదాయాల కోసం డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, అంతర్గత జల రవాణా అభివృద్ధి, ఎగుమతి-దిగుమతి వాణిజ్య పోటీ సామర్థ్యాన్ని పెంచే పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నాయి. బహుముఖ లాజిస్టిక్స్ పార్కులు, నౌక మరమ్మత్తు క్లస్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన కేంద్రాలు వంటి సహాయక పరిశ్రమలను ఇది ప్రోత్సహిస్తుంది. ఇది ఆర్థికంగా బలమైన ప్రభావాన్ని చూపుతూ జీవనోపాధిని మెరుగుపరుస్తాయి. ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడతాయి. సముద్ర రంగ పోటీ సామర్థ్యాన్ని పెంచుతాయి. మారిటైం అమృత్ కాల్ విజన్ ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశ లక్ష్యాలను సాధించడంలో తోడ్పాటును అందిస్తుంది.



రాష్ట్రపతి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# జాతి పట్ల అచంచలమైన అంకితభావానికి చిహ్నం
## చక్రవర్తి రాజగోపాలాచారి జీవితం

***ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట నుండి ఐదు ప్రధాన సూత్రాలను వివరించారు. వాటిలో ఒకటి బానిస మనస్తత్వ భావాల నుండి విముక్తి. అందుకే నేడు దేశం బానిసత్వానికి సూచికలైన చిహ్నాలను వదిలి, భారతీయ సంస్కృతికి సంబంధించిన చిహ్నాలను స్వీకరించడం ప్రారంభించింది. ఈ దిశగా రాష్ట్రపతి భవన్ కూడా ఒక ముఖ్యమైన అడుగు వేసి ఫిబ్రవరి 23వ తేదీన 'రాజాజీ ఉత్సవ్'ను నిర్వహించింది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత తొలి భారతీయ గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి విగ్రహాన్ని రాష్ట్రపతి భవన్ కేంద్ర ప్రాంగణంలో ఆవిష్కరించారు...***

స్వతంత్ర భారత తొలి భారతీయ గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి అధికారాన్ని పదవిగా కాక సేవగా భావించిన నాయకుల్లో ఒకరు. ప్రజా జీవితంలో ఆయన ప్రవర్తన, స్వీయ నియంత్రణ, స్వతంత్ర ఆలోచనలు దేశానికి నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం అనంతరం కూడా రాష్ట్రపతి భవన్‌లో బ్రిటిష్ పరిపాలకుల విగ్రహాలు కొనసాగాయి. కానీ దేశ గొప్ప నాయకులకు, మహానుభావులకు స్థానం లభించలేదు. బ్రిటిష్ శిల్పి ఎడ్విన్ ల్యూటెన్స్ విగ్రహం కూడా రాష్ట్రపతి భవన్‌లో ఉండేది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించి ప్రజాదరణ పొందిన రాజాజీగా ప్రసిద్ధి చెందిన సి. రాజగోపాలాచారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీనిని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజాజీ గవర్నమెంట్ హౌస్‌కి (ప్రస్తుత రాష్ట్రపతి భవన్) వచ్చినప్పుడు తన గదిలో రామకృష్ణ పరమహంస, మహాత్మా గాంధీ చిత్రాలను నెలకొల్పారని చెప్పారు. రాజాజీ ఆలోచనలు, చర్యలు భారతీయ చైతన్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. భారతీయులందరితో, ముఖ్యంగా బలహీన వర్గాలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తాయి. రాష్ట్రపతి మాట్లాడుతూ రాష్ట్రపతి భవన్‌ను "రాష్ట్ర్ కా భవన్"(దేశ భవనం) అని పేర్కొంటూ, ఇది దేశ పౌరులందరికీ చెందిందని తెలిపారు.

రాష్ట్రపతి భవన్, షిమ్లా, హైదరాబాద్, డెహ్రాడూన్‌లోని ఇతర రాష్ట్రపతి నివాస సముదాయాలు



## రాష్ట్రపతి భవన్‌లో రాజాజీ ఉత్సవ్

- రాజాజీ జీవితం, కృషి పై ఏర్పాటు చేసిన ఫోటోలు, లిఖిత పత్రాలను రాష్ట్రపతి ఆవిష్కరించారు. పుస్తక ప్రదర్శనను సందర్శించారు. రాజాజీ జీవితంపై రూపొందించిన ఒక చిత్రాన్ని కూడా ప్రదర్శించారు.
- ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి, ఇతర ప్రముఖులు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఆస్వాదించారు.

### బానిస మనస్తత్వం నుండి విముక్తి

అశోక మండపం సమీపంలోని మెట్ల వద్ద, మహాత్మా గాంధీ విగ్రహానికి ఎదురుగా ఉన్న ఎడ్విన్ ల్యూటెన్స్ విగ్రహం స్థానంలో సి. రాజగోపాలాచారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ చర్య వలస పాలన మనస్తత్వానికి చెందిన ఆనవాళ్లను తొలగించడం, భారత సమృద్ధమైన సంస్కృతి, వారసత్వం, శాశ్వత సంప్రదాయాలను గర్వంగా స్వీకరించడం కోసం తీసుకుంటున్న చర్యలలో ఒక భాగం.

### ...రాష్ట్రపతి భవన్ పరిధిలో రాజాజీ వ్యవసాయం

బ్రిటిష్ పాలనలో భారత ప్రజలు కరువు, వర్షాభావం వంటి అనేక విపత్తులను ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా పౌరులు ఆహార కొరతతో బాధపడ్డారు. తన దేశ ప్రజల పట్ల కరుణతో, రైతులకు ప్రేరణ కలిగించేందుకు బహుముఖ ప్రతిభ కలిగిన రాజాజీ రాష్ట్రపతి భవన్ పరిధిలోనే పంటలు పండించేందుకు వ్యవసాయం ప్రారంభించారు. స్వయంగా పొలాలను దున్ని ఒక ప్రేరణాత్మక ఉదాహరణను చూపించారు. ఇవే కాకుండా, చట్టం, స్వాతంత్ర్య పోరాటం, సామాజిక, ఆర్థిక సంస్కరణలు, ప్రాచీన భారత గ్రంథాలు, తమిళ, ఇంగ్లీష్ రచనలు, కవిత్వం, సంగీతం, రాజకీయాలు, పరిపాలన వంటి రంగాలలో ఆయన చేసిన కృషి ఈ రంగాలను సమృద్ధిగా చేసిందని చెప్పవచ్చు.

### సేవా భావాన్ని ప్రతిబింబిస్తున్న ప్రభుత్వ మార్పులు

రాజ్ భవన్ లోక్ భవన్‌గా మారింది. ప్రధాన మంత్రి కార్యాలయం సేవా తీర్థంగా మారింది. సెంట్రల్ సెక్రటేరియట్ కర్తవ్య భవన్‌గా రూపాంతరం చెందింది. వలస పాలన కాలం నాటి నేర చట్టాలు సవరించడం జరిగింది. ఇండియా గేట్ సమీపంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహం ప్రతిష్ఠించడం జరిగింది. నేషనల్ వార్ మెమోరియల్ నిర్మించారు. ఈ మార్పులు కేవలం ప్రతీకాత్మకమైనవి మాత్రమే కాదు.. ప్రభుత్వ సేవా భావానికి ప్రతిబింబాలు.

> **మన దేశ విధిని మార్చిన మహనీయులను గౌరవించాలనే భారత సంకల్పాన్ని, వలసవాద మనస్తత్వపు అవశేషాలను తుడిచిపెట్టాలనే దృఢ నిశ్చయాన్ని ప్రతిబింబించే ప్రశంసనీయమైన ప్రయత్నం ఇది. రాజాజీ గొప్ప పండితుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆలోచనాపరుడు, పరిపాలకుడు. ఆయన జీవితం నిష్కళంకత, మేధస్సు, దేశానికి అచంచలమైన నిబద్ధతకు ప్రతీక.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



భారత ప్రజాస్వామ్య సంప్రదాయాలు, సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకోవాలనుకునే ప్రతి ఒక్కరికి తెరవడం జరిగింది. గౌరవ రాష్ట్రపతి పేర్కొన్నట్లు, గతంలో భారత్‌ను దోచుకున్న బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల చిత్రాలు రాష్ట్రపతి భవన్ మార్గదారుల్లో ఉండేవి. ఇప్పుడు “పరమ్ వీర్ దీర్ఘా”గా పిలువబడే గ్యాలరీ పరమ్ వీర్ చక్ర పురస్కార గ్రహీతల చిత్రాలతో అలంకరించారు. భారతీయ శాస్త్రీయ భాషల్లో ఉన్న గ్రంథాలు, ప్రతుల్లో సేకరించబడిన మహత్తర జ్ఞాన సంప్రదాయాన్ని సంరక్షించేందుకు రాష్ట్రపతి భవన్‌లో గ్రంథ కుటీర్ స్థాపించారు.

“రాజాజీ ఉత్సవ్” సందర్భంగా ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ, రాజాజీ ఉత్సవ్‌ను జరుపుకోవడం ద్వారా వలస పాలన వారసత్వం నుండి విముక్తి దిశగా మరో మైలురాయిని సాధించామని అన్నారు. భారత్ వలస ప్రభావం నుండి విముక్తి పొందుతోంది. ఇది ఒకే ఒక్క సంఘటన కాదు.. పరిపాలన, చట్టం, విద్య, సంస్కృతి, జాతీయ గుర్తింపు రంగాలలో జరుగుతున్న నిరంతర మార్పు.



ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# నూతన అభివృద్ధి పథంలో రాజస్థాన్ పురోగతి

***రాజస్థాన్ రాష్ట్రంలో రహదారులు, విద్యుత్, నీరు, ఆరోగ్యం, విద్య వంటి ప్రతి రంగాన్ని బలోపేతం చేస్తూ అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎందుకంటే రాజస్థాన్ అభివృద్ధి చెందితే ఇక్కడి ప్రతి కుటుంబ జీవితం సుసంపన్నమవుతుంది. రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి, సుసంపన్న మార్గంలో ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సుమారు 17వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.***

మంచి రోడ్డు రవాణా మార్గాలు, ఆధునిక రైల్వే వ్యవస్థ, వైమానిక అనుసంధానత ప్రజా ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఆ ప్రాంత దశ, దిశను సైతం మారుస్తాయి. ప్రతి గ్రామానికి మంచి రహదారి సౌకర్యాలు ఉన్నప్పుడు రైతులు తమ పంటలను లాభదాయకమైన ధరలకు అమ్మగలుగుతారు. వ్యాపారులు తమ వస్తువులను సులభంగా ఎగుమతి చేయగలుగుతారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, పర్యాటకులు వచ్చినప్పుడు సహజంగానే హోటళ్లు, దాబాలు అభివృద్ధి చెందుతాయి, కచోరి, దాల్ బాటి వంటి వంటకాలు మరింత ప్రాచుర్యం పొందుతాయని అన్నారు. రాజస్థానీ కళాకారులు తయారు చేసిన వస్తువులు ఇక్కడ అమ్ముడవుతాయి. టాక్సీ డ్రైవర్లు అవకాశాలు పొందుతారు. పర్యాటక గైడ్‌లకు ఉపాధి లభిస్తుంది. అంటే ఒక పర్యాటకుడు అనేక కుటుంబాలకు జీవనోపాధిగా మారతాడు. ఈ ప్రయత్నాలలో భాగంగా ప్రభుత్వం రాజస్థాన్‌లో ఆధునిక అనుసంధానతపై దృష్టి సారిస్తోంది.

ప్రభుత్వం చేపడుతున్న నదుల అనుసంధాన కార్యక్రమం వల్ల రాజస్థాన్‌కు ప్రయోజనం చేకూరనుంది. సవరించిన పార్వతి-కాలిసింధ్-చంబల్ లింక్ ప్రాజెక్టు అయినా, యమునా-రాజస్థాన్ లింక్ ప్రాజెక్టు అయినా, రైతులకు ఇలాంటి అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రయోజనం అందేలా డబుల్ ఇంజిన్ సర్కార్ కట్టుబడి ఉంది. జాలావర్, బరాన్, కోటా, బుందీ జిల్లాల కోసం అనేక నీటి ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ●

### రాజస్థాన్‌కు వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను బహుమతిగా అందించిన ప్రధాని మోదీ

- రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో 16,680 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.
- ఈ ప్రాజెక్టులు పట్టణాభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారులు, సాగునీరు, శక్తి, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలను కలుపుతోంది.
- రాజస్థాన్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన యువతకు 21,800కు పైగా నియామక పత్రాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంపిణీ చేశారు.

> “ రాజస్థాన్‌లో రవాణా అనుసంధానత సౌకర్యాలు విస్తరిస్తున్న కొద్దీ పెట్టుబడి అవకాశాలు పెరుగుతున్నాయి. ఢిల్లీ-ముంబయి ఇండస్ట్రియల్ కారిడార్ వెంట పరిశ్రమల కోసం విస్తృత మౌలిక సదుపాయాలు నిర్మితమవుతున్నాయి. - *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

భారత్-కెనడా భాగస్వామ్యం

# పెట్టుబడి, అవకాశాల సమ్మేళనం

***భారత్, కెనడా ఘనమైన ప్రజాస్వామ్య దేశాలు, ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్నాయి. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ. బలమైన దేశీయ డిమాండ్, యువ జనాభా, భారీ పెట్టుబడులు, డిజిటల్ సాంకేతిక శక్తి, దేశంలో అమలు చేస్తున్న సంస్కరణల ఫలితంగా ఈ మార్పు సాధ్యమైంది. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 2 వరకు కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ భారత పర్యటనతో ఇరు దేశాల నడుమ సామర్థ్యాల సమ్మిళిత శక్తి మరింత బలోపేతమైంది...***

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ భారత పర్యటన చేపట్టారు. ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత కార్నీకి ఇది తొలి భారత పర్యటన. 2018 తర్వాత కెనడా ప్రధాన మంత్రి భారత్‌లో చేసిన మొదటి పర్యటన కూడా ఇదే. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల నడుమ అనేక ప్రధాన ఒప్పందాలు కుదిరాయి. అధికారులు పలు ప్రకటనలు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల ప్రారంభమై 79 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇద్దరు నాయకులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో కెనడా-భారత్ సంబంధాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. రెండు దేశాల నాయకులు ఉన్నత స్థాయి సమావేశాన్ని కొనసాగడాన్ని స్వాగతిస్తూ, సంయుక్త ప్రకటనలో పేర్కొన్న చర్యలు భారత్-కెనడా భాగస్వామ్యాన్ని మరింత ధృడపరుస్తాయని, పరస్పర విశ్వాసాన్ని బలోపేతం చేస్తాయని, ప్రజలకు స్పష్టమైన, దీర్ఘకాల ప్రయోజనాలను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్-కెనడా సీఈఓ ఫోరమ్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోదీ, మన భాగస్వామ్యం కేవలం దేశ రాజధానులకే పరిమితం కాకూడదని, రాష్ట్రాలు, ప్రావిన్సుల వరకు విస్తరించాలని అభిలాషించారు.

"

**భారత్, కెనడా ప్రజాస్వామ్య విలువలపై బలమైన విశ్వాసాన్ని పంచుకుంటున్నాయి. మనం వైవిధ్యతను వేడుకగా జరుపుకుంటాం. మానవాళి సంక్షేమంపై ఉమ్మడి దార్శనికత కలిగి ఉన్నాయి. ఫలితంగా ఇది ప్రతి రంగంలో ముందుకు సాగేందుకు మనకు ప్రేరణనిస్తుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

## ఒప్పందాలు

- భారత్-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్
- భారత్-కెనడా-ఆస్ట్రేలియా సాంకేతికత, ఆవిష్కరణల సహకారంపై త్రైపాక్షిక ఒప్పందం
- భారత అణుశక్తి విభాగం, కెనడాకు చెందిన కామికో సంస్థ మధ్య యురేనియం ఓర్ కన్‌సెంట్రేట్ సరఫరా కోసం వాణిజ్య ఒప్పందం
- గ్లోబల్ లింక్ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్ కోసం ఏఐసీటీఈ, కెనడా మిటాక్స్ మధ్య ఒప్పందం
- క్రిటికల్ మినరల్స్‌లో సహకారం కోసం ఒప్పందం
- పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒప్పందం
- సాంస్కృతిక సహకారం కోసం ఒప్పందం

## ప్రకటనలు

- కృత్రిమ మేధస్సు, ఆరోగ్యం, వ్యవసాయం, ఆవిష్కరణ వంటి రంగాల్లో విశ్వవిద్యాలయాలు, సంస్థల మధ్య 24 ఒప్పందాలు.
- ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్‌లో కెనడా చేరనుంది.
- భారత్-కెనడా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ ఏర్పాటు.
- భారత్-కెనడా సీఈఓ ఫోరమ్ పునర్వ్యవస్థీకరణ.
- భారత్-కెనడా డిఫెన్స్ డైలాగ్ స్థాపన.
- కెనడా-భారత్ సంయుక్త ప్రతిభ, వ్యూహాత్మక ఆవిష్కరణల కోసం 'యునివర్సిటీస్ కెనడా' ప్రారంభం.

భారత్-ఫ్రాన్స్ సహకారంలో కొత్త అధ్యాయం

# వ్యూహాత్మక విశ్వాసం నుంచి ప్రపంచ నాయకత్వం వరకు

***భారత్, ఫ్రాన్స్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం ఇటీవల సంవత్సరాలలో కొత్త శిఖరాలను చేరుకుంది. ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, బహుళధ్రువ ప్రపంచ వ్యవస్థకు మద్దతు, ప్రపంచ శాంతికి నిబద్ధత ఈ రెండు దేశాలను సహజ భాగస్వాములుగా మార్చాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్ నాలుగోసారి భారత్‌లో పర్యటించడం ఈ విశ్వాసాన్ని, సహకారాన్ని మరింత బలోపేతం చేసింది. ఇరు దేశాల మధ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో రక్షణ, అంతరిక్షం, సముద్ర భద్రత, స్వచ్ఛ శక్తి, సాంకేతికత, విద్య వంటి కీలక రంగాల్లో అనేక ముఖ్య ఒప్పందాలు కుదిరాయి. ఇవి భారత్-ఫ్రాన్స్ సంబంధాలకు కొత్త దిశ, ఉత్సాహాన్ని అందిస్తాయి...***

2047 సంవత్సరం భారత స్వాతంత్ర్యానికి శతాబ్ది సంవత్సరం మాత్రమే కాదు, భారత్-ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి వందేళ్లు పూర్తవుతుంది. వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయ్యే సంవత్సరం కూడా అదే. ఈ రెండు దేశాల మధ్య రక్షణ, భద్రత రంగాల్లో దీర్ఘకాలిక, బలమైన సహకార చరిత్ర ఉంది. ఫ్రాన్స్ భారత్‌కు కీలక రక్షణ భాగస్వాములలో ఒకటి. పౌర అణుశక్తి రంగంలో సహకారం కూడా క్రమంగా బలోపేతం అవుతోంది. ఇటీవల జరిగిన పర్యటనలో పెద్ద అణు విద్యుత్ కేంద్రాలపై సహకారం, చిన్న మాడ్యూలర్ రియాక్టర్లు, అధునాతన మాడ్యూలర్ రియాక్టర్లు వంటి కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలపై విస్తృత చర్చలు జరిగాయి. ఇమాన్యుయెల్ మెక్రాన్ ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు భారత్ పర్యటించారు, ఈ పర్యటనలో ముంబయి, ఢిల్లీ నగరాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రపంచంలోని ప్రధాన ఆవిష్కరణ కేంద్రాలకు నెలవైన భారత్,




ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



## హెలికాప్టర్లు, జెట్ ఇంజిన్ల రంగంలో ముఖ్యమైన ఒప్పందాలు

రాఫేల్ మెరైన్ యుద్ధవిమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాన్ని భారత్, ఫ్రాన్స్ స్వాగతించాయి. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద ముఖ్యంగా యుద్ధవిమానాలు, వాటి ఇంజిన్ల తయారీలో రక్షణ వైమానిక రంగంలో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని రెండు దేశాలు అంగీకరించాయి. భారత మల్టీ రోల్ హెలికాప్టర్ (ఐఎంఆర్‌హెచ్) అభివృద్ధి కోసం సాఫ్రాన్, హెచ్ఎఎల్ మధ్య కొనసాగుతున్న భాగస్వామ్యంపై కూడా చర్చ జరిగింది. లీప్ ఇంజిన్ కోసం నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) కేంద్రం ప్రారంభాన్ని, రాఫేల్ విమానాల్లో ఉపయోగించే ఎం-88 ఇంజిన్లకు ఎంఆర్ఓ కేంద్ర స్థాపనను, భారత్‌లో హ్యామర్ క్షిపణుల తయారీ కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో సంయుక్త భాగస్వామ్యాన్ని ఇరు పక్షాలు స్వాగతించాయి.

ఇరు దేశాల నాయకులు కలిసి హెచ్125 ఫైనల్ అసెంబ్లీ లేన్‌ను కూడా ప్రారంభించారు. ఇది భారత్‌లో ప్రైవేట్ రంగంలో స్థాపించబడిన తన తరహాలో తొలి హెలికాప్టర్ తయారీ కేంద్రం 'మేక్ ఇన్ ఇండియా'లో ఒక చారిత్రాత్మక మైలురాయి. ఇది టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ కలిసి భారత్‌లో పెరుగుతున్న మార్కెట్‌కు సేవలు అందించడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయనుంది. ఫ్రాన్స్ నుంచి భారత్ పినాకా ఎంబిఆర్ఎల్ పై పెరుగుతున్న ఆసక్తిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

## ప్రధాని మోదీకి ఆహ్వానం

2026లో నిర్వహించనున్న జీ7 శిఖరాగ్ర సదస్సుకు ఫ్రాన్స్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రోన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆహ్వానం అందించారు. సమ్మిట్‌కు ముందుగా జరిగే చర్చలు, సన్నాహక కార్యక్రమాల్లో, ముఖ్యంగా ప్రపంచ స్థాయి స్థూల ఆర్థిక అసమతుల్యతలను ఎదుర్కోవడం, అంతర్జాతీయ భాగస్వామ్యం, ఐక్యతకు కొత్త విధానాన్ని నిర్వచించడం వంటి కీలక అంశాలపై భారత్ చురుకుగా పాల్గొనాలని కూడా ఆయన ఆహ్వానించారు.

**"**

**భారత్‌కున్న అత్యంత పురాతన వ్యూహాత్మక భాగస్వాముల్లో ఫ్రాన్స్ ఒకటి. అధ్యక్షుడు మాక్రోన్‌తో కలిసి ఈ భాగస్వామ్యానికి మరింత బలాన్ని, శక్తిని అందించాం. ఈ నమ్మకం, ఉమ్మడి దార్శనికత ఆధారంగా దీనిని ప్రత్యేకమైన అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారుస్తున్నాం. ఈ భాగస్వామ్యం వ్యూహాత్మకం మాత్రమే కాదు. ప్రస్తుతమున్న అనిశ్చిత పరిస్థితుల్లో ఇది అంతర్జాతీయ స్థిరత్వానికి, ప్రపంచ పురోగతికి సంబంధించినది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ఫ్రాన్స్ కలిసి పనిచేయనున్నాయి. ఆవిష్కరణ, విశ్వాసం అనే ఉమ్మడి విలువలపై ఈ రెండు దేశాల సంబంధం ఆధారపడి ఉంది. ఈ దృష్టికి అనుగుణంగా 2026 సంవత్సరాన్ని భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణ సంవత్సరంగా జరుపుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఈ సంవత్సరం భారత్, ఫ్రాన్స్ దేశాలు ఆవిష్కరణ, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, సైబర్ స్పేస్, కృత్రిమ మేధస్సు, ఆరోగ్యం, సుస్థిరాభివృద్ధి, సంస్కృతి, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ, పరిశోధన, విద్య వంటి వివిధ రంగాల్లో అనేక ప్రభావవంతమైన సహకార కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమాలు అంకుర సంస్థలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య ఇప్పటికే ఉన్న సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా కొత్త అవకాశాలను కూడా సృష్టించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

సంయుక్త ప్రకటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, గత ఒక దశాబ్దంలో స్టార్టప్ ఇండియా కార్యక్రమం వల్ల భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద అంకుర వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. 2014లో భారత్‌లో కేవలం నాలుగు యూనికార్న్ సంస్థలు మాత్రమే ఉండగా, నేడు 120కు పైగా యూనికార్న్ సంస్థలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ 350 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. నేడు ప్రపంచంలోని ప్రధాన టెక్నాలజీ సంస్థలు భారత స్టార్టప్‌లు, ఆవిష్కరణలతో ఏదో ఒక విధంగా అనుసంధానమై ఉన్నాయి. భారత్ యొక్క వేగం, విస్తృతితో ఫ్రాన్స్ బలం కలిసినప్పుడు ప్రపంచానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని ప్రధాని మోదీ విశ్వసించారు. నేడు రెండు దేశాల ఉత్తమ మేధావులు కలిసి పనిచేస్తున్నారు. రెండు దేశాలు ఒకరికొకరు ప్రతిభను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాయి. 2030 నాటికి 30వేల మంది భారత విద్యార్థులను ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యాన్ని ఫ్రాన్స్ నిర్దేశించింది.



# వ్యూహాత్మక భాగస్వామ్యం నుంచి ఆవిష్కరణల వరకు
# భారత్-ఇజ్రాయెల్ సహకారం

***ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన భారత విదేశాంగ విధానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. స్వతంత్ర, సమతుల్య దౌత్య విధానం ద్వారా భారత్ జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యంగా ఉంచుతూ ప్రపంచ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని ఈ పర్యటన స్పష్టంచేసింది. రక్షణ, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆవిష్కరణ, సాంకేతికత వంటి రంగాల్లో సహకారం కొత్త ఉత్సాహాన్ని పొందింది. భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యంలోని కొత్త దశలోకి ప్రవేశించాయి...***

భారత ప్రభుత్వం 1950లో అధికారికంగా ఇజ్రాయెల్‌ను గుర్తించినప్పటికీ, ఈ రెండు దేశాల సంబంధాలు రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉన్నాయి. ఎస్తేర్ గ్రంథంలో భారత్‌ను 'హోదు'గా పేర్కొన్నారు, తాల్ముడ్‌లో కూడా ప్రాచీన కాలంలో భారత్‌తో జరిగిన వాణిజ్యానికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. గత దశాబ్దంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత్–ఇజ్రాయెల్ సంబంధాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2006లో, ప్రధాన మంత్రిగా 2017లో తొలిసారి, ఇప్పుడు 2026 ఫిబ్రవరి 25, 26 తేదీలలో జరిగిన పర్యటనలు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి.

తొమ్మిదేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన ఇజ్రాయెల్

> **పశ్చిమ ఆసియాలో శాంతి, స్థిరత్వంతో భారత్ భద్రతా ప్రయోజనాలు నేరుగా అనుసంధానమై ఉన్నాయి. అందువల్ల భారత్ మొదటి నుంచి చర్చలు, శాంతియుత పరిష్కారానికి కృషి చేస్తోంది. ఇది గ్లోబల్ సౌత్, మానవ జాతి మొత్తానికి చేసిన పిలుపు.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

## కీలక ప్రకటనలు

- వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని నిర్ణయం
- సైన్స్ & టెక్నాలజీపై జాయింట్ కమిటీ (జేసీఎం)ని మంత్రుల స్థాయికి ఆధునీకరించడం
- జాతీయ భద్రతా సలహాదారుల నేతృత్వంలోని క్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో సహకారం కోసం చొరవ
- ఆర్థిక సంభాషణ
- టెక్-గేట్‌వే చొరవ
- వ్యవసాయ పరిశోధనలో 20 జాయింట్ ఫెలోషిప్‌లు
- ఉమ్మడి పరిశోధన కోసం రెండు వైపుల నుండి సహకారాలను పెంచడం
- రాబోయే 5 సంవత్సరాలలో 50,000 మంది వరకు భారతీయ కార్మికుల కోటా
- ఇండియా ఇజ్రాయెల్ విద్యా సహకార వేదిక
- ఇండియా ఇజ్రాయెల్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్



## అవగాహన ఒప్పందాలు, ఇతర ఒప్పందాలు

- భూగోళ సర్వే, అన్వేషణ రంగాల్లో సహకారం
- నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి సహకారం
- 2026-2029 కాలానికి సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం
- యూపీఐ అమలుపై ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్, మాస్‌సా మధ్య ఒప్పందం
- ఇండియా ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ (ఐఐఎన్‌సీఏ) ఏర్పాటుకు ఒప్పందం
- హారిజన్ స్కానింగ్ రంగంలో సహకారం
- మత్స్య, ఆక్వాకల్చర్ రంగంలో సహకారం
- ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ అథారిటీ, ఇజ్రాయెల్ సెక్యూరిటీ అథారిటీ మధ్య సహకారం
- వాణిజ్యం, సేవల రంగంలో లేబర్ మొబిలిటీ అమలుపై ప్రోటోకాల్
- తయారీ రంగంలో లేబర్ మొబిలిటీ అమలుపై ప్రోటోకాల్
- రెస్టారెంట్ రంగంలో లేబర్ మొబిలిటీ అమలుపై ప్రోటోకాల్
- కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా విద్యను ప్రోత్సహించడంలో సహకారం
- ఇజ్రాయెల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమర్షియల్ ఆర్బిట్రేషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆర్బిట్రేషన్ మధ్య సహకారం
- నాల్గవ ఇండియా ఇజ్రాయెల్ సీఈఓ ఫోరం నివేదిక సమర్పణ
- నలంద విశ్వవిద్యాలయం, జెరూసలేం హిబ్రూ విశ్వవిద్యాలయం మధ్య ఒప్పందం (హుజే)
- భారతదేశంలో ఇండియా-ఇజ్రాయెల్ సైబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- కృత్రిమ మేధస్సులో సహకారంపై ఒప్పందం

పర్యటన, భారత ప్రధాని చేపట్టిన తొలి ఇజ్రాయెల్ పర్యటనగా నిలిచింది.ఈ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన కనెసెట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధాన మంత్రిగా నిలిచారు. ప్రధాని మోదీ, భారత్‌కు గౌరవార్థం కనెసెట్‌ను భారత త్రివర్ణ పతాక రంగులతో అలంకరించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రధాని మోదీ చేసిన ఒక వ్యాఖ్య ఆయన ప్రసంగాన్ని ప్రత్యేకంగా నిలిపింది. “నేను 1950 సెప్టెంబర్ 17న జన్మించాను, అదే రోజు భారత్ అధికారికంగా ఇజ్రాయెల్‌ను గుర్తించింది” అని ఆయన అన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, “మీరు అనుభవిస్తున్న బాధ మాకు తెలుసు, మీ దుఃఖాన్ని మేం పంచుకుంటాం” అన్నారు. ఈ సమయంలోనూ, భవిష్యత్తులోనూ భారత్ ఇజ్రాయెల్‌తో సంపూర్ణ విశ్వాసంతో నిలుస్తుందని తెలిపారు. ఏ కారణం కూడా నిరపరాధ పౌరుల హత్యను సమర్థించలేదని, ఉగ్రవాదాన్ని ఏ విధంగానూ న్యాయబద్ధం చేయలేమని ఆయన పేర్కొన్నారు. భారత్ కూడా చాలా కాలంగా ఉగ్రవాదం బాధను అనుభవిస్తోందని అన్నారు. 26/11 ముంబయి దాడులను, అందులో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల్లో,

### టెక్ ప్రదర్శన సందర్శన

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వివిధ రంగాలలో ఇజ్రాయెల్ ఆవిష్కరణలను ప్రదర్శించిన ఒక ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ ప్రదర్శనలో అగ్రిటెక్నాలజీ, నీటి సాంకేతికత, వాతావరణ సాంకేతికత, ఆరోగ్య బయోటెక్నాలజీ, స్మార్ట్ మొబిలిటీ, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, క్వాంటం సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన ప్రముఖ సంస్థలు, పరిశోధనా సంస్థలు పాల్గొన్నాయి.

ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.





### "స్పీకర్ ఆఫ్ ది కనెసెట్ మెడల్"తో సత్కారం

భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషిని గుర్తిస్తూ ఇజ్రాయెల్ పార్లమెంట్ కనెసెట్ ఆయనకు "స్పీకర్ ఆఫ్ ది కనెసెట్" పురస్కారాన్ని ప్రదానం చేసి గౌరవించింది. ఈ గౌరవాన్ని అందుకున్న తొలి భారత ప్రధాన మంత్రిగా మోదీ నిలిచారు. ఇది కనెసెట్ అందించే అత్యున్నత గౌరవంగా పరిగణిస్తారు. ప్రధాని మోదీ ఈ గౌరవ పురస్కారాన్ని 140 కోట్ల భారతీయులకు, భారత్-ఇజ్రాయెల్ స్నేహానికి అంకితం చేశారు.

### సంయుక్త ప్రకటనలోని ప్రధానాంశాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నాయకుల చర్చల అనంతరం సంయుక్త ప్రకటన విడుదలైనప్పుడు అందులో ప్రధానంగా ప్రస్తావించబడిన అంశాలు- శాంతి, ఆవిష్కరణ, సుసంపన్నత కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం, భవిష్యత్తు కోసం కలిసి ముందుకు సాగడం, రక్షణ, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ; సైబర్ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, వ్యవసాయం, నీరు, పర్యావరణ భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, శాంతి ప్రోత్సాహం, పార్లమెంటరీ సహకారం, ప్రజల మధ్య సంబంధాలు, ఆరోగ్యం, విద్య ద్వారా భవిష్యత్తును సురక్షితం చేయడం.

ఇజ్రాయెల్ పౌరులు కూడా ఉన్నారని మేము గుర్తుచేసుకుంటామని అన్నారు. మీలాగే మేము కూడా ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు లేకుండా ఓర్పు వహించదని ఆయన చెప్పారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన గాజా శాంతి కార్యక్రమం ఒక మార్గాన్ని సూచిస్తోంది. ఈ కార్యక్రమానికి భారత్ బలమైన మద్దతు ప్రకటించింది. పాలస్తీనా సమస్యను పరిష్కరించడం సహా ఈ ప్రాంతంలోని ప్రజలందరికీ న్యాయసమ్మతమైన, దీర్ఘకాలిక శాంతికి ఇది మార్గం చూపుతుందని విశ్వసిస్తున్నాం.

### అనేక రెట్లు పెరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం

భారత్, ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక వస్తు వాణిజ్యం ఇటీవల సంవత్సరాల్లో గణనీయంగా పెరిగింది. అందుకే రెండు దేశాల అధినేతలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా కృషి చేస్తున్నాయి. భారత్-పశ్చిమ ఆసియా-యూరప్ ఎకనామిక్ కారిడార్, భారత్, ఇజ్రాయెల్, యూఏఈ, అమెరికా మధ్య 12యూ2 వ్యవస్థ వంటి పలు రూపకల్పనల కింద కూడా ఇజ్రాయెల్ సన్నిహితంగా పనిచేయనుంది. ఖచ్చితమైన సాగునీరు, నీటి నిర్వహణలో ఇజ్రాయెల్ నైపుణ్యం వంటివి భారతదేశంలో వ్యవసాయ పద్ధతులను మార్చివేసింది. భారత్‌లో 43 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు స్థాపించడం జరిగింది. వీటి ద్వారా 5 లక్షలకుపైగా రైతులకు శిక్షణ తీసుకున్నారు. లక్షలాది రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం కలిగేలా ఈ కేంద్రాలను 100కు విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.




PMO India
@PMOIndia

पिछले एक दशक में infrastructure पर हमारा बहुत focus रहा है।
हमने सोच-समझकर ये फैसला किया कि भारत का विकास... Highways, Railways, Ports, Digital Network, Power Systems जैसे ठोस Assets को तैयार करके ही होगा।
ये आने वाले कई दशकों तक Productivity पैदा करेंगे।
इसी वजह से Public Capital Expenditure लगातार बढ़ाया जा रहा है: PM @narendramodi



Rajnath Singh
@rajnathsingh

प्रधानमंत्री श्री @narendramodi की अध्यक्षता में हुई केंद्रीय कैबिनेट की बैठक में कच्चे जूट की MSP को ढ़ाई गुना बढ़ाकर ₹5,925 प्रति क्विंटल करने का निर्णय लिया गया है। यह निर्णय जूट किसानों की आमदनी में वृद्धि करेगा और किसानों के आर्थिक सशक्तिकरण को बढ़ावा देगा।



Amit Shah
@AmitShah

अतिक्रमण से, घुसपैठ से होने वाला डेमोग्राफी बदलाव किसी भी देश की संस्कृति, इतिहास और भूगोल, तीनों के लिए बहुत खतरनाक होता है। मोदी सरकार इसका स्थायी समाधन करेगी।



Nitin Gadkari @nitin_gadkari

Union Cabinet Committee on Economic Affairs, chaired by Prime Minister Shri @narendramodi Ji, has approved the Minimum Support Price (MSP) for Raw Jute for the Marketing Season 2026–27.



Ashwini Vaishnaw
@AshwiniVaishnaw

Global AI leaders uniting at the AI Impact Summit, to discuss and bring out AI's real impact on society.

Shaping AI for humanity: responsibly, inclusively, and at scale.



Kiren Rijiju
@KirenRijiju

हमारी कार्य-संस्कृति है कि जिस काम का शिलान्यास किया जाए, उसे पूरा करने के लिए दिन-रात एक कर दिया जाए।
इसलिए, अब परियोजनाएं पहले की तरह लटकती, भटकती नहीं हैं।
नमो भारत या मेट्रो सेवा, दोनों का शिलान्यास करने का अवसर आप सब ने मुझे दिया था, और आज मुझे ही इनके लोकार्पण का भी सौभाग्य मिला है: माननीय प्रधानमंत्री श्री @narendramodi जी

## PM inaugurates RRTS: 'Will make life easier'

Devansh Mittal
New Delhi, February 22




## Summit turning point of future global AI use: PM

HT Correspondent



PM Narendra Modi

## 'India reliable': PM woos global investors at chip plant launch

### Assures Desired Lifestyle, Social Life To Int'l Firms

Times News Network



PM Modi at the Micron semiconductor assembly and test facility, Sanand, Saturday

## PM Modi's ₹2,700-crore push for Puducherry infra, welfare

### Accuses Congress of obstructing UT's growth

Tribune News Service

NEW DELHI, MARCH 1

Prime Minister Narendra Modi on Sunday criticised the Congress, accusing it of obstructing Puducherry's growth. The PM also announced and launched development projects worth Rs 2,700 crore across the Union Territory. Addressing a public event, he said past Congress-led administrations had slowed progress, alleging that governance during those years was marked by instability, corruption, crime and hardship for poorer sections.

He also took a swipe at the Congress leadership, claiming the party had treated



PM Narendra Modi and CM N Rangaswamy in Puducherry on Sunday. PTI

DELHI, JERUSALEM TO JOINTLY DEVELOP, MANUFACTURE WEAPONS; FAST-TRACK TRADE PACT

## India, Israel Elevate Ties to Special Strategic Partnership; Sign 16 MoUs

Decide to expand UPI coop, and partner on critical minerals, civil nuclear, space and emerging technologies

Dipanjan Roy Chaudhury



PM boards his aircraft in Tel Aviv on Thursday, as Israeli PM sees him off—IANS



PM Modi with 'Fauda' TV series cast in Israel—IANS

The Gaza Peace Plan has opened a route to peace. India has always supported such efforts and will continue to cooperate and have dialogue with all nations

NARENDRA MODI
Prime Minister

### Israel Set to Allow 50,000 More Indian Workers by 2030

Pacts to ensure safe mobility in services, construction, and caregiving sectors

## Zero Tolerance for Terror, India Stands Firmly with Israel: PM



India, like Israel, has an uncompromising policy of zero tolerance for terrorism, with no double standards, and supports all efforts for durable peace and regional stability, Prime Minister Narendra Modi said while addressing the Israeli Parliament on Wednesday. ▶▶ 2

## No Double Standards on Terrorism; Back Gaza Peace Plan: Modi

Our Political Bureau | ANI





షహీద్ దివస్: మార్చి 23

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులకు దేశం ఘన నివాళి

# స్ఫూర్తి ప్రతీకలు: దేశ హితమే పరమ లక్ష్యం

*మాతృభూమి కోసం పరమ త్యాగం చేసిన షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ తమ జీవితాల ద్వారా దేశభక్తికంటే గొప్ప కర్తవ్యమేమీ లేదని నిరూపించారు. ఈ ముగ్గురు సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధులను బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న ఉరిశిక్ష విధించింది. ఈ వీరులకు నివాళి అర్పించేందుకు ప్రతి ఏడాది మార్చి 23ను షహీద్ దివస్‌గా జరుపుకుంటారు. తమ వీరత్వం, ప్రభావవంతమైన ఆలోచనలతో యువతలో దేశభక్తిని నాటిన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజగురు త్యాగం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నాంది పలికింది. వారి త్యాగం తరతరాల పాటు దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది...*

> భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ చేసిన పరమ త్యాగానికి దేశం వందనాలు అర్పిస్తోంది. స్వేచ్ఛ, న్యాయం కోసం వారు చూపిన నిర్భయ పోరాటం మన అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*




న్యూ ఇండియా సమాచార్ పక్ష పత్రిక

**RNI NO.: DELTEL/2020/78828 MARCH 16-31, 2026**

RNI Registered No DELTEL/2020/78828 (Publishing Date: Mar 06,2026 Pages-52)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003